RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 26, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 27 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

### ప్రభుత్వం ఆర్జీకర్ బాధితురాలిని

# తల్లికి దూరం చేసింది

**బెంగాల్ ఫైల్స్ బయటపెడతాం**

- ఇది మోదీ గ్యారంటీ
- ఫలితాలొచ్చాక టీఎంసీ గూండాలు దాక్కోడానికి రాష్ట్రంలో చోటే ఉండదు
- బెంగాల్‌లో ఎన్నికల ప్రచార సభల్లో మమత సర్కార్‌పై ప్రధాని మోదీ విమర్శల జడి



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రెండో దశ ఎన్నికల ప్రచారసభల్లో మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ పాలనపై ప్రధాని మోదీ మిగతా 2లో

### సెన్సస్ 2027: తన వివరాలు స్వయంగా

# నమోదు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- ★ తెలంగాణలో సెన్సస్ 2027 సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం
- ★ స్వయంగా వివరాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్
- ★ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మే 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం
- ★ తెలంగాణకు తొలి, దేశానికి మొదటి డిజిటల్ జనగణన ఇదే
- ★ ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్న అధికారులు



హైదరాబాద్: తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఈ ప్రక్రియ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను కలిపి ఒకే యూనిట్‌గా ఈ జనగణన చేపడుతున్నారు.

మే 10 వరకు ప్రజలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ 15 రోజుల పాటు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. పౌరులు ఎస్.ఈ.సెన్సస్.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి, తమ వివరాలను సమర్పించవచ్చు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇందులో గృహ, వసతులు, ఆస్తులకు సంబంధించిన 33 ప్రశ్నలు ఉంటాయి. ఎలాంటి పత్రాలు అవసరం లేదని, 15-20 నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. వివరాలు సమర్పించాక వచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ (ఎస్ఈ ఐడీ)ని, వెరిఫికేషన్ కోసం వచ్చే సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది. ఇది భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి డిజిటల్ జనగణన కావడం విశేషం. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి సెన్సస్ కూడా ఇదే. ఈసారి కులగణన కూడా చేపట్టనున్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించే ప్రక్రియ ఉంటుంది. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొత్త పార్టీ పెట్టినా కవితకు ఒరిగేది ఏమీ లేదు



- ❄ కవితవి పిట్టల దొరసాని మాటలు.. బీజేపీనే ఆమెకు రాజకీయ సమాధి కట్టింది
- ❄ బీజేపీ మద్దతు లేకుండానే తెలంగాణ వచ్చిందా అని ప్రశ్న
- ❄ బీఆర్ఎస్ పాలనలో సామాజిక తెలంగాణ రాలేదన్న అర్వింద్
- ❄ TRS హ్యాంగోవర్ లోనే కవిత.. కొత్తపార్టీపై బీజేపీ ఎంపీ అర్వింద్ రియాక్షన్

టీఆర్ఎస్ హ్యాంగోవర్ లోనే కవిత బతుకుతున్నారని అందుకే పార్టీకి టీఆర్ఎస్ పేరు పెట్టారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.కవితను మేమెప్పుడో మర్చిపోయామని నిన్నటి వరకు మిగతా 2లో

## అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



- ⌘ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఇచ్చిన ఏ ఒక్క హామీ పూర్తిగా నేరవేర్చడం లేదని దీంతో లబ్ధిదారుల్లో తీవ్రమైన నిరాశ కనబడుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.
- ⌘ శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.
- ⌘ అలాగే దివ్యాంగులకు త్రీ వీలర్ వెహికల్స్, అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఇచ్చిన ఏ ఒక్క హామీ పూర్తిగా నేరవేర్చడం లేదని దీంతో లబ్ధిదారుల్లో తీవ్రమైన నిరాశ కనబడుతుందని మాజీ మంత్రి, మిగతా 2లో

## వచ్చే నెలలో ఈ మూడు చోట్లా ఉండేది బీజేపీ ప్రభుత్వాలే



అంగ.. వంగ.. కళింగ..!

అందుకే పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు: అమిత్‌షా

బెంగాల్‌లో మొదటి విడత ఓటింగ్ సరళిని చూస్తే ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టమవుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు

కోల్‌కతా: బెంగాల్‌లో మొదటి విడత ఓటింగ్ సరళిని చూస్తే ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు మిగతా 2లో

## అమెరికాతో ప్రత్యక్ష చర్చలు లేవు.. పాక్ ద్వారానే మా వైఖరి చెబుతాం

- అమెరికా, ఇరాన్ మధ్య చర్చల కోసం రంగంలోకి పాకిస్థాన్




- అమెరికా ప్రతినిధులను ప్రత్యక్షంగా కలిసేది లేదని స్పష్టం చేసిన ఇరాన్
- ఇరాన్ నుంచి కీలక ప్రతిపాదన రాబోతోందన్న డొనాల్డ్ ట్రంప్

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను తగ్గించి, నిలిచిపోయిన శాంతి చర్చలను పునరుద్ధరించేందుకు దౌత్య ప్రయత్నాలు మళ్లీ ఊపందుకున్నాయి. మిగతా 2లో

## దేశంలో తొలి ప్రైవేట్ రాకెట్.. విక్రమ్-1 ను జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**స్కై రూట్ ఏరో స్పేస్ కార్యక్రమంలో సీఎం రేవంత్**

- దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్-1 తదుపరి ప్రయోగానికి సిద్ధమైంది. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం కు తరలించేందుకు హైదరాబాద్ మాక్స్ క్యూ క్యాంపస్ నుంచి సీఎం రేవంత్ జెండా ఊపి ప్రారంభించారు.
- శంషాబాద్ లోని జీఎంఆర్ ఏరో స్పేస్ పార్క్ లో ఇవాళ విక్రం 1 రాకెట్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.




దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్-1 తదుపరి ప్రయోగానికి సిద్ధమైంది. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం కు తరలించేందుకు హైదరాబాద్ మాక్స్ క్యూ క్యాంపస్ నుంచి సీఎం రేవంత్ జెండా ఊపి ప్రారంభించారు.శంషాబాద్ లోని జీఎంఆర్ ఏరో స్పేస్ పార్క్ లో మిగతా 2లో

### భూముల సవరణ విలువలు

# మే నుంచే అమలు

**వనరుల సమీకరణపై అశ్రద్ధను సహించం**

**అధికారులు రాష్ట్ర ఆదాయం పెంచాలి**

**చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం**

- హిల్ట్ పాలసీ అమలుకు గడువివ్వండి
- రిజిస్ట్రేషన్ల శాఖకు మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం
- భూముల సమగ్ర వివరాలను సేకరించాలని నిర్దేశం
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య పారిశ్రామిక పార్కులు
- 'హిల్ట్' మార్గదర్శకాల రూపకల్పనలో ప్రతినిధులకు చోటు
- ఎవరినీ ఇబ్బంది పెట్టే ఆలోచన లేదు: డిప్యూటీ సీఎం భట్టి
- హిల్ట్ విధానం కింద కన్వర్షన్ చార్జీలను తగ్గించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి పారిశ్రామిక ప్రతినిధుల వినతి




భూముల మార్కెట్ విలువలను సవరించి మే మొదటి వారం నుంచి అమలు చేయాలని రిజిరస్టేషన్ శాఖ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని వనరుల సమీకరణ మంత్రివర్గ ఉప సంఘం ఆదేశించింది. వనరుల సమీకరణ లో భాగంగా తీసుకున్న నిర్ణయాల ను అధికారులు స్పష్టంగా అమలు చేసి రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలని చెప్పారు. అశ్రద్ధ చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మిగతా 2లో

## శంకర్‌గౌడ్ ఆత్మహత్యకు సర్కార్‌దే బాధ్యత



- ❖ ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు అన్నారు.
- ❖ ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిగతా 2లో

## రామన్నపల్లికి రామన్న.. దత్తత గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయనున్న కేటీఆర్



- ▸▸ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామన్న పల్లెకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారు
- ▸▸ దత్తత గ్రామమైన రామన్నపల్లెలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు.
- ▸▸ ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు గజభీంకర్ రాజన్న, ఇతర బీఆర్ఎస్ నాయకులు విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామన్న పల్లెకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారు. మిగతా 2లో

## జపాన్ లో కార్చిచ్చు



- ఉత్తర జపాన్ లోని ఒక పట్టణంలో నివాస ప్రాంతాల సమీపంలో అడవుల్లో కార్చిచ్చు రగులుకుంది.
- వేర్వేరు ప్రాంతాల్లో రెండు అగ్నిప్రమాదాలు జరగడం వల్ల నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అధికారులు వెల్లడించారు .

ఉత్తర జపాన్ లోని ఒక పట్టణంలో నివాస ప్రాంతాల సమీపంలో అడవుల్లో కార్చిచ్చు రగులుకుంది. వేర్వేరు ప్రాంతాల్లో రెండు అగ్నిప్రమాదాలు జరగడం వల్ల నివాసితులు మిగతా 2లో

## అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి ముప్పు, అందుకే ప్రమాదకర మిషన్ చేపట్టాం

- హర్మూజ్ జలసంధి వద్ద నౌకల రాకపోకలపై దిగ్బంధం కొనసాగుతుందని వెల్లడి



- జలసంధిపై నియంత్రణ మరింతకాలం పొడిగిస్తామన్న పీట్ హెగ్సెత్
- టెహ్రాన్ సముద్రపు దొంగల ముఠాలా ప్రవర్తిస్తుందని ఆగ్రహం

అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని, ఆ ప్రమాదాన్ని తొలగించడానికే తాము సాహసోపేతమైన, ప్రమాదకర మిషన్‌ను చేపట్టామని అమెరికా రక్షణ శాఖ మంత్రి మిగతా 2లో

# జపాన్ లో కార్చిచ్చు

తీవ్ర ఇబ్బందులు పడ్డారని అధికారులు శుక్రవారం వెల్లడించారు . దాదాపు మూడు వేల మందిని ఆ ప్రదేశం నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు . ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే .. బుధవారం మధ్యాహ్నం ఇవాటే ప్రిఫెక్చర్‌లోని ఒక పర్వత ప్రాంతంలో మంటలు చెలరేగాయి . ఆ తర్వాత సుమారు రెండు గంటల తర్వాత దాదాపు 10 కిలోమీటర్ల (6.2 మైళ్ల ) దూరంలో ఉన్న ఒట్సుచి పట్టణం సమీపంలో మరో అగ్నిప్రమాదం సంభవించింది . అయితే అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు అర్పేందుకు ప్రయత్నిస్తున్నటికీ శ్రుకవారం రోజుకి కూడా ఇంకా అదుపులోకి రాలేదని ప్రభుత్వ ప్రసార సంస్థ ఎన్ హెచ్ కె తెలిపింది .కాగా, ఈ అగ్నిప్రమాదాల వల్ల సుమారు 2,905 ఎకరాలకు పైగా ఉన్న వన్యజాతి నాశనమైంది. 1,541 కుటుంబాలు, 3,233 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరందరిని అగ్నిమాపక సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఒక గృహంతోపాటు, ఏడు భవనాలకు మంటలు అలుముకున్నాయి. 2025 తర్వాత ఇదే అతిపెద్ద అగ్నిప్రమాదమని అధికారులు వెల్లడించారు. 2025లో ఒఫునాటోలో జరిగిన అగ్నిప్రమాదానికి సుమారు 3,370 హెక్టార్లలోని వృక్ష సంపద ఆహుతైంది.

# అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి ముప్పు, అందుకే ప్రమాదకర మిషన్ చేపట్టాం

పీట్ హెగ్సెత్ అన్నారు. హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, ఈ జలసంధిపై నియంత్రణను మరింతకాలం పొడిగిస్తామని స్పష్టం చేశారు.హర్మూజ్ జలసంధి వద్ద అమెరికా నేవీ దిగ్బంధనాన్ని ఆయన ఉక్కు కవచంతో పోల్చారు. ఇది శాశ్వత నిర్బంధంగా కొనసాగే అవకాశం ఉందని అన్నారు. ఇరాన్ తన అణ్వాయుధాల తయారీని విడనాడే వరకు ఆ దేశంపై ఒత్తిడి ఉంటుందని అన్నారు. తమ అనుమతి లేకుండా హర్మూజ్ జలసంధిని ఏ రవాణా నౌక దాటదని హెచ్చరించారు. జలసంధిలో నౌకలపై దాడులు చేస్తూ టెహ్రాన్ సముద్రపు దొంగల ముఠాలా ప్రవర్తిస్తోందని ఆరోపించారు.ఇరాన్ సముద్ర భద్రతను అస్థిరపరుస్తోందని విమర్శించారు. తమ దిగ్బంధనం గల్ఫ్ దాటి విస్తరిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని కాపాడేందుకు తాము ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటామని అన్నారు. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ పరోక్ష చర్చలకు సిద్ధమైన సమయంలో హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# అమెరికాతో ప్రత్యక్ష చర్చలు లేవు.. పాక్ ద్వారానే మా వైఖరి చెబుతాం

ఈసారి కూడా పాకిస్థాన్ మధ్యవర్తిగా కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో భాగంగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం శుక్రవారం ఇస్లామాబాద్ చేరుకుంది. అయితే, ఈ పర్యటనలో అమెరికాతో ఎలాంటి ప్రత్యక్ష చర్చలు ఉండబోవని ఇరాన్ ముందుగానే స్పష్టం చేసింది. పాకిస్థాన్ ద్వారా తమ ఆందోళనలను, వైఖరిని పరోక్షంగా వాషింగ్టన్‌కు తెలియజేస్తామని పేర్కొంది.ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ.. అమెరికా ప్రారంభించిన దురాక్రమణ యుద్ధానికి ముగింపు పలికి, ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించే లక్ష్యంతో పాకిస్థాన్ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలలో భాగంగా తాము ఇస్లామాబాద్‌లో పర్యటిస్తున్నామని తెలిపారు. ఇరాన్ ప్రతినిధుల బృందం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో సమావేశం కానుంది. మరోవైపు ఈ చర్చల్లో పాల్గొనేందుకు అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ కూడా ఇస్లామాబాద్ రానున్నారు. పాకిస్థాన్ ఈ చర్చలకు వేదికగా నిలుస్తోందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ధృవీకరించారు.ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, తమ డిమాండ్లను నెరవేర్చేందుకు ఇరాన్ ఒక ప్రతిపాదనను సిద్ధం చేస్తోందని అన్నారు. “వారు ఒక ఆఫర్ ఇస్తున్నారు, దానిని మనం చూడాలి” అని రాయిటర్స్‌తో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకోవాలని, హర్మూజ్ జలసంధి గుండా చమురు నౌకల స్వేచ్ఛా రవాణాకు హామీ ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు.

# కొత్త పార్టీ పెట్టినా కవితకు ఒరిగేది ఏమీ లేదు

పిట్టల దొర క్యారెక్టర్ చూశాం ఇకపై పిట్టల దొరసాని క్యారెక్టర్ చూస్తారని అన్నారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్?లో మీడియాతో మాట్లాడిన అర్వింద్.. కవిత ప్రకటించిన కొత్త పార్టీ, ఆమె చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కవిత రాజకీయ సమాధి కట్టింది బీజేపీనే అని అన్నారు. మేం భరతమాతకు బానిసలం తప్ప లిక్కర్?కు కాదన్నారు. కేసీఆర్ కవితకు రోబోలా కనిపిస్తున్నారా? రజనీకాంత్?లా కనపడుతున్నారా? అని సెటైర్ వేశారు. బీజేపీ సపోర్టు లేకుండానే తెలంగాణ వచ్చిందా? అని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య మాట్లాడిన దాంట్లో తప్పేంటని ప్రశ్నించారు. అతడి వ్యాఖ్యలను పింక్ బూతద్దాలను పెట్టుకుని చూడొద్దన్నారు.కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీని ఈరోజు ప్రారంభించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో ఆమె పార్టీని ప్రకటించారు. కవిత పార్టీపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ఆమె చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. ‘పిట్టల దొరసాని’ అంటూ కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గతంలో పిట్టల దొరను చూశారని, ఇప్పుడు కొత్త పార్టీ పేరుతో వస్తున్న ‘పిట్టల దొరసాని’ని ప్రజలు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.నిజామాబాద్ గడ్డపైనే కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని అర్వింద్ గుర్తు చేశారు. ఇప్పుడు కొత్త పార్టీ పెట్టినా ఆమెకు పుట్టగతులు ఉండవని వ్యాఖ్యానించారు. బీజేపీ మద్దతు లేకుండానే తెలంగాణ వచ్చిందా? అని కవితను ప్రశ్నించారు. విభజన ప్రక్రియను బీఆర్ఎస్ నేతలు సరిగ్గా నిర్వహించక పోవడం వల్లే అనేక మంది బలిదానాలు జరిగాయని ఆరోపించారు. ఇదే విషయాన్ని ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటులో కూడా ప్రస్తావించారని గుర్తు చేశారు.

# అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే దివ్యాంగులకు త్రీ వీలర్ వెహికల్స్, అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు కేసీఆర్ ఇచ్చిన లక్ష తప్ప తులం బంగారం ఇంకెప్పుడిస్తారని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ విషయం గురించి మహిళల్లో తీవ్రంగా చర్చ జరుగుతుందని, ఆడపిల్ల పెండ్లికి తులం బంగారం త్వరగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారంటే అది కాంగ్రెస్ పాపమేనని, కార్మికుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే భాద్యత అన్నారు.వడ్లు, మక్కల కొనుగోలు విషయంలోనూ జాప్యం సరికాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. కొనుగోళ్లు అన్నీ కేంద్రాల్లో సజావుగా కొనసాగించాలన్నారు. మబ్బులు చూసి రైతుల గుండెల్లో గుబులు మొదలైతుంది. అకాల వర్షాలు పడకముందే కొనుగోలు సజావుగా పూర్తి చేయాలన్నారు. పేరుకే సెంటర్లు ప్రారంభిస్తున్నారు గానీ కొనుగోళ్లు మాత్రం చేయడం లేదన్నారు. దీంతో దళారుల చేతిలో రైతులు తీవ్రంగా మోసపోతున్నట్లు తెలిపారు. మళ్లీ పాత పద్ధతుల్లో దళారుల చేతుల్లో మోసపోయే దుస్థితి ఏర్పడిందన్నారు.

# శంకర్‌గౌడ్ ఆత్మహత్యకు సర్కార్‌దే బాధ్యత

ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు అన్నారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ కార్మికుల పోరాటానికి బీజేపీ అండగా నిలుస్తుందని చెప్పారు. శంకర్‌గౌడ్‌ది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ హత్యే అని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్బంధం చేస్తే, ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అహంకారం ప్రదర్శిస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం శవ రాజకీయాలు చేస్తోందని, ఆర్టీసీ కార్మికులు రాష్ట్రప్రభుత్వానికి దొంగల్లా కనపడుతున్నారా..? అని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆయన మాట్లాడారు. శంకర్‌గౌడ్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని బస్ డిపోకు తరలించబోతే పోలీసులు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

# రామన్నపల్లికి రామన్న.. దత్తత గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయనున్న కేటీఆర్

దత్తత గ్రామమైన రామన్నపల్లెలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు గజభీంకర్ రాజన్న, ఇతర బీఆర్ఎస్ నాయకులు విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలించారు.కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో రామన్నపల్లె గ్రామస్తులు మొత్తం తెలంగాణ ఉద్యమానికి మద్దతు పలికారు. దీంతో ఆ గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామంలోని ఎల్లమ చెరువుకు వచ్చే వరద కాల్వను తవ్వించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేటీఆర్ సైతం ఆ గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిపాడు. తాజాగా ఈ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఇవాళ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.చాలా రోజుల తర్వాత కేటీఆర్ గ్రామానికి వస్తుండటంతో రామన్నపల్లెలో పండుగ వాతావరణం నెలకొంది. కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు భారీ ఏర్పాట్లు చేశారు.

# ‘పాంచజన్యం’ పేరుతో మేనిఫెస్టో విడుదల

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి కల్వకుంట్ల కవిత శ్రీకారం చుట్టారు.మేడ్చల్ వేదికగా జరిగిన భారీ బహిరంగ సభలో ఆమె తన కొత్త పార్టీ పేరును ‘తెలంగాణ రాష్ట్ర సేన’ గా ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన ప్రసంగం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ముఖ్యంగా తన తండ్రి కేసీఆర్, గత బీఆర్ఎస్ పాలనపై ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను విస్మ యా నికి గురిచేస్తున్నాయి.

దారితప్పిన ఉద్యమ రథం..

కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమ రథం దారితప్పిందని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైందని, ప్రత్యేక రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల కలలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ‘కేసీఆర్ గారు ఇప్పుడు మన మనిషి కాదు.. ఆయనో మర మనిషి.. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన రారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ కోల్పోయింది’ అని కవిత ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వ్యక్తిగత స్వేచ్ఛ కరువైందని, ఎవరి ఫోన్ ఎవరు వింటున్నారో అనే భయంతో ప్రజలు బతుకుతున్నారని, దారుణమైన నిఘా నీడలో తెలంగాణ మగ్గిపోయిందని ఆమె మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు ఒక అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నానని, అమ్మతనంతో పనిచేస్తే బిడ్డలకు ఏ కష్టమొచ్చినా అడ్డుకోవచ్చని ఆమె భావోద్వేగానికి కవిత లోనయ్యారు.

తొలి ముఖ్యమంత్రి ఏం చేశారు..?

తెలంగాణ సాధించిన కుటుంబంలో ఉన్నందుకు గర్వపడుతున్నా.. కానీ ఆనాడు పాలించిన కుటుంబంలో భాగమైనందుకు కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్‌తో పోల్చిన బీజేపీ ఎంపీపై ఆమె మండిపడ్డారు. మెడ మీద తలలేని ఎంపీలు అలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే, రాష్ట్రంలోని బీజేపీ బానిస ఎంపీలు నోరు మెదపలేదని ధ్వజమెత్తారు. తొలి ముఖ్యమంత్రి పాలనలో పదేళ్లలో రూ. 1.89 లక్షల కోట్లు ఖర్చు చేసినా, కేవలం 18 లక్షల ఎకరాలకే నీళ్లిచ్చారని ఆమె విమర్శించారు. సింగరేణి అంటే తనకు ఎంతో ఇష్టమని చెబుతూనే, కార్మికుల పక్షాన పోరాడతానని కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు.

చివరకు నన్నే సస్పెండ్ చేశారు..

పాత కేసీఆర్ అయ్యుంటే ఈపాటికి పాలమూరు ప్రాజెక్టును కట్టించేవారని కవిత అన్నారు. కానీ, మారిన కేసీఆర్ పంజాబ్ వెళ్లారు, జాతీయ పార్టీ పెడతామన్నారని కామెంట్ చేశారు. ఒకప్పుడు సింగరేణి గనిలో కార్మికుడు చనిపోతే పరిగెత్తుకెళ్లి పరామర్శించే వ్యక్తి.. నేడు ప్రజల కష్టాలను పట్టించుకోవడం మానేశారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ మాట్లాడారంటే ఏదో అనుకోవచ్చు, ఆయనకు రాజకీయం అస్సలు తెలియదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని, ప్రజల ఇళ్లను కూల్చుతుంటే ఆదుకోవాల్సిన ‘అమ్మ’ లాంటి కేసీఆర్ ఎక్కడ దాక్కున్నారని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్‌లో మార్పు వస్తుందేమోనని తాను చాలా కాలం వేచి చూశానని అన్నారు. కానీ మార్పు రాకపోగా, నన్నే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, తనపై జరిగిన క్రమశిక్షణా చర్యను కవిత గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఆత్మను కాపాడేందుకే తాను కొత్త పార్టీ పెట్టాల్సి వచ్చిందని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడతానని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం నయా హిట్లర్, కర్కోటకుడి పాలన నడుస్తోందని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.మునీరాబాద్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని, అటు బీఆర్ఎస్ అవినీతికి నిలయంగా మారిందని ఆమె ఆరోపించారు.

ఉద్యమకారులకు అన్యాయం..

తెలంగాణ కోసం పోరాడిన వారు నేడు రోడ్డున పడ్డారని, ఉద్యమ సమయంలో మనల్ని కొట్టి, తిట్టిన వారు ఇప్పుడు ఉన్నత పదవుల్లో అనుభవిస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో 30 వేల మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చే అవకాశం ఉన్నా, ఎంతమంది ఉద్యమకారులకు గుర్తింపు దక్కిందని ఆమె ప్రశ్నించారు. కాళేశ్వరం లో అవినీతి జరిగిందని ప్రశ్నించినందుకు తనను నిర్దాక్షిణ్యంగా పార్టీ నుంచి గెంటేశారని ఆమె వెల్లడించారు. అవినీతికి పాల్పడిన పందికొక్కులను పక్కన పెట్టుకున్నారని, బీఆర్ఎస్ చేసిన తప్పులు చాలా ఉన్నాయని అన్నారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి ట్రైలర్ మాత్రమేనని.. ముందు ముందు అన్ని విషయాలను ప్రజల ముందు పెడతానని కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు.

బీజేపీకి తెలంగాణ రావడమే ఇష్టం లేదు..

తెలంగాణ ఇవ్వడం ఇష్టం లేకనే బీజేపీ పెద్దలు ‘తల్లిని చంపి బిడ్డను తీశారు’ అంటూ కవిత ఫైర్ అయ్యారు. మెడకాయ మీద తలకాయ లేని ఒక ఎంపీ తెలంగాణను ఏకంగా భారత్-పాక్ విభజనతో పోల్చుతారు. ఇంత అన్యాయంగా మాట్లాడుతున్నా బీజేపీ బానిస ఎంపీలు నోరు మెదపలేదని మండిపడ్డారు. సామాజిక న్యాయం అనే పదానికే బీజేపీ బద్ధ వ్యతిరేకి అని ఆమె విమర్శించారు. మహిళా బిల్లును పక్కన పెట్టారని, బీసీ బిల్లు, కులగణన బిల్లులను తొక్కిపెట్టారని ఆరోపించారు. పేదలకు కూడు పెట్టే ఉపాధి హామీ పథకాన్ని కూడా నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఫెడరల్ స్ఫూర్తిని పక్కన పెట్టి తెలంగాణకు చెందిన 7 మండలాలను బలవంతంగా తీసుకున్నారని, అయినా రాష్ట్ర బీజేపీ ఎంపీలు పెదవి విప్పలేదని కవిత ఎద్దేవా చేశారు. ‘నేను ఈ బీజేపీ బానిస ఎంపీలకు సవాల్ చేస్తున్నా.. మీరు నిజమైన తెలంగాణ బిడ్డలైతే, భద్రాచలం వద్ద ఉన్న ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు పట్టుకురండి. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఆ గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉంది. వాటిని కాపాడే దమ్ము మీకుందా?’ అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి రాకపోయినా, రాష్ట్ర ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే బీజేపీ ఎంపీలు ప్రాముఖ్యత ఇస్తున్నారని కవిత విమర్శించారు.కురుక్షేత్ర యుద్ధానికి ముందు శ్రీకృష్ణుడు పాంచజన్యం పూరించినట్లుగా, తాను కూడా ఐదు ప్రధానాంశాలతో కూడిన ‘పాంచజన్యం’ మేనిఫెస్టోను కల్వకుంట్ల కవిత ప్రకటించారు.

విద్య: ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య. ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.

వైద్యం: ఏ రోగానికైనా, ఏ ఆసుపత్రికి వెళ్లినా పూర్తి ఉచితంగా వైద్యం అందేలా చూస్తామన్నారు.

# భూముల సవరణ విలువలు మే నుంచే అమలు

సబ్ కమిటీ శుక్రవారం సచివాలయంలో సమావేశమైంది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పారిశ్రామిక ఎస్టేట్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. హిల్ట్ పి (హైదరాబాద్ ఇండ్రస్టియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ)ని వేగంగా అమలు చేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకుని తెచ్చిన ఈ పాలసీని ప్రజాస్వామ్యయుతంగా అమలు చేస్తామని అన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించే విషయంలో అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళ్తామని తెలిపారు. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తే మంచిదని, చైనా తరహాలో ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలని ఇండ్రస్టియల్ ఎస్టేట్స్ ప్రతినిధులు చేసిన సూచనలను స్వాగతిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు బాగా నడవాలని, హిల్ట్ పి విషయంలో ప్రభుత్వం చాలా ఓపెన్‌గా ఉందని పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్ పాలసీని స్వాగతిస్తున్నామని చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య పారిశ్రామికవాడలను అభివృద్ధి, అభివృద్ధి చెందని భూములుగా పరిగణనలోకి తీసుకుని పారిశ్రామిక వేత్తలకు సహకరించాలని కోరారు. ఓఆర్ఆర్ బయట ఏర్పాటు చేసే ఇండ్రస్టియల్ పార్కుల్లో కార్?మకులు, ఉద్యోగులకు కనీస వసతి సౌకర్యాలు క ల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. పాలసీ అమలుకు ఆరు నెలల గడువు కావాలన్నారు. కన్వర్షన్ చార్జీలను తగ్గించాలని ఉప్పల్ పారిశ్రామికవాడ కార్యదర్శి సత్యనారాయణ కోరారు. సబ్సిడీలు లేకపోయినా ‘ప్యూర్’లో పారిశ్రామికవాడలను ఏర్పాటు చేయాలని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత అధ్యక్షుడు నరేంద్రబాబు సూచించారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఉన్నతాధికారులు శశాంక, కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ప్రాణాలను తీసుకోవద్దని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుందామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. ఆర్టీసీ జేఏసీ నేతలతో జరిగిన చర్చల సందర్భంగా భట్టి మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మరణించడం చాలా బాధాకరమని, వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా సరే.. ప్రాణమనేది అత్యంత విలువైనదని, ప్రాణాలు తీసుకోవద్దని అన్నారు. ఆర్టీసీ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అని, దీనిని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఆర్టీసీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నదని, పాలనాపరంగా సంస్థ చిన్నాభిన్నమైందని ఆయన చెప్పారు.సవరించిన భూముల మార్కెట్ విలువలను మే మొదటి వారం నుంచి అమల్లోకి తీసుకురావాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను క్యాబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని శాఖల పరిధిలో ఉన్న భూముల వివరాలను సేకరించాలని, వాటిలో ఖాళీగా ఉన్నవి, ఆక్రమణకు గురైనవి, శాఖలకు అందుబాటులో ఉన్న భూముల వివరాలను సేకరించాలని నిర్దేశించింది. జిల్లా కేంద్రాల్లోని భూముల వివరాలను కూడా సేకరించాలని తెలిపింది. ‘ఆర్థిక వనరుల సమీకరణ’ మంత్రివర్గ ఉప సంఘ సమావేశం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగింది. కమిటీ సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సమావేశంలో పాల్గొన్నారు. ఆదాయ మార్గాల అన్వేషణతోపాటు ‘హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్)’ పాలసీపైనా చర్చించారు. కమిటీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అధికారులు పక్కాగా అమలు చేసి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలని, అశ్రద్ధ చేస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేసింది. “హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం హిల్ట్ పాలసీని తీసుకొచ్చింది. దీనిని ప్రజాస్వామ్య పద్ధతిలో అమలు చేయడమే లక్ష్యం. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య చైనా తరహాలో ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయాలని పారిశ్రామిక ఎస్టేట్ల ప్రతినిధులు సూచించారు. వాయు కాలుష్యం గణనీయంగా పెరిగిపోతున్న ందున.. కాలుష్య కారక పరిశ్రమలను తరలించాలని చెప్పారు. వారి సూచనలను స్వాగతిస్తున్నాం. పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. అభివృద్ధి చేయని భూముల (యూడీఎల్) పాలసీ కింద కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఇండస్ట్రియల్ పార్కుల ప్రతినిధులు కలిసి భూములను అభివృద్ధి చేసుకునే ఆలోచన చేయాలి” అని భట్టి విక్రమార్క చెప్పారు. ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన లేదని, నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ప్రభుత్వం ఆర్జీకర్ బాధితురాలిని తల్లికి దూరం చేసింది

విమర్శల నిప్పులు కురిపించారు. నార్త్ 24 పరగణాల జిల్లా, జాదవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని బారూయ్‌పూర్, డమ్‌డమ్ లోక్‌సభ నియోజకవర్గంలోనే పానీహటిల్లో ఎన్నికల ప్రచారర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. “టీఎంసీ అంటేనే మహిళా వ్యతిరేక పార్టీ. న్యాయం కావాలని బెంగాలీ మహిళలు అడిగితే టీఎంసీ ప్రభుత్వం ఇల్లుదాటి బయటకు రాకండి అని ఉచిత సలహాలు పడేస్తుంది. మేం అధికారంలోకి రాగానే టీఎంసీ ప్రభుత్వం మహిళలపై చేసిన అకృత్యాలు, ప్రజలపై దౌర్జన్యం, దోపిడీ సంబంధిత ప్రతి ఫైల్‌ను బయటపెడతాం. మహిళలపై అరాచకాల ప్రతి ఫైల్‌ను తెరుస్తాం. న్యాయం చేస్తాం. ఇది మోదీ గ్యారంటీ”అని మోదీ అన్నారు. “తొలిదఫా ఎన్నికల్లో పోలింగ్‌శాతం భారీస్థాయిలో నమోదైంది. ఇది టీఎంసీ సాగించిన మహా ఆటవిక పాలన అంతంకాబోతోందనడానికి సూచిక. ఇది టీఎంసీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలంటూ బీజేపీ చేసిన ప్రచారానికి దక్కిన భారీ మద్దతు. 3.6 కోట్ల మంది ఓటర్లు ఏకంగా 93 శాతం పోలింగ్ నమోదుచేసి రాష్ట్రంలో మార్పురాబోతోందని స్పష్టంచేశారు”అని మోదీ అన్నారు. కొన్ని నెలల క్రితం ఆర్జీకర్ బోధనాస్పత్రిలో వైద్యురాలి హత్యాచార ఘటనను మోదీ గుర్తుచేశారు. “తన కూతురు వైద్యురాలిగా మారేందుకు ఒక తల్లి ఎంతగానో శ్రమించింది. రాష్ట్రంలోని టీఎంసీ ప్రభుత్వం ఆ కుమార్తెను తల్లికి దూరం చేసింది. మేం ఆ అత్యాచార బాధితురాలి తల్లి రత్నా దేబ్‌నాథ్‌ను పానిహటీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చాం. సందేశ్‌ఖాలీ అరాచకాల బాధితుల్లో ఒక మహిళను సైతం అభ్యర్థిగా బరిలో నిలిపాం. మమతా బెనర్జీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్య దేవాలయాలను నేలమట్టం చేసింది. ఓటర్లు కదిలొచ్చి స్వయంగా మళ్లీ బ్యాలెట్ ఓట్ల ద్వారా ఆ ఆలయాలను పునర్‌నిర్మిస్తున్నారు. తొలి దశ పోలింగ్‌లో భారీ ఓటింగ్‌తో ఇది మొదలైంది. రెండో దశ పోలింగ్‌తో నిర్మాణం సంపూర్ణమవుతుంది. అప్పుడు మేం గెలిచి ప్రజాస్వామ్య ఆలయంపై విజయపతాక ఎగరేస్తాం. ఓటింగ్ వరద చూసి టీఎంసీ నేతలు వణికిపోతున్నారు. కోపంతో ఓటర్లు, బీజేపీ కార్యకర్తలను టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారు. తొలిదఫా ఎన్నికల ఓటింగ్ అధికార పార్టీ ఓటమిని కళ్లకు కట్టింది. మే 4వ తేదీన ఫలితాలొస్తాయి. అప్పుడు టీఎంసీ గూండాలకు రాష్ట్రంలో దాక్కోడానికి చోటే ఉండదు. మార్పు కావాల్సిందే... బీజేపీ సర్కార్ రావాల్సిందే అని బెంగాల్ ప్రతిధ్వనిస్తోంది”అని మోదీ అన్నారు. “ఎన్నికలు అనేవి అతిపెద్ద సైద్ధాంతిక పోరాటం. పశ్చిమబెంగాల్ అనేది పోరాటాల గడ్డ. ధైర్యవంతుల అడ్డా. దాస్యశృంఖలాలు తెంపాలంటే రక్తం ధారపోయండి మీకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సిద్ధింపజేస్తానని నేతాజీ సెలవిచ్చారు. ఇప్పుడు బెంగాల్‌లో మరో విప్లవం రావాల్సిన తరుణమొచ్చింది. మీ ఓటుతోనే ఈ విప్లవం సుసాధ్యం. ఏళ్ల కష్టాలను బీజేపీ ఒక్క దెబ్బతో తొలగించబోతోంది. భయం, అవినీతి, సిండికేట్ పాలన, మహిళలపై దౌర్జన్యాలు, నిరుద్యోగం, బలవంతపు వలసలు, చొరబాటుదారుల ఆక్రమణల నుంచి బీజేపీ శాశ్వత పరిష్కారం చూపిస్తుంది”అని మోదీ హామీ ఇచ్చారు. ‘మీ సోదరుడిగా చెబుతున్నా. మహిళల భద్రతే మాకు అత్యంత ముఖ్యం. బెంగాల్‌లో మహిళా శక్తే ఈ రాష్ట్రంలో నూతన శకాన్ని లిఖించబోతోంది’అని అన్నారు.

# దేశంలో తొలి ప్రైవేట్ రాకెట్.. విక్రమ్-1 ను జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ఇవాళ విక్రం 1 రాకెట్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఫ్రాన్స్ కు చెందిన సాఫ్రన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ సేవలను ఇప్పటికే ఇక్కడ ప్రారంభించగా ఇందులో విక్రం-1 రాకెట్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఎరో స్పేస్ పార్క్ కు సంధించి అక్కడి అధికారులను సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. విక్రమ్ 1 రాకెట్ ప్రీ ఫ్లైట్ పరీక్షలన్నీ పూర్తి చేసుకుని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ కు చేరుకోనుంది. ప్రైవేట్ రంగంలో భారత అంతరిక్ష రంగానికి ఇది కీలక మైలురాయిగా నిపుణులు భావిస్తున్నారు.శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్‌లో స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీకి చెందిన విక్రం-1 రాకెట్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ‘ఆనంద్ మహీంద్రా బోర్డు చైర్మన్‌గా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఏరో స్పేస్ విభాగం లో కూడా స్కిల్ యూనివర్సిటీ సేవలను వినియోగించుకోవాలి. ఏరో స్పేస్ రంగానికి కావాల్సిన మనవరులను యూనివర్సిటీ ద్వారా అందిస్తాం. స్కిల్స్ కు సంబంధించిన అన్ని విభాగాలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధి లోకి తీసుకువస్తాం. స్కిల్స్ యూనివర్సిటీ ని అద్భుతం గా తీసుకువస్తున్నాం. మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ని సందర్శించాలి. ఐటీఐలను టాటా గ్రూప్ సహకారం తో ఏటీసీలు గా మారుస్తున్నాం. సిలబస్‌ను కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుస్తున్నాం. విద్యా వ్యవస్థను సమూలం గా మారుస్తున్నాం. విద్యా ప్రమాణాలతో పాటు మహులిక సదుపాయాలు పెంచబోతున్నాం. ప్రతి విద్యార్థి పైన లక్షా 8 వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది’ అని పేర్కొన్నారు.శంకుస్థాపనపై ఆయన స్పందిస్తూ.. ఈ ప్రాజెక్టు వైయస్ .జగన్ ప్రభుత్వ కృషికి ఫలితమని స్పష్టం చేశారు. 2023 గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలనే ఇప్పుడు చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారని మండిపడ్డారు.పారిశ్రామిక వేదికను పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చేలా వాడాల్సింది పోయి, వైయస్.జగన్ పై రాజకీయ విమర్శలు చేయడం బాబు దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలకు పేటెంట్ హక్కు ఉన్న చంద్రబాబు, నేడు వైయస్. జగన్ వ్యక్తిత్వ హననానికి దిగడం విడ్డూరంగా ఉందన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో ఒక్క కొత్త పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయిన చంద్రబాబు, జగన్ ప్రతిపాదించిన ‘మావిగన్’ అభివృద్ధిపై ఫోబియాతో మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకుని ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లాలో శంకుస్థాపన చేసిన రెన్యూ సోలార్ సంస్థ క్రెడిట్ పూర్తిగా వైయస్ జగన్ దే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఇప్పటి వరకు వారి పేరుమీద వచ్చిన ఒక్క కంపెనీ కూడా లేదు. రెండేళ్ల పదవీ కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఒక్క పరిశ్రమ కూడా లేదు.

# వచ్చే నెలలో ఈ మూడు చోట్లా ఉండేది బీజేపీ ప్రభుత్వాలే

స్పష్టమవుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రాచీన సామ్రాజ్యాలు, ప్రస్తుత తూర్పు భారత రాష్ట్రాలైన అంగ(బిహార్), వంగ(బెంగాల్), కళింగ(ఒడిశా)ల్లో వచ్చే నెలలో ఉండేది బీజేపీ ప్రభుత్వాలేనని ఆయన ప్రకటించారు. కోల్‌కతాలో శు క్రవారం మంత్రి అమిత్ షా మీడియాతో మాట్లాడారు. బెంగాల్‌లో మొదటి దశలో పోలింగ్ జరిగిన 152 సీట్లకుగాను బీజేపీ 110పైగా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ‘భారీ మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయం 92 శాతం మంది ఓట్లేసి ఈసారి సునామీ సృష్టించారు. సీట్లు, మెజారిటీ ఎక్కువగానే ఉండొచ్చు’అంటూ అంచనా వేశారు.జరిగిన బెంగాల్ తొలివిడత ఎన్నికల్లో బీజేపీ భారీగా సీట్లు దక్కించుకోబోతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. పోలింగ్ జరిగిన 152 స్థానాల్లో బీజేపీ ఏకంగా 110 సీట్లను సొంతం చేసుకోబోతుందన్నారు. బెంగాల్ ప్రజలు ప్రస్తుత పాలన పట్ల విసిగిపోయారని, రాష్ట్రంలో ఖచ్చితంగా మార్పు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఓటర్లు ఎనలేని ఉత్సాహంతో, ఆవేశంతో పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారని అందుకే రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదయ్యిందన్నారు. ఇది అధికార పక్షానికి వ్యతిరేకంగా జరిగిన నిశ్శబ్ద విప్లవమని అభిప్రాయపడ్డారు. అయితే నిన్న (గురువారం) ప్రధాని మోదీ సైతం ఈ విధంగానే మాట్లాడారు. బెంగాల్‌లో జరిగిన భారీ ఓటింగ్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. మే 4 తర్వాత బెంగాల్‌లో విజయోత్సవ సభ నిర్వహిస్తామని బెంగాల్ ప్రజలకు ఝాల్‌మురీ, స్వీట్లు పంపిణీ చేస్తానని తెలిపారు. కాగా ఎన్నికల ఫలితాలు రాకముందే ఇంత భారీ స్థాయిలో సీట్లు గెలుచుకుంటామని ప్రకటించడం వెనుక బీజేపీ పక్కా వ్యూహం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్రంలోని మిగిలిన విడతల ఎన్నికల ప్రచారం మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది. కాగా బెంగాల్ తొలివిడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో ఏకంగా 92.72శాతం పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. కాగా రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు (16 వారాలు) 899 కేసులు నమోదైనట్లు చెప్పారు. కిందటేడాది ఇదే సమయంలో 1,783 కేసులు వచ్చాయన్నారు. 2030 నాటికి మలేరియా కేసులు గణనీయంగా తగ్గించేందుకు పకడ్బందీగా రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా చర్యలు చేడుతున్నామని తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం (శనివారం-ఏప్రిల్ 25) పురస్కరించుకుని మంత్రి నేడొక ప్రకటన జారీచేశారు.రాబోయే వర్షాలు దృష్టిలో ఉంచుకుని ‘ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే’ కార్యక్రమాన్ని చేబట్టబోతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇళ్లల్లోని గోడలు, పైకప్పు భాగంలో క్రిమి సంహర క మందును స్ప్రే చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వీలవుతుందని వెల్లడించారు. క్రిమిసంహారక మందు కొనుగోలు, పిచికారీ, ఇతర ఖర్చుల కింద కలిపి ఏడాదికి రూ.10 కోట్ల వరకు వ్యయం చేస్తున్నామని తెలిపారు. మలేరియా జ్వరాల కేసులు అధికంగా ఉండే ముఖ్యంగా గిరిజన ప్రాంతాలైన అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం జిల్లాల్లో ‘స్ప్రే’ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సదరు ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ‘స్ప్రే’ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి చేపట్టామని తెలిపారు. ఇవి కాకుండా ఎంపికచేసిన మరో 13 జిల్లాల్లోనూ మే 15 నుంచి దశల వారీగా ప్రారంభించి, ఆగస్టు 30 నాటికి ‘స్ప్రే’ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళ్ళులు




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: ఈ సందర్భంగా ఆర్ఐ డానియెల్ మాట్లాడుతూ, వాసవి కన్యకా పరమేశ్వరి మాత గారి జీవితం శాంతి, అహింస, ధైర్యం, త్యాగం, సమానత్వం వంటి ఉన్నతమైన విలువలకు ప్రతీక అని తెలిపారు. ఆమె చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ ఈ విలువలను తమ దైనందిన జీవితంలో ఆచరించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు.వాసవి మాత ఆశీస్సులు అందరికీ లభించాలని, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు వాసవి మాత జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం – మునిపల్లి మండలంలో బుదేరా లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ వార్షికోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీలను ప్రవేశపెట్టామన్నారు అందులో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రాంతంలో మొట్టమొదటి రెసిడెన్షియల్ స్కూల్ ఆందోల్ నియోజకవర్గంలోని బుదేరాలో ప్రారంభించడం జరిగిందన్నారు. బుదేరా రెసిడెన్షియల్ స్కూల్ లో డిజిటల్ విద్యను అందిస్తున్నామన్నారు విద్యార్థుల కోసం ఆధునిక బెడ్స్ కిచెన్ వేర్స్ అందించమన్నారు విద్యార్థినులకు అవసరాల కోసం ఉజ్వల భవిష్యత్తు ,బలమైన పునాది కోసం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్లో క్రీడా సదుపాయాలు కల్పనకు, డిజిటల్ లైబ్రరీ, పుస్తకాలను సమకూర్చామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. బుదేరా రెసిడెన్షియల్ స్కూల్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ రెసిడెన్షియల్ స్కూల్ గా అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆకాంక్షించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో విద్యా , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఆందోల్ నియోజకవర్గం విద్య, వైద్య రంగాల హబ్ గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు.



## వాసవి మాత జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భక్తులతో, ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి ఆలయంలో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరితో ఆత్మీయంగా ముచ్చటిస్తూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన ఎమ్మెల్యే .. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణన - మన బాధ్యత హిందూపురంలో 5కే రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



హిందూపురం, నేటి శుభోదయ ::: సెన్సస్–2027లో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆదివారం హిందూపురం పట్టణంలో భారీ 5కే రన్ నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ వారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హిందూపూర్ పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. సభలో సెన్సస్ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు.ఈ 5 కే రన్ గాంధీ సర్కిల్ నుండి ప్రారంభమై, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగి తెలుగు తల్లి విగ్రహం వద్ద ముగిసింది. ప్రజలందరూ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా తమ వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించే భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టులకు ఈ గణాంకాలే మూలాధారమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న తొలి దశలో ప్రతి ఇల్లు, వీధి, గ్రామ పరిధిలోని గృహాల వివరాలను నమోదు చేస్తున్నారు.2027 ఫిబ్రవరిలో జరిగే పాపులేషన్ సెన్సస్ ద్వారా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, కుల గణన చేపట్టడం జరుగుతుంది.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సెన్సస్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రాబోయే 'జనాభా గణన 2027' అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జనాభా గణన ప్రాముఖ్యతను వివరించారు.జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు జనాభా గణనపై వకృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపిక చేయడం జరిగింది.విజేతలకు ఈ కార్యక్రమంలో భాగంగా జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై అవగాహన పెంచడం విశేషం అని కలెక్టర్ పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ,హిందూపూర్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఆర్డీఓ ఆనంద్ కుమార్, డిఎస్పి మహేష్,తహశీల్దార్ వెంకటేశు,మడకశిర తహసీల్దార్ మైనుద్దీన్, ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాబోయే సీఎం నేనే : దళపతి విజయ్ తమిళనాడు



నేటి శుభోదయ ::: తమిళనాడు భారీ పోలింగ్ జరిగింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆ పోలింగ్ ఉంది. ఏకంగా 85 శాతం పైగా జరిగింది. పైగా మహిళలు యువత మధ్యతరగతి వర్గాలు పోలింగ్ బూత్ లకు తరలివచ్చి మరీ ఓటెత్తారు. మరి ఈ ఓటు ఎవరికి పడుతోంది, ఎవరిని రాజు చేస్తుంది, ఎవరిని తరాజు చేస్తుంది అన్నది మే 4న తేలాల్సి ఉంది. అయితే అధికార పార్టీ గుండెలలో ఇలాంటి భారీ పోలింగ్ గుబులు రేపుతోంది. అదే సమయంలో విపక్షాలు మాత్రం ఆ ఓట్లు అన్నీ మావే అంటున్నారు. యాంటీ ఇంకెంబెన్సీ గట్టిగా పనిచేసింది అని కూడా చెబుతున్నాయి. బీజేపీ అయితే కాబోయే సీఎం పళనిస్వామి అని డిక్లేర్ చేసేసింది. అంటే ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని స్పష్టంగా చెప్పేసింది అన్న మాట.

### - టీవీకే విశ్లేషణ

కొత్తగా తమిళనాడులో రాజకీయ రంగ ప్రవేశం చేసిన టీవీకే పార్టీ ఈ అధిక పోలింగ్ మీద తనదైన శైలిలో విశ్లేషించింది. అధినేత అయిన దళపతి విజయ్ అయితే ఈ భారీ పోలింగ్ అంతా తమకు అనుకూలం అన్నట్లుగా వ్యాఖ్యానించారు. అనుభవం ఉన్న వారికే రాజకీయం కాదని కూడా ఆయన అన్నారు. ప్రజలు నిర్ణేతలు అంటూ వారే పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓట్లు వేశారు అన్నారు. ముఖ్యంగా మహిళలు యువత పోటెత్తడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఎంతో దూరం నుంచి బస్సులు రైళ్ళు ఏది వీలుంటే అది పట్టుకుని ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి పోలింగ్ బూత్ లకు వచ్చి ఓట్లు వేసిన అందరికీ ధన్యవాదాలు అని కూడా ఆయన చెప్పారు.

### ఈ వ్యాఖ్యల వెనక

విజయ్ అనుభవం గురించి మాట్లాడారు, అది ఉంటేనే అధికారం కాదని కూడా అంటున్నారు. ప్రజలు తీర్పు గురించి కూడా చెబుతున్నారు దీనిని బట్టి ఈ భారీ ఓటింగ్ తమకు అనుకూలంగా ఉందని టీవీకే నిర్ణయించుకుందా అన్న చర్చ సాగుతోంది. పైగా మహిళలు, యువత అని ఆయా వర్గాలు భారీ వచ్చి ఓట్లు వేయడాన్ని విజయ్ ప్రస్తావించారు. దాంతో ఈ వర్గాల ఓట్లు అన్నీ గంపగుత్తగా తమ ఖాతాలో పడ్డాయని విజయ్ భావిస్తున్నారా అన్న చర్చ సాగుతోంది.

### - ధీమా పెరిగిందా

తమిళనాడులో జరిగిన పోలింగ్ తరువాత రకరకాలైన విశ్లేషణలు వినవస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా పోలింగ్ జరిగింది. అలాగే గతంలో లేని విధంగా కొత్త పార్టీ ఒక చరిష్మాటిక్ లీడర్ విజయ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఈ భారీ పోలింగ్ ఆయన కోసమే అన్నట్లుగా అన్వయించుకోవడానికి ఇదొక కారణంగా ఉంది. ఆ పైన చూస్తే మహిళలు యువత పెద్ద ఎత్తున ఓటు చేశారు అంటున్నారు. వీరి ఓట్లు ఎపుడూ కొత్త దనం వైపు మార్పు వైపు ఉంటాయని అంటారు. మరి ఆ విధంగా చూసినా విజయ్ పార్టీలో ధీమా పెరగడానికి మరో రీజన్ అంటున్నారు.

### - త్రిముఖ పోటీలో ఓటు షేర్

అలాగే మధ్యతరగతి వర్గాలు పెద్దగా పోలింగ్ బూత్ లకు రారు. కానీ ఇక్కడ భిన్నగా వచ్చారు అంటే వారిలో ఏదో ఆశ ఉంది. ఆ ఆశా కిరణమే కొత్త పార్టీ టీవీక అని అంటున్నారు. అలాగే దళితులు అణగారిన వర్గాల ఓటింగ్ కూడా బాగా జరిగిందని అది విజయ్ పార్టీకే టర్న్ అయిందని కూడా విశ్లేషణలు ఉన్నాయి ఇవన్నీ చూసుకునే విజయ్ పార్టీలో గెలుపు ధైర్యం వచ్చేసింది అని అంటున్నారు. ఎన్నికల ముందు సర్వేలు అన్నీ డబుల్ డిజిట్ ఓటు షేర్ ని విజయ్ పార్టీ సాధిస్తుందని చెప్పాయి. ఇపుడు ఆ నంబర్ కనుక త్రిముఖ పోటీలో ఏ ఇరవై శాతానికి పైగానో ఎగబాకినా సీట్ల నంబర్ గణనీయంగా టీవీకేకు దక్కుతుందని ఒక అంచనా వేస్తున్నారు. ఇవన్నీ విశ్లేషించుకున్న మీదటనే విజయ్ తమ పార్టీ గెలుస్తుందని గట్టిగా బల్లగుద్దుతూ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# నేడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ఖమ్మం, నేటి శుభోదయ :::27 న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అన్నదాతల అవగాహన కార్యక్రమం"ను కృషి విజ్ఞాన కేంద్రం వైరా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా సహకారంతో రఘునాధపాలెం రైతు వేదికలో ఘనంగా నిర్వహించబడుతుంది అని కృషి విజ్ఞాన కేంద్రం బాధ్యులు పావని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరై, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ, దిగుబడి పెంపు మార్గాలు, నూతన పరిశోధనలపై శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రైతు సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవలసిందిడా. టి. పావనిప్రోగ్రాం కోఆర్డినేటర్కృషి విజ్ఞాన కేంద్రం వైరా కోరారు.

## 44 వ డివిజన్ లో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ





ఖమ్మం, నేటి శుభోదయ ::: 44 వ డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ తో కలిసి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో, యువ నేత డైనమిక్ లీడర్ డాక్టర్ తుమ్మల యుగంధర్ నాయకత్వంలోలి 44 వ డివిజన్లలో మిషన్ భగీరథ పనులు జరుగుతుందని తెలిపారు. ఈ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం లేకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించిన 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యకార్యాల పేరుతో పుణ్యాలు పొందండి

**– చలివేంద్రం ఏర్పాటు కేంద్ర ప్రాంతం నా డివిజన్ పరిధి కాదు**

**– ప్రభుత్వాన్ని నిందిస్తూ విమర్శలు చేసే యోచనను విరమించుకోండి**

**– 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ హెచ్చరిక**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పుణ్యకార్యాల పేరుతో పుణ్యాలు పొందండి, కానీ తమ ప్రభుత్వాన్ని నిందిస్తూ, విమర్శలు చేసే యోచనను విరమించుకోండి అని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ హెచ్చరించారు. బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు వివాదాలకు తావివ్వకూడదని, రాజకీయపరంగా జరిగే విమర్శ, ప్రతి విమర్శలు ఆరోగ్య దాయకమైనని ఆయన అన్నారు. పుణ్యం ఫలించే కార్యక్రమాలను అసత్య ఆరోపణలతో ప్రతి విమర్శలతో పరోక్ష సంభాషణల దాడితో దిగడం సరైన సంస్కృతి కాదని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ తీవ్రంగా ఖండించారు. చలివేంద్రం ఏర్పాటు జరిగిన ప్రాంతం 20 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ పరిధి అని ఆయన హితవు పలికారు. పదుగురికి సహాయం చేసే మంచి పనులకు. అది ఏ పార్టీ అయినా కూడా ఆరోపణలు చేసే నైజం సరైనది కాదని, ఆరోపణలు, విమర్శలు చేసే వారి విధానాన్ని మార్చుకోవాలని కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ సూచించారు. డివిజన్ పరిధి ఎవరిది. ఒకనాటి విలీన గ్రామ పంచాయతీల అనంతరం ఏ డివిజన్ ఎవరి పరిధిలో ఉన్నది అనే అంశాన్ని తెలుసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై, అధికారులపై విమర్శలు తగవు అని ఆయన ఆరోపించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆకుల,పారా తదితర ప్రముఖులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు పారా నాగేశ్వరరావు,జాబిశెట్టి శ్రీనివాసరావు తదితరులు నూతన వధూవరులు జీవన్ వెంకటసాయి– భవ్యశ్రీలకు తమ ఆశీస్సులు అందజేశారు. మానుకోట సత్యనారాయణ–మంగతాయారు ఏకైక కుమారుడు జీవన్ వెంకటసాయి పెళ్లి ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం వాస్తవ్యులు జక్కా శ్రీనివాసరావు– ఇందిరాదేవిల కనిష్ఠ కుమార్తె భవ్యశ్రీతో ఆదివారం ఘనంగా జరిగింది.ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని సాయిబాలాజీ ఏసీ కళ్యాణ మండపంలో జరిగిన ఈ పెళ్లికి గాంధీ, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు,సుంకరి వాసు,ఆకుల సురేష్,పగడాల వెంకటేశ్వర్లు,కోసురి యాలాద్రి తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# జావేద్ కుటుంబానికి 'భట్టి' భరోసా

**– దివంగత నేత నివాసానికి వెళ్లి పరామర్శించిన డిప్యూటీ సీఎం**

**– పిల్లల చదువులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ**

**– నివాళులర్పించిన కాంగ్రెస్ ముఖ్య నేతలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు , దివంగత నేత మహమ్మద్ జావేద్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొండంత అండగా నిలిచారు. ఆదివారం ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్ హౌసింగ్ సొసైటీలో గల దివంగత నేత జావేద్ నివాసానికి వెళ్లిన ఆయన, తొలుత జావేద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. పరామర్శలో భాగంగా జావేద్ ఇద్దరు కుమార్తెలతో భట్టి విక్రమార్క ప్రత్యేకంగా మాట్లాడారు. వారి చదువుల గురించి ఆరా తీశారు. సివిల్స్ కోసం సిద్ధమవుతున్న పెద్ద కుమార్తె మహమ్మద్ షహేలా జావేద్ తో మాట్లాడిన డిప్యూటీ సీఎం పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. సివిల్స్ ప్రిపరేషన్‌కు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఎంబీబీఎస్ చదువుతున్న చిన్న కుమార్తె మదిహ సభాహత్ విద్యా వివరాలను అడిగి తెలుసుకున్నారు. "మీ భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత మాది" అని వారికి భట్టి భరోసానిచ్చారు.– తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు ఉప ముఖ్యమంత్రి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నేతను కోల్పోవడం తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఈ పరామర్శలో పలువురు స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సై చైతన్య చందర్ పై వేటు పడింది



కరీంనగర్, నేటి శుభోదయ ::: అన్నా అని పిలిచినందుకు ఓ సెలూన్ షాపు నిర్వాహకుడు పై విధి నిర్వహణలో ఉన్న ఎస్సై దాడి చేశాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని దుర్గమ్మ గడ్డ, ఖాన్‌పురా, ప్రాంతం లో ఉన్న ఒక హెయిర్ కట్టింగ్ సెలూన్ లో పోలీసు అధికారి ప్రవర్తనకు సంబంధించిన ఘటనపై విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు సదరు అధికారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.?శనివారం ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎన్. చైతన్య చందర్,న్యూ ప్రజా హెయిర్ స్టైల్' సెలూన్‌కు వెళ్లారు. ఆ సమయంలో షాప్ శుభ్ర పరిచే పనుల్లో నిమగ్నమై ఉన్న కార్మికుడు పగడాల రాము (50) ఎస్ఐను చూసి మర్యాదపూర్వకంగా అన్నా కూర్చో,అని పలకరించాడు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ఐ, బాధితుడిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా అతనిపై చేయిచేసుకున్నా డు. ఈ దృశ్యాలన్నీ సెలూన్ లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయి, సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. జరిగిన సమయంలో ఎస్ఐ చైతన్య చందర్, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద బందోబస్త్ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్టు తెలిసిందే.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ–:దమ్మపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న వాసవి మాత దేవాలయంలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం వాసవి మాత అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించగా, అనంతరం మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవి మాత జయంతిని అధికారిక కార్యక్రమంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్య వైశ్య సమాజం సేవలను ప్రశంసించారు.అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానం (నారాయణ సేవ) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా నూతన అధ్యక్షుడిగా అత్తులూరి సతీష్ ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఇంటర్ లో ప్రధమ, ద్వితీయ సంవత్సరాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల కు సన్మానం చేసి బహుమతిలు అందచేశారు ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంభద్రం, దారా యుగంధర్, మల్లికార్జున రావు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ర్యాలీ కలెక్టరేట్ అధికారికంగా జయంతి కార్యక్రమం జిల్లా కేంద్రం సంగారెడ్డి లో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.సంగారెడ్డి పట్టణంలో వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి కార్యక్రమం లో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అతిధి గృహం నుంచి కొత్త బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా పాత బస్టాండ్ నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జై వాసవి జై జై వాసవి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య మహిళలు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు - కలెక్టరేట్ లో అధికారికంగా వాసవి మాత జయంతి...రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహించారు.తహసీల్దార్ జైరాం నాయక్, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా. వాసవి మాత జయంతి

**అధికారిక పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు..**

**వైరా బస్టాండ్ లో ప్రయాణికులు అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ. భగవద్గీత పఠనంలో గోల్డ్ మెడల్ సాధించిన మహిళలకు ఘన సన్మానం..**

వైరా నేటి శుభోదయ:.. వైరా వాసవి కళ్యాణ మండపం వైరా మండల పట్టణ ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో.ఈరోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం.. వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా వైరా ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు మరియు పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ వాసవి మాత జయంతిని అధికారక పండుగగా కార్యక్రమంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు వాసవి క్లబ్ ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైరా మండల ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ తరపున పూజా కార్యక్రమాలు అనంతరం స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ నందు అల్పాహార అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు . నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఆర్యవైశ్య పేద విద్యార్థినికి 25వేలు రూపాయలను ఇంజనీరింగ్ చదివేందుకు గాను విద్యా ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు . అనంతరం మైసూర్ దత్త పీఠం వారి నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన ఆర్యవైశ్య సోదరీమణులను శాలువాలతో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం గౌరవ అధ్యక్షులు వనమావిశ్వేశ్వరరావు , అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , సెక్రెటరీ నూకల శ్రీనివాసరావు (వాసు ), వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ కొల్లా రాంబాబు వాసవిడైమండ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు, డైమండ్ క్లబ్ సెక్రటరీవజినే పల్లి రవి , వనిత క్లబ్ సెక్రటరీ రాయల అన్నపూర్ణ , వనితా క్లబ్ కోశాధికారి మిట్టపల్లి సుధారాణికోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు నూకల ప్రసాదరావు, కటకం బిక్షమయ్య, కొణతం రాజారావు, బోనగిరి సతీష్, గజ్జల భాస్కర్, కొప్పురావూరి సత్యనారాయణ, తెల్లాకుల సందీప్, పెరుమాళ్ళ కటకం శివకృష్ణ, బోనాల సాయి నిఖిల్, కాజా కృష్ణమూర్తి, నాళ్ళ నాగేశ్వరరావు, రాయపూడి సత్యం, మిట్టపల్లి నాగేశ్వరరావు, నాళ్ళ గంగాధర్, రాయల కృష్ణారావు, గజ్జల నాగేశ్వరరావు, మిట్టపల్లి శ్రీమన్నారాయణ, రాయల ప్రసాదరావు, లగడపాటి బోసు,మహిళా భక్తులు రంగా వాసవి మిట్టపల్లి సుధ వనమాణికుమారి, రాయపూడి రజని, నాళ్ల మల్లేశ్వరి, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, రాయపూడి మాధవి, కొణతం గీత, కటకం దివ్య,రాయల రోజా, సుగ్గల మాధవి, నూకల వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు..



## ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ

**- రైతులు అప్రమత్తంగా ఉండాలి.**

**గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాల దగ్గర అత్యవసర నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలి.వేసవిలో చెరువులు, కుంటల వద్ద ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి.ఈతకు వెళ్లేటప్పుడు అప్రమత్తత అవసరం**




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పొలాల వద్ద గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాలు ఉన్న ప్రాంతాల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. రైతులు తమ పొలాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, గడ్డి వాములు మరియు పొలాల సమీపంలో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎండిన గడ్డి దగ్గర మంటలు వేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇళ్ల వద్ద వంటలు చేసి, పొయ్యిని పూర్తిగా ఆర్పకుండా పనులకు వెళ్లడం వల్ల గాలికి మళ్లీ మంటలు చెలరేగి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఎండాకాలం అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రాత్రి వేళలలో ఇళ్ల బయట లేదా మేడలపై నిద్రించే పరిస్థితులు ఉంటాయని, ఈ సమయంలో దొంగలు అవకాశాన్ని ఉపయోగించుకునే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా యువత మరియు చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ఈతకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పెద్దల పర్యవేక్షణలోనే వెళ్లాలని, లోతు తెలియని ప్రాంతాల్లో ఈతకు వెళ్లడం చాలా ప్రమాదకరమని అన్నారు. మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం పూర్తిగా నిషేధమని, చెరువులు, కుంటల వద్ద నిర్లక్ష్యంగా ప్రవర్తించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 100 లేదా 112 నంబర్లకు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించాలని సూచించారు.



## ఇది మల్లెల వేళయనీ-వేసవిలో పకృతి ఇచ్చే పరిమళాలు

ఏలూరు, నేటి శుభోదయ ::: అందమైన అమ్మాయి దరహాసాన్నీ స్వచ్ఛమైన మనసునీ మరుపురాని తీపిగుర్తుల్నీ మనసు పలికే మౌనరాగాలన్నీ తొలివలపు గిలిగింతల్నీ తలపించే సుందర సుకుమార కుసుమాలే మల్లెలు. చిరుగాలుల తాకిడికి అల్లంత దూరం నుంచి తేలి వచ్చే వాటి మధురమైన పరిమళం సోకగానే ముసలి వాళ్ళలో సైతం మది సన్నాయి గీతాన్ని ఆలపిస్తుంది. మోహనరాగాల్నిపలికిస్తుంది. మధురోహాలతో పులకిస్తుంది. వలపు వానల్ని కురిపిస్తుంది.ఇక పడుచు వారి గురించి ప్రత్యేకించి చెప్పేదేముంది. అదే,మరుమల్లెల పరిమళాల గుబాలింపులోని గొప్పతనం, అందుకే. ఇది మల్లెల వేళయనీ, మల్లెపందిర నీడలోన జాబిల్లి. అని కొందర బావ కవులు కలాల నుంచి సాహితీ సౌరభాలు కురిపించి, గాయకుల గొంతుల్లో రాగాలు పలికిస్తే, మరికొందరు కవులు.మల్లియెల్లో మల్లియెల్లో మరదల పిల్లో, మల్లికా నవ మల్లికా, మల్లెపూల మారాణి. అంటూ మల్లెల సౌందర్యాన్ని ప్రేయసికి ఆపాదించి వాటి మీదున్న ప్రేమను చాటుకున్నారు.



### - వేసవి లో పకృతి వరం

వేసవి వడగాల్పులను తెస్తుందని, ఉక్కపోత ఒంటికి చిరాకు పుట్టిస్తుందని బాధపడే వారందరి కోసం ఈ మల్లెలు వరంగా మారుతుంటాయి. మండు వేసవిలో మనసును మురిపించే సాధనాలు ఇవి. పగలంతా ఎండల్లో చెమటలతో నరకం చూసే వారు సాయంత్రం అయ్యేసరికి ఆ తెల్లని పూలను, మైమరిపించే వాటి పరిమళాలను ఆస్వాదించి స్వర్గం అంటే ఇదే కదా అనుకుంటారు. అంతటి మాయ చేసే మల్లెల గుబాలింపు మార్చి, ఏప్రిల్, మే,జూన్ నెలల్లో ఉంటాయి.

### - మల్లెల అమ్మకాల జోరు

ఈ మల్లెల సాగుకు, అమ్మకాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కడియం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాలు ప్రసిద్ధి. కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్ ద్వారా ప్రతి ఏటా ఈ మల్లెల అమ్మకాలు భారీ గానే ఉంటాయి. ఎందరికో ఉపాధినిస్తాయి. ఈ మార్కెట్ ద్వారా తెలుగు రాష్ట్రాలకు ఆర్డర్ పై మల్లెలను ఎగుమతి చేస్తుంటారు. పెళ్లిళ్ల సీజన్లో వీటిదే అగ్రస్థానం.జడలో ఓ మూరెడు మల్లెపూలు పెట్టుకుని మహిళలు చేసే సందడి అంతా ఇంతా కాదు. మొదట రాత్రికైతే మొత్తం ఈ మల్లెపూలు తోనే పడక గది అలంకరణ సాగుతుంది. ఇక బస్ స్టాపుల వద్ద ప్రయాణికులకు, వాహనదారులకు మల్లె పూల దండలు అమ్మడానికి పోటీ పడుతుంటారు. పూలకు ప్రసిద్ధి చెందిన కడియం మండలంలోని కడియపులంక నుంచి వేమగిరి జాతీయ రహదారికి ఇరువైపున ఈ పూలమ్మకాలు జోరుగా సాగుతాయి. వేసవి సెలవులకు చిన్నారులు ఈ మల్లెలు విక్రయిస్తూ డబ్బులు సంపాదన ఎలా ఉంటుందో అలవాటు చేసుకుంటారు.ప్రాథమిక బడిలో చదువుకునే ఈ బుడతలు పూల అమ్మకాలలో బేరసారాలు సాగించే తీరు ముచ్చట గొలుపిస్తుంది.

### - మల్లెల రకాలు చాలా ఉన్నాయి

మల్లెల్లో సుమారు 40 రకాలు ఉంటాయి. అయితే మన రాష్ట్రంలో అధికంగా పందిరి మల్లె, తుప్పమల్లె, జాజిమల్లి, కాగడా మల్లి, నిత్యమల్లి వంటి వాటిని విరివిగా సాగు చేస్తుంటారు. ఎంత పరిమళ భరితమైన మల్లెలకైన జీవితకాలం కొద్ది గంటలు కావడంతో రైతులకు ఒక్కొక్క సారి సేదపరిమళాలే మిగులుతాయి. మనసును మరులుగొలుపే మల్లెలు కొందరికి ఆనందాన్ని మరికొందరికి ఆహ్లాదాన్ని కలిగించినా మొగ్గను మల్లిగా చేసే రైతులకు మాత్రం కొన్ని సందర్భాల్లో తీవ్ర నష్టాలు తెచ్చిపెడుతుంటాయి. కొద్దిసేపు గుపాలించి వాడిపోయే మల్లెలు కొన్ని సమయాల్లో సిరులపంట కురిపిస్తాయనే ఆశతో రైతులు వీటిని సాగు చేస్తుంటారు.ఒక్కోసారి కేజి రెండు నుంచి మూడు వేల రూపాయలు పలికే మల్లెలు ఒక్కసారిగా వందకు దిగువకు తగ్గిపోయి కోతకూలి రాని పరిస్థితి వస్తుంది. ఇంత భారీ వ్యత్యాసం ఏ పువ్వులకు ఉండదని చెప్పవచ్చు.



## స్వీయ కథా రచన పోటీల్లో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



చింతకాని, నేటి శుభోదయ ::: తెలంగాణ సాహిత్య అకాడమీ- ఖమ్మం ట్రస్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కథా కార్యశాల స్వీయ కథా రచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన ముగ్గురు విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారు. జిల్లాస్థాయిలో విద్యార్థుల్లో సృజనాత్మక కథారచనకు సంబంధించిన మెలుకువలు నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఖమ్మంలో శని, ఆదివారాల్లో నిర్వహించారు. ఈ స్వీయ కథా రచన పోటీల్లో జిల్లాలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థులు నున్నా రుషిత, మోదుగుల హాసిని, కణతాల సాయి వర్షిని ఈ కథ రచన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విజేతలు ప్రముఖ కథా రచయిత నామిని సుబ్రమణ్యం నాయుడు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, ప్రముఖ విద్యావేత్త, ఫెమా రాష్ట్ర కన్వీనర్ మువ్వ శ్రీనివాసరావు, ఐవీ రమణారావు చేతుల మీదుగా విద్యార్థులు ప్రతిభా పురస్కారం, బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వెంకటాచారికి ఘన సన్మానం




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన 'చమక్కులు ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, ఎం. వెంకటాయా పాలెం గ్రామనికి చెందిన బ్రహ్మ శ్రీ దాసరోజు వెంకట్ఆచారి కీ సంపాదకులు వైరాగ్యం ప్రభాకర్ చేతుల మీదుగా సన్మానం, ప్రశంస పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుద డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, కాంచనపల్లి గోవర్ధన రాజు , కవులు పాల్గొన్నారు.



## పైడిపల్లిలో ఆర్టీసీ కార్మికుల సంబరాలు

**-సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి**

**పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కే.ఎన్ ఆర్.,కుడా ఛైర్మన్, ఇనగాల**




వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 26 నేటి శుభోదయ:ఆర్టీసీ కార్మికులకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం యొక్క లక్ష్యమని అందుకు నిదర్శనమని వరంగల్ కూడా చైర్మన్,హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.హసన్‌పర్తి మండలం పైడిపల్లిలో ఆదివారం ఆర్టీసీ కార్మికులు సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల చిరకాల వాంఛలను తీరుస్తూ 11 శాతం ఫిట్‌మెంట్ (పిఆర్సి) ప్రకటించడం మరియు విలీన ప్రక్రియపై సానుకూల నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మరియు హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని నిర్లక్ష్యం చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కష్టాలను స్వయంగా విని సమస్యలను పరిష్కరించిందని కొనియాడారు.11% పీఆర్సీ ఇవ్వడంతో పాటు, యూనియన్ ఎన్నికలకు అనుమతినివ్వడం ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల కుటుంబాల్లో ఈ నిర్ణయం కొండంత ధైర్యాన్ని నింపిందని పేర్కొన్నారు.సంబరాల అనంతరం నేతలు స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, ప్రయాణికులతో ముచ్చటించారు. ఉచిత బస్సు సౌకర్యం (మహాలక్ష్మి పథకం), ఆర్టీసీ బలోపేతంపై ప్రజల సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,ఆర్టీసీ కార్మికులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడాలపై దృష్టి సారించాలి

**క్రీడాలో గెలుపు ఓటమి సహజం:బిజెపి యువ నాయకుడు కమ్మరి ప్రకాష్ చారి.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 26(నేటి శుభోదయ) :యువత చదువుతోపాటు క్రీడాలపై దృష్టి సారిస్తే దేశవళి క్రీడల్లో ఆడేందుకు ఆస్కారం ఉంటుందని బిజెపి యువ నాయకుడు కమ్మరి ప్రకాష్ చారి తెలిపారు. ఆదివారం శంషాబాద్ మండలం నర్కూడ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 10వ సంవత్సరంను ప్రారంభించారు.ఈ సందర్భంగా కమ్మరి ప్రకాష్ చారి గత తొమ్మిది సంవత్సరాలుగా క్రీడాకారులకు ఏదో రూపంగా బహుమతి ప్రధానం చేస్తున్నానని అన్నారు.ఈ సంవత్సరం కూడా క్రీడాకారులకు తన వంతు సహాయంగా టీ షర్ట్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..యువ క్రీడాల మధ్య స్నేహభావం పెంపొందించడానికి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.దీంతో ప్రతి క్రీడాకారుడు ప్రతిభ కనబరిచిన జాతీయస్థాయిలో ఉత్తమ స్థానంలో గుర్తు సంపాదించుకోవాలని ఆయన సూచించారు.క్రీడాలో గెలుపు ఓటమిను సహజమని తెలుసుకోవాలన్నారు.

## టేకులపల్లిలో ఘనంగా బ్రహ్మంగారి 333వ ఆరాధన మహోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26, ( నేటి శుభోదయ),భక్తి భావంతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణంలో టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా... జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాలు ఆదివారం అత్యంత ఘనంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. గ్రామం అంతా పండుగ వాతావరణం లో మునిగిపోయి, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం 06 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభించారు. ఆలయ ప్రాంగణం మంగళ తోరణాలతో సుందరంగా అలంకరించబడింది. జెండా ఊరేగింపు భక్తుల మధ్య భక్తి ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి నవనీత అభిషేకాలు ఘనంగా నిర్వహించగా, అర్చకులు వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.అలంకరణలతో స్వామివారు అద్భుతంగా దర్శనమిచ్చారు. మహా నివేదన, మహా మంత్రపుష్పం, మంగళ నీరాజనం కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. అనంతరం పల్లకి సేవను ఘనంగా నిర్వహించి, గ్రామలోని పురవీధులలో స్వామివారి ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు బ్రహ్మంగారి నామస్మరణతో భక్తి పరవశంలో తేలిపోయారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు స్వీకరించారు. మధ్యాహ్నం నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవం నిర్వహించబడింది. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల కు అన్నప్రసాదం వడ్డించారు. ఈ మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో టేకులపల్లి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం భక్తి శోభతో కళకళలాడింది. ఆలయ నిర్వహకులు.. తౌడోజు భిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాస చారి, గజ్జెల రాంశేఖర్, నోముల భాస్కరా చారి, చంద్రగిరి రాధాకృష్ణ, చిలకమర్రి రామకృష్ణ, ధర్మపురి జనార్ధన చారి, అన్నారపు వెంకటేశ్వర్లు, ధర్మపురి వీర బ్రహ్మచారి,కటుకోజ్వాల సురేష్, భౌరోజు బిక్షమయ్య, కటుకోజ్వల సురేష్ , బొడ్డుపల్లి బ్రహ్మచారి, నోముల కళావతి, ఆకారపు స్వప్న , ఉరిమెల్ల యాదాచారి , వజ్రాల పరిపూర్ణ చారి, పర్వతం ఉపేంద్ర చారి, కాగితాల వెంకటరమణ, తౌడోజు మణికంత, తౌడోజు టీంకు, అనుగోజు నటరాజ్, టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు

**108 కలశాలతో అమ్మవారికి అభిషేకం**

**గోపూజ,సామూహిక వాసవి పారాయణం, కుంకుమార్చన**



గజ్వేల్, 26 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, మహిళా విభాగం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గోపూజ, సామూహిక వాసవి పారాయణం, కుంకుమార్చన, 108 కళాశాలతో అమ్మవారికి జలాభిషేకం, పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, సిద్ది బిక్షపతి , జగ్గయ్యగారి శేఖర్, గోలి సంతోష్ లు మాట్లాడుతూ అందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలు తెలిపారు. వాసవి మాత చూపిన అహింస మార్గం ధర్మరక్షణ త్యాగనిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శమని



సమాజసేవలో వైశ్యులు ముందు వరుసలో ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఉప్పల మెట్టయ్య, ఎర్రం శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు గంగిశెట్టి వెంకటేశం , కొమరవెల్లి శంకరయ్య, ఎన్ సి సంతోష్, సూర ఆంజనేయులు, భద్రయ్య, కాశీనాథ్, భాస్కర్, సిద్ది నవీన్, మల్యాల వెంకటేశం, రాజేశం, కైలాస ప్రశాంత్, ఉమేష్, కల్లూరి సత్యనారాయణ, రమేష్, సిరిపురం సత్యనారాయణ, నితీష్, గందే సంతోష్ , వాసవి క్లబ్ సభ్యులు, మహిళలు, చిన్నారులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఐ. వన్ టౌన్ శాఖ కార్యదర్శి వరద నరసింహారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- చలివేంద్రాన్ని ప్రారంభించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 60 డివిజన్ లలో కూడా కార్పొరేషన్ అధికారులు 50 డిగ్రీలు దాటితే రోడ్లమీద నీళ్లు చల్లాలి, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి కానీ వారు పట్టించుకోకపోవడం వలన ఆయా డివిజన్లో ప్రజలతో మమేకమైన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒకరైన వన్ టౌన్ కార్యదర్శి వరద నర్సింహారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన అంశం. ఈ పరిధిలో గల చలివేంద్ర ఏర్పాటు చేయడం ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ ఇంచార్జ్ బాగం హేమంతరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల యొక్క సమస్యలను నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాలని భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ15,19,22, డివిజన్ ల పరిధిలో గల ముస్తఫా నగర్, స్తంభాన్ని నగర్, అల్లిపురం, కొత్తగూడెం, మమతా రోడ్ లో ఖమ్మం వచ్చిపోయే ప్రజానీకానికి అందరు కూడా ఈ చలివేంద్రంలో ఉన్నటువంటి చల్లటి నీరును త్రాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానికులు కోరారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందువలన బాడీలో ప్రతి మానవుడు 70 శాతం వాటరు ఉండాలి కాబట్టి బయట వాటర్ కొనాలంటే ఒక బాటిల్ 20 రూపాయలు వేచించి కొనాల్సి వస్తుంది. చేతనేనంత మేరకు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలు చేస్తున్న దాని భాగంలో ఈ చలివేంద్రశీ లో స్వచ్ఛమైన నీరు మినరల్ వాటర్ ని ఏర్పాటు




చేయడం జరిగింది. వన్ టౌన్ శాఖ కమ్యూనిస్టు పార్టీ వారికి మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు. వన్ టౌన్ కార్యదర్శి వరద నర్సింహారావు మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి కొరత కారణంగా నగర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రజల సేవే తమ పార్టీ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. వేసవిలో ప్రతి ఒక్కరికీ తాగునీరు అందుబాటులో ఉండేలా సిపిఐ వన్ టౌన్ ఏరియా ప్రాంత నాయకులు చూస్తారని తెలియజేశారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.నగర ప్రజలు సిపిఐ పార్టీ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి చలివేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, యం.డి.సలామ్, యానాల సాంబశివా రెడ్డి, సిపిఐ కార్పోరేటర్ బిజి క్లైమెంట్, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు షేక్ యాకూబ్, మాడుగుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ 19 వ డివిజన్ అధ్యక్షులు, నగర కార్యదర్శులు ఒకరైన దారమళ్ళ భాస్కర్, శివరాం పాల్గొని వరద నరసింహారావుని అభినందించారు. వారితోపాటు యూత్ నాయకులు చందు, సిద్దు శ్రీను, తిప్పట్ల వెంకీ, ఉమా, కన్నెబోయిన ముత్తయ్య, తాళ్లూరి శ్రీను, సుశీల, నాగమణి, నారపోగు నాగమణి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

# పోసాన్‌పల్లిలో వైభవంగా శ్రీ బీరప్ప పండగ

## పుల్ల తిరుమల - రాయుడు దంపతులకు ఘన సన్మానం



కొమురవెల్లి 26 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్‌పల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి పండగ వేడుకలు శనివారంతో అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా పండుగ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల రాయుడు, ఆయన సతీమణి పుల్ల తిరుమలను కులస్తులు ఘనంగా సన్మానించారు. గత నెల రోజులుగా తన వ్యక్తిగత పనులను పక్కన పెట్టి, అహర్నిశలు బీరప్ప స్వామి సేవలో నిమగ్నమై పండుగను దిగ్విజయం చేసిన రాయుడు సేవలను గ్రామస్తులు కొనియాడారు. ఆయన నిబద్ధతకు గుర్తుగా గ్రామ పెద్దలు, కురుమ సంఘం ప్రతినిధులు ఈ దంపతులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. సన్మానం అనంతరం పుల్ల రాయుడు మాట్లాడుతూ "నా సొంత గ్రామమైన పోసాన్‌పల్లికి సేవ చేసే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం. గ్రామాభివృద్ధికి, కులస్తుల సంక్షేమానికి నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను" అని భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన సతీమణి పుల్ల తిరుమల మాట్లాడుతూ ఊరి కోసం, భక్తుల కోసం తన భర్త చేస్తున్న సేవలను కుల పెద్దలు గుర్తించడం సంతోషంగా ఉందని, కుల దైవం ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పోసాన్‌పల్లి కురుమ సంఘం నాయకులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను కన్నుల పండువగా మార్చారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు కథ రచనలపై శిక్షణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో శని , ఆదివారాల్లో స్థానిక డిఆర్పిసి భవనంలో విద్యార్థులకు కథా రచనలపై శిక్షణ నిర్వహించారు.ప్రముఖ కథకులు, సాహితీవేత్త నామిని సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన కథా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ట్రస్మా అధ్యక్షులు గుర్రం కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ నెల 25 వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి, ప్రముఖ కవి, విద్యావేత్త, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు ప్రారంభించారు. 25 వ తేదీన జరిగిన కార్యక్రమం మొత్తం సెషన్లో నామిని సుబ్రహ్మణ్యం నాయుడు 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు కథా కార్యాలలో సృజనాత్మకంగా తమ స్వంత శైలిలో విద్యార్థులు కథలను ఎలా వ్రాయాలి అనే దానిపై నామిని సుబ్రహ్మణ్యం నాయుడు విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యశాల ఉదయం గం!! 9:30 ని!! ల నుండి సా !! 4:30 ని!! ల వరకు కొనసాగింది..2 వ రోజు ఆదివారం విద్యార్థులకు వివిధ అంశాలపై కథా రచనల పోటీలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ రచనలు చేసిన విద్యార్థులకు అతిథులు బహుమతులు, ప్రశంసా పత్రాలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ డాక్టర్ నామోజు బాలాచారి, ప్రొఫెసర్ ప్రార్థ సారధి, ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ ఐ.వి. రమణారావు , జాషువా సాహిత్య వేదిక సెక్రటరీ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా ట్రస్మా కోశాధికారి నాసరయ్య , ఖమ్మం డివిజన్ ట్రస్మా అధ్యక్షులు జాఫర్ మతీన్ , డివిజన్ సెక్రటరీ డాక్టర్ కె. సూరిబాబు , డివిజన్ కోశాధికారి మోహన్ రెడ్డి , ఖమ్మం డివిజన్ ట్రస్మా గౌరవ అధ్యక్షులు టి.వి. అప్పారావు , స్టేట్ అసోసియేటివ్ ప్రెసిడెంట్ కొండపల్లి శశిధర్ రెడ్డి, ప్రైవేట్ జూనియర్ కాలేజ్ సంఘం బాధ్యులు వీరారెడ్డి , చల్లా శేషగిరి , వివిధ పాఠశాలల కరెస్పాండెంట్ లు రవి మారుత్, శివ కృష్ణ, బి. సూర్య నారాయణ, డాక్టర్ చక్రధర్, జావేద్, చంద్రశేఖర్ రావు, సి. హెచ్.కార్తీక్, నానాజి, సదన్ లాల్, నవీన్, శ్రీనివాస్, రమేష్, ప్రదీప్, ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నడుస్తుంది ప్రజాస్వామ్యమా లేక రెడ్లరాజ్యమా

## బిసి ఎస్సి ఎస్టి జేఏసీ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గంట్లవెల్లి రాకేష్



రంగారెడ్డి,ఏప్రిల్ 26(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామంలో రూలింగ్ (కాంగ్రెస్) పార్టీ సర్పంచ్ బందేయ్య పై ఆ గ్రామ రెడ్లు జాతర ముసుగులో దాడి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.ఇది యావత్ తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ 90శాతం ప్రజలు సిగ్గుపడాల్సిన సందర్భం నిత్యం బీసీ ఎస్సీ ఎస్టీలపై రాష్ట్రంలో ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి.దాడి చేసినవాడే మళ్ళీ పరామర్శించడం ఇది నిజంగా సిగ్గుచేటు! బాధితుడైన సర్పంచ్ బందయ్యను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించడంతోపాటు దాడి చేసిన రెడ్ల పై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గంట్లవెల్లి రాకేష్ హెచ్చరించారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామంలో రూలింగ్ (కాంగ్రెస్) పార్టీ సర్పంచ్ బందేయ్య పై ఆ గ్రామ రెడ్లు జాతర ముసుగులో దాడి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..లేదంటే రానున్న రోజుల్లో బీసీ ఎస్సీ ఎస్టీలు అందరు ఏకమై నీకు ఓట్లతో బుద్ధి చెప్తారని మర్చిపోవద్దు అని హెచ్చరించారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : భాగం

**- సిపిఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎండలు మండుతున్న సమయంలో సిపిఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరు అందించడం అభినందనీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. గడిచిన వారం రోజులుగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయని ప్రజలు అల్లాడుతున్నారన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు వరదా నర్సింహారావు ఆధ్వర్యంలో ఖమ్మం వన్టేన్ పరిధిలోని -అల్లిపురం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య - అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి కొరత తీర్చేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వమే చలివేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని హేమంతరావు సూచించారు. సేవాభావంతో సిపిఐ వన్టేన్ నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దప్పిక తీర్చడం స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న కాలంలో మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజాసేవలో ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. - అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సిపిఐ నేతలు



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, బిజి క్లైమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ. యానాలి సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు, సిపిఐ నాయకులు మాడుగుల నాగేశ్వరరావు, యాకూబ్, చందు, సిద్ది శ్రీను, వెంకీ, ఉమా, ముత్తయ్య, తాళ్లూరి శ్రీను, సుశీల, నాగమణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదీపూర్ లో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ఠా మహోత్సవం



గజ్వేల్, 26 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు బోయిని సత్యం, ఉపాధ్యక్షుడు మంద యాదగిరి లు మాట్లాడుతూ గత రెండు రోజుల విగ్రహ పున ప్రతిష్టా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా గణపతి పూజ, పుణ్యవచనం, వస్తుదోష, ఆవాహన, యాగశాల ప్రవేశం , యజ్ఞయాగాలు, అమ్మ వారి విగ్రహానికి, నవగ్రహ విగ్రహాలకు శనివారం రోజున జలదివాసం, శయాదీవాసం, కార్యక్రమంలో నిర్వహించామని, అలాగే ఆదివారం రోజున ఉదయం విగ్రహ ప్రతిష్టా మహోత్సవం కన్నుల పండుగగా జరిగింద తెలిపారు. అమ్మవారి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి, పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు. అంతా మంచి జరిగితే మళ్ళీ వచ్చే ఏడాది అమ్మవారికి మళ్ళీ పండగ జరుపుతామని అన్నారు. ఈ ఉత్సవాలకు వస్తు రూపేణా, ధన రూపేణా సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోయిని చంద్ర శేఖర్, భీమ వెంకటేష్, బోయిని రాములు, ముదిరాజ్ సంఘ నాయకులు, అహ్మదీపూర్ గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై సీఎం తీరుకు ప్రయాణికులు నిరసన

**సీఎం కాన్వాయ్ కోసం గంటల తరబడి**

**ట్రాఫిక్ జామ్ తీరును ఖండిస్తూ కార్ల హారన్ మోగిస్తూ నిరసన.**



రాజేంద్రనగర్, ఏప్రిల్26 (నేటి శుభోదయ) :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచు నార్సింగి, గచ్చిబౌలి, జనవాడ తదితర ప్రాంతాలలోని కన్వెన్షన్ సెంటర్లకు జరుగుతున్న వివాహాది శుభకార్యాలకు,ఇతర చిన్నపాటి కార్యక్రమాలకు కూడా రహదారి గుండా వస్తుండడంతో గంటల తరబడి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నిలిచిపోతుంది.అత్యవసర పనులలో బయటకు వెళ్లే వారి పరిస్థితి ప్రతినిత్యం దయనీయంగా మారిందని ప్రయాణికులు మండిపడుతున్నారు.ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధి నిత్యం ఈ ప్రాంతంలో ప్రయాణిస్తున్నాడంతో ప్రతిరోజు పోలీసులకు ఈ ప్రాంతంలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.అయినా ఇవన్నీ పట్టించుకోకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇదే ప్రాంతంలో పర్యటిస్తున్నాడంపై ప్రజలు సీఎం తీరుపై మండిపడుతున్నారు.ఈ క్రమంలోనే ఆదివారం ఔటర్ రింగ్ రోడ్డు పుప్పాలగూడ టోల్గేట్ సమీపంలో గంటకు పైగా సీఎం వస్తున్నారంటూ పోలీసులు రహదారిని దిగ్బంధం చేశారు.దీంతో వాహనదారులు తీవ్ర స్థాయిలో సీఎం తీరుపై ధ్వజమెత్తారు.ఇదేంటి అని పోలీసులను ప్రశ్నిస్తే..ఎక్కువ మాట్లాడితే లోపల వేస్తామంటూ స్థానిక పోలీసులు ప్రయాణికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో పుప్పాలగూడ ఔటర్ సర్వీస్ రోడ్డు వద్ద వాహనదారులు కార్ల సైరాన్లతో నిరసన వ్యక్తం చేశారు.సీఎం రాకపోకలపై ఔటర్ రింగ్ రోడ్డు పుప్పాలగూడలో ప్రయాణికులు ఘోరమైన నిరసన వ్యక్తం చేస్తూ సీఎం తీరుపై తీవ్రంగా వ్యతిరేక నినాదాలు చేపట్టారు.గంట కు పైగా రహదారుపై వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు రహదారిపై వాహనాలు నిలిపివేయడంతో వాహనదారులు సీఎంపై శాపనార్థాలు కురిపించారు.

# బోనకల్ స్టడీ సర్కిల్లో "మే డే" విశిష్టతపై పాఠం





బోనకల్, ఏప్రిల్ 26:బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు "మే డే" ప్రాముఖ్యతపై వివరణాత్మకంగా పాఠం బోధించారు. 1848లో కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టోలో "ప్రతి సమాజ చరిత్ర వర్గ పోరాటాల చరిత్ర" అని, "ప్రపంచ కార్మికుల్లారా ఏకమై పోరాడండి" అనే సందేశం కార్మికులకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు.కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని, ఆ పోరాటాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న వివక్షను నిరసిస్తూ కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని తృణప్రాయంగా త్యజించి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)జలదృశ్యం వేదికగా 2001 ఏప్రిల్ 27వతేదీన స్థాపించారని ఆయన తెలిపారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం,రజతోత్సవాల ముగింపు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.మహానేత కేసీఆర్ అహింసా మార్గాన ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక అన్ని రంగాలలో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దారని కొనియాడారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా కేసీఆర్ సుపరిపాలన అందించారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఉన్నత విద్యను అన్ని వర్గాల వారికి మరింత చేరువ చేస్తూ పెద్ద సంఖ్యలో గురుకులాలు ప్రారంభించారని,విదేశాలకు వెళ్లి చదువాలనుకునే యువతకు 20 లక్షల చొప్పున ఉచిత సాయమందించారని ఆయన తెలిపారు.అలాగే,ప్రతి జిల్లాలో వైద్య, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశారని,వరంగల్, హైదరాబాద్ లోని కొత్తపేట,అల్వాల్,ఎర్రగడ్డ, గచ్చిబౌలిలలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణానికి నిధులు విడుదల చేశారని,కాళోజీ నారాయణరావు హెల్త్,కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలను నెలకొల్పారని ఎంపీ వద్దిరాజు వివరించారు.రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి పంట పెట్టుబడి సాయంగా రైతుకు ప్రతి ఏటా 10వేలు అందించడమే కాక, భూమి శిస్తు,నీటి తీరువా పన్ను ఎత్తేసిన మహనీయులు కేసీఆర్ అని ఆయన ప్రస్తుతించారు.మిషన్ కాకతీయ పథకాన్ని తెచ్చి 50వేల చెరువులు,కుంటలను బాగు చేశారని, కాళేశ్వరం బహుళ దశ సాగునీటి ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర పొగిడారు.కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1,00,116 రూపాయల చొప్పున ఉచిత సహాయం చేసి బాల్య వివాహాలను అరికట్టడం జరిగిందన్నారు.రాష్ట్రమంతటా పెద్ద సంఖ్యలో కెమెరాలు,షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలపై అత్యాచారాలు, వేధింపులను నిలువరించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు."కేసీఆర్ కిట్","అమ్మ ఒడి" కార్యక్రమాలకు రూపకల్పన చేసి మాతా శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహ రచన, ప్రణాళికలు,దీక్షాదక్షతలతో రాష్ట్రం ప్రగతిపథాన పరుగులు పెట్టిందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.జీఎస్డీపీ రూ. 5,05,849 నుంచి 2023 నాటికి 15,10,000 రూపాయలకు,తలసరి ఆదాయం రూ. 1,24,104 నుంచి 2023 నాటికి 3,56,000 రూపాయలకు చేరిందని ఆయన పేర్కొన్నారు.పంటల సాగు విస్తీర్ణం 129 లక్షల ఎకరాల నుంచి 2023 సంవత్సరానికి 233 లక్షల ఎకరాలకు పెరిగిందని,ఐటీ ఉత్పత్తులు 2013-14లో కేవలం రూ.57,000 కోట్లు అయితే,2023 నాటికి 2,70,000 కోట్ల రూపాయలకు చేరుకున్నాయని,ఫార్మా ఎగుమతులు 2019-20లో 34,800 కోట్ల రూపాయలు కాగా,2023 నాటికి రూ.37,000 కోట్లకు పెరిగాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.అదేవిధంగా, కేసీఆర్ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ పేరిట సచివాలయాన్ని అద్భుతంగా కట్టించి,ఆయన 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని నగరం నడిబొడ్డున నెలకొల్పారని వివరించారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా 23 జిల్లాలు ఏర్పాటు చేసి అధునాతన కలెక్టరేట్స్ నిర్మించారన్నారు.రాష్ట్రానికి కేసీఆర్ పాలనయే శ్రీరామరక్ష అని అనే భావన అన్ని వర్గాల ప్రజలలో రోజురోజుకు మరింత బలపడుతుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా ఆయన ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.

## ప్రభుత్వం పై నమ్మకం ఉంచి మద్దతు ధర కోసం

**ఆశపడి ఆరబెట్టి నష్టపోతున్న ధాన్యం రైతులు**

**– 50 రోజులు నుంచి ధాన్యం కొనుగోలు కు దాచ్చపురం రైతులు ఎదురుచూపులు**

**– కొనుగోలు కేంద్రం శాసనసభ్యులు ప్రారంభం చేసి 27 రోజులు**



వైరా, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకం ఉంచి, మద్దతు ధర కు ధాన్యం అమ్ముకోవచ్చు అనే ఆశతో గత నలభై, ఏభై రోజులు నుంచి ధాన్యం కల్లాల్లో ఆరబెట్టి రైతులు నిరాశ చెందుతున్నారని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందో లేదో స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మండలం లో పలు గ్రామాల్లో ధాన్యం రాసులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా నాయకులు బాణాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ వైరా మండలం దాచ్చాపురం లో ఇరవై ఏడు రోజులు క్రితం వైరా శాసన సభ్యులు ప్రారంభం చేసిన కొనుగోలు కేంద్రం లో ఒక గింజ ధాన్యం కొనుగోలు చేయలేదు అన్నారు, కేవలం ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉన్నాయి తప్ప కొనుగోలు మాత్రం జరగడం లేదని, ప్రజా ప్రతినిధులు వరుస గా కొబ్బరి కాయలు కొట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం వల్ల రైతులకు మేలు జరగదు , కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం తోపాటు కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు, ధాచ్చపురం లో గత నలభై ఏభై రోజులు నుంచి ధాన్యం కల్లాల్లో ఆరబెట్టి రాసులు పోసిన రైతులు కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని అన్నారు, వర్షాలు హెచ్చరికలు నేపథ్యంలో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్ల సహకారం ప్రభుత్వానికి లేకపోతే ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి వేసవి సెలవులు నేపథ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఖాళీగా ఉన్న నేపథ్యంలో అక్కడ ధాన్యం నిలవబెట్టుకునేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సూచించారు వ్యవసాయ మంత్రులు తుమ్మల వెంటనే స్పందించి ఖమ్మం జిల్లాలో ధాన్యం రైతులు పడుతున్న ఇబ్బందుల్ని పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మాగంటి తిరుమలరావు, భాస్కర్ రెడ్డి,, బాణాల వెంకట్రావమ్మ, శ్రీనివాసరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## రింగు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం కు వినతి పత్రం



బోనకల్, ఏప్రిల్ 26:శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కనకదుర్గ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వాసవి అమ్మవారి జయంతిని ప్రభుత్వం అధికారిక పండుగగా ప్రకటించేందుకు కృషి చేసినందుకు బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బోనకల్ సినిమా హాల్ సెంటర్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ట్రాఫిక్ రింగు (సర్కిల్) ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనుమోలు వెంకటేశ్వర్లు సమస్యను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణం

**–వెంకటాపురంలో సాక్షాత్తు శ్రీ విష్ణుమూర్తి స్వరూపం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి**

**–కోరిన వెంటనే కోర్కెలు తీర్చే శ్రీ లక్ష్మి నారాయనుడు**

**–సర్పంచ్ బుజ్జూరు పుష్పమ్మ అంజన్ రెడ్డి –దేవాలయం చైర్మన్ మొగిలి శెట్టి జగన్**



నేటిశుభోదయ: తలకొండపల్లి( ఏప్రిల్ 26):కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు కళ్యాణం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా సర్పంచ్ బుజ్జూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఆలయ చైర్మన్ మొగిలి శెట్టి జగన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, టాస్క్ సీఈవో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్, మరియు చైర్మన్ మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ జరిగాయి. కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు,వేద పండితులు గూడ శ్రీనివాసమూర్తి,రామేశ్వరం పంతులు మంత్రోచ్ఛరణలతో శ్రీ లక్ష్మి నారాయణస్వామి కళ్యాణం మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.



కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించిన వారు ఉప సర్పంచ్ సోప్పరి చంద్రశేఖర్ దంపతులు, చొప్పరి సంతోష్ దంపతుల చేతుల మీదగా కళ్యాణం చేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలకు కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేసిన సోప్పరి చెన్నయ్య కుమారులు తిరుపతయ్య,విట్టల్,సంతోష్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి దేవాలయం ప్రాంగణంలో బండ్లు స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రశేఖర్,దేవాలయం కమిటీ వైస్ చెర్మన్ ఢిల్లీ నిరంజన్ కమిటీ సభ్యులు తిరుమణి ఆంజనేయులు గౌడ్,రగుమారెడ్డి,బురమోని అంజయ్య,బురమోని లక్ష్మీనారాయణ,వార్డు సభ్యులు మల్లేష్,మహేష్,పావని, శివ కుమార్,శ్రీను, శంకరయ్య,అయిల్ చంద్రు,వద్దే పవన్, ఆంజనేయులు, శివ, శ్రీశైలం,మల్లేష్, గ్రామ పెద్దలు మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలలపై మరింత పర్యవేక్షణ పెరగాలి



– ప్రజారోగ్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు సిఫారసు చేస్తా – ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి – సీజనల్ వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి – సమీక్షా సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: వైద్యశాలలపై మరింత పర్యవేక్షణ పెరగాలని, ప్రజారోగ్యం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారులపై చర్యలకు సిఫారసు చేస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వైద్యశాల మొదలుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వరకు ఎక్కడా మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాన్య ప్రజలు నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి అందుబాటులో ఉన్న వనరులతోనే నాణ్యమైన చికిత్స అందించి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. వైద్యశాలల్లో రోగులకు, సహాయకులకు కావాల్సిన సదుపాయాలు సమకూర్చాలని, పారిశుధ్యం, నీటి వసతి వంటివాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను బలోపేతం చేయాలని, మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, అవసరమైన వైద్య పరికరాలు మరియు మందుల నిల్వలపై సమగ్ర నివేదికను వెంటనే తనకు అందజేయాలని అధికారులను కోరారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా జవాబుదారీతనంతో పనిచేయాలని, అప్పుడే పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆర్యవైశ్యుల సన్మానం



బోనకల్, ఏప్రిల్ 26:శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో వైభవంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం రోడ్డులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో గోపూజ, జయంతి ఉత్సవాలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆర్యవైశ్య సంఘం సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి, రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద కూడలి (రింగ్) ఏర్పాటు చేసి అందులో మహాత్మా గాంధీ, ఛత్రపతి శివాజీ విగ్రహాలు ప్రతిష్టించాలంటూ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రతిపాదనపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కూడలి ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చెదే వెంకటేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ బాబు, పాసంగులపాటి కోటేశ్వరరావు, రావినూతల సర్పంచ్ బద్రు నాయక్, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, సాయిబాబా టెంపుల్ చైర్మన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి అండదండలతో తెలంగాణలో చెలరేగుతున్న రెడ్లు ఎల్కగూడెం గ్రామ సర్పంచ్ బందయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం:ధర్మ సమాజ్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ కేశంపేట్,ఏప్రిల్ 268నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామంలో రూలింగ్ (కాంగ్రెస్) పార్టీ సర్పంచ్ బందేయ్యపై ఆ గ్రామ రెడ్లు జాతర ముసుగులో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నామన్నరు. ఇది యావత్ తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ 90శాతం ప్రజలు సిగ్గుపడాల్సిన సందర్భం నిత్యం బీసీ ఎస్సీ ఎస్టీలపై రాష్ట్రంలో ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి. బాధితుడైన సర్పంచ్ బందయ్యను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించడం కాదు దాడి చేసిన రెడ్లకు చట్టపరమైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని శిక్ష అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేశారు.

## రేవంత్ రెడ్డి అండదండలతో తెలంగాణలో

### చెలరేగుతున్న రెడ్లు ఎల్కగూడెం గ్రామ సర్పంచ్

### బందయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**:ధర్మ సమాజ్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షులు మహిపాల్ మహారాజ్**



కేశంపేట్,ఏప్రిల్ 268నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామంలో రూలింగ్ (కాంగ్రెస్) పార్టీ సర్పంచ్ బందేయ్యపై ఆ గ్రామ రెడ్లు జాతర ముసుగులో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నామన్నరు. ఇది యావత్ తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ 90శాతం ప్రజలు సిగ్గుపడాల్సిన సందర్భం నిత్యం బీసీ ఎస్సీ ఎస్టీలపై రాష్ట్రంలో ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి. బాధితుడైన సర్పంచ్ బందయ్యను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించడం కాదు దాడి చేసిన రెడ్లకు చట్టపరమైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని శిక్ష అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేశారు.

## నిజమైన స్నేహాహానికి నిదర్శనం తలకొండపల్లి 2000 -2001 టెన్త్ బ్యాచ్

**–బాల్య స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు**

**–ఆకాల మరణం చెందిన మొరముని నరసింహ కుటుంబానికి తలకొండపల్లి 2000 -2001 టెన్త్ క్లాస్ బాలమిత్రులు1లక్ష రూపాయలు అందజేత**



నేటిశుభోదయ: తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మరమోని నరసింహ,కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కొన్ని రోజుల కింద మరణించడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న బాల మిత్రులు 2000-2001 టెన్త్ క్లాస్ బాలమిత్రులు మరమోని నరసింహ,బాలమిత్రులు మాట్లాడుతూ. నరసింహ, కుటుంబానికి అండగా ఉంటామని వారి పిల్లల చదువుకి ఉన్నంత చదువులకి సహకారం అందిస్తామని తెలిపారు. నరసింహ మరణం మాకు తీరని లోటు అని చిన్నప్పుడు నుంచి ఎంతో స్నేహంగా ఉన్న మా మిత్రుడు అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి అండగా 58 మంది బాలమిత్రులు కలిసి తన కుటుంబానికి 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నరసింహ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలమిత్రులు పాల్గొనడం జరిగింది.

## పల్లెచెరువు గ్రామంలో బొడ్రాయి

### (నాభిశిల)ప్రతిష్టలో తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 26(నేటి శుభోదయ):గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే గ్రామదేవతలు పోతలింగనను ఎల్లప్పుడూ ఆరాధించడం మర్చిపోకూడదని రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని పల్లెచెరువు గ్రామంలో బొడ్రాయి(నాభిశిల)ప్రతిష్ట మహోత్సవనికి రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామదేవతల,పోత లింగన్న చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంజాల సత్తయ్య,గోషామహల్ కృష్ణ,యాంజల సురేష్,గడ్డం కృపాకర్,సునీల్,చంద్ర,చరణ్,డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్,టీ.చిన్న,రమేష్ రెడ్డి,అమర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బారిన పడకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోలి

**సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్.విజయ్ కుమార్ రెడ్డి.**



హైదరాబాద్,26 ఏప్రిల్(నేటి శుభోదయ):చాప కింద నీరులా వ్యాపిస్తున్న క్యాన్సర్ బారిన పడకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్.విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం సోమాజిగూడా లోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు,వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా బసవతారకం కాన్సర్ హాస్పిటల్ కాన్సర్ స్క్రీనింగ్ కాంప్ ను నిర్వహించింది. ఈ సందర్భంగా ఓరల్ స్క్రీనింగ్,చెస్ట్ ఎక్స్ రే,మహిళల కోసం పాప్ స్మియర్,బ్రెస్ట్ ఎగ్జామినేషన్,మామోగ్రఫీ,ఆల్ట్రాసౌండ్ (మెడ,పొట్ట,పొత్తి కడుపు) పరీక్షలు చేశారు. ఉచిత డాక్టర్ కన్సల్టెషన్స్,అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 150 మంది జర్నలిస్టులు ఈ పరీక్షలను చేయించుకున్నారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ తీసుకున్న ఈ ఇనిషియేషన్ కి ధన్యవాదాలు తెలిపారు. చాప కింద నీటిలా బయట పడుతున్న కాన్సర్ ల విషయంలోటెస్టులే కీలకమని,అడగ్గానే ఈ కాంప్ నిర్వహించిన బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్,ఇతర సిబ్బందికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్.విజయ్ కుమార్ రెడ్డి,జనరల్ సెక్రటరీ రమేష్ వరికుప్పల,వైస్ ప్రెసిడెంట్ అత్తలూరి అరుణ,కోశాధికారి రమేష్ వైట్ల,జాయింట్ సెక్రటరీ చిలుకూరి హరిప్రసాద్ ధన్యవాదాలు తెలిపాశారు. ఈసీ మెంబెర్లు రచన ముడుంబై,రాజేశ్వరి కళ్యాణం కూడా ఈ క్యాంపులో పాల్గొన్నారు.



## ఖమ్మం 43వ డివిజన్లో విజయ వంతమైన ఉచిత వైద్య శిబిరం



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగరంలోని 43వ డివిజన్లో యూత్ నాయకులు సంతోష్, దినేష్, దిలీప్ల ఆధ్వర్యంలో సాయిరాం గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో భారీ ఎత్తున ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళి ప్రసాద్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. వైద్య శిబిరంలో హెల్త్ చెకప్ చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ జంగాల సునీల్ కుమార్ ఇంత పెద్ద స్థాయిలో హెల్త్ క్యాంపు నిర్వహించి స్థానిక ప్రజలకు ఉచిత పరీక్షలు, మందులు అందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఖమ్మం నగరంలో సాయిరాం గ్యాస్ట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా హైదరాబాద్ వరకు వెళ్లకుండా పేద ప్రజలకు అన్ని విధాలుగా వైద్య సేవలు అందుబాటులో ఉంచుతున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి హెల్త్ క్యాంపులు ఖమ్మం నగరంలోని పేద ప్రజలు నివసించే అన్ని డివిజన్లలో కూడా నిర్వహించాలని వారు కోరారు. అనంతరం డాక్టర్ జంగాల సునీల్ కుమార్ ని సేవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ బుర్రి వినయ్, ఖమ్మం నగర యూత్ నాయకుడు మాటేటి కిరణ్, స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులు పిడతల రామ్మూర్తి, మోబీన్, కోడి వీరబాబు, పోలే పొంగు వెంకట్, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వరాల కీర్తన,వరాల గానార్చన ఘనంగా 12 గంటల దీర్ఘ గాన వాహిని

**– ఆద్యంతం ప్రేక్షకులకు వీనులవిందు**




ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: కాశ్మీరు లోయలో కన్యాకుమారిలో ఓ చందమామా,సిన్నీ సిన్నీ కోరికెలడగా,చిలుకా క్షేమమా,గోరింకా వలచిందీ,ప్రియతమా నను పలకరించు ప్రణయమా, ఎంత ఘాటు ప్రేమయో,నా ప్రాణమా సుస్వాగతం,యమహో నీ యమా యమా అందం ,జివ్వుమని కొండగాలి,తద్దినకా తప్పదికా వంటి మాధుర్య ప్రధాన సినీ గీతాలు,బీట్ సాంగ్స్ కలబోతగా సాగిన స్వర వల్లరి ఆద్యంతం అలరించింది. ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో “స్వరమధురిమ కల్చరల్స్” అధ్యక్షుడు ఇసనపల్లి నగేష్ సారథ్యంలో గాయని ఎస్కే కీర్తన,ఆమె సహ గాయకుల చే 12 గంటలపాటు 111 సినీ గీతాలాపన వేడుకగా జరిగింది. ఈ దీర్ఘ గానార్చన ద్వారా ఆమె ప్రపంచ రికార్డు సాధించారు. కీర్తన ఆలపించిన యుగళ గీతాలు వీనులవిందు చేశాయి. సహ గాయకులుగా యూనివర్సల్ వరల్డ్ రికార్డ్స్ తెలంగాణ సమన్వయకర్త నగేష్,గోల్డెన్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం తెలంగాణ ముఖ్య సమన్వయకర్త మాలతినాయుడు,ఖమ్మం స్వరసుధ ఉపాధ్యక్షుడు వీవీ రెడ్డి,ఖమ్మం మధు ఈవెంట్స్ మధు,పాల్వంచ బాలు స్వరాల వసంత్,పాల్వంచ మెగా ఫ్యాన్స్ ఖాశీం,ఖమ్మం స్వరమాలిక మల్లికార్జున్,ఖమ్మం సిరివెన్నెల ఫణి,స్వరాజ్ ఆర్ట్స్ కుటుంబరావు,పాటు సీనియర్ గాయకులు ఎం.నాగభూషణం, కె.వెంకటరత్నం,అల్లీ శంకర్,ముడుంబై లక్ష్మీనారాయణ,ఆకుల గణపతిరాజు,వి.లక్ష్మినారాయణ, హెచ్.రవి, టి.దేవమణి, లత,శకుంతల,సురేఖారవి,ఉత్తంకుమార్ తదితరులు పాడిన ద్విగళ గీతాలు ఆకట్టుకున్నాయి.

### రికార్డ్ హోల్డర్ల సరసన కీర్తన




భక్త రామదాసు కళాక్షేత్రం రికార్డుల వేదికగా మారిందనడంలో అతిశేయోక్తి కాదు. ఈ వేదిక నుంచి 32 గంటల నిర్విరామ సుదీర్ఘ గానాలాపన చేసిన గాయని వంజా మాలతినాయుడు ఏకంగా 3 ప్రపంచ రికార్డులు సాధించారు. తర్వాత గుంటూరుకు చెందిన గాయని నాగశ్రీ దీర్ఘ గానాలాపన చేసి రికార్డు నమోదు చేశారు. పిమ్మట భక్తి గీతాల ప్రక్రియలో గాయకుడు నాగసాయి దీర్ఘ గానార్చన చేసి రికార్డ్ నెలకొల్పారు. అదేవిధంగా అశ్వాపురానికి చెందిన తాళ్లూరు దేవమణి దీర్ఘ గానాలాపన చేసి రికార్డు సాధించగా అనంతరం కొత్తగూడెంకు చెందిన గాయని లక్ష్మీ ప్రసన్న దీర్ఘ గానాలాపన చేసి రికార్డ్ సొంతం చేసుకున్నారు. తాజాగా కీర్తన దీర్ఘ గానవల్లరి ద్వారా రికార్డ్ హోల్డర్ల సరసన చేరారు. వీరిలో మాలతీనాయుడు మాత్రమే ‘సుదీర్ఘ’ గానాలాపన చేయగా మిగిలిన గాయకులు ‘దీర్ఘ’ గాన ప్రదర్శన చేయడం జరిగింది. వీరి నుంచి భవిష్యత్ లో సుదీర్ఘ సంగీత యాత్రలు ఆశించవచ్చు.

## అభినందనలు తెలిపిన యూనియన్ నేత రమేష్




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యవేక్షణలో ఆర్టీసీ జేఏసీల మధ్య జరిగినటువంటి ఆర్టిసి కార్మికుల యొక్క డిమాండ్స్ ల చర్చల సారాంశాన్ని యూనియన్ నేత రమేష్ తెలిపారు. కార్మికుల కోరుకున్నటువంటి తెలంగాణ ఆర్టీసిని ప్రభుత్వంలో వీలైనం చేయుటకు అంగీకరించారు . మంత్రులు, ఆర్ టి సి ఉన్నతిఅధికారులు ,కార్మికుల గుర్తింపు పొందిన యూనియన్ల ప్రతినిధులయొక్క ఆధ్వర్యంలో సబ్ కమిటీ వేసి ఆర్ టి సి వీలిన ప్రక్రియను కొనసాగించడం జరుగుతుంది. గత ప్రభుత్వం యూనియన్లపై నిషేధం విధించడం జరిగింది. మరల యూనియన్లకు ఆర్టీసీలో అనుమతి ఇవ్వడం జరిగింది. త్వరలో ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించుటకు ప్రభుత్వ పెద్దలతో అంగీకారం జరిగింది. అలాగే 01.04.2021 పిఆర్ సి నీ 11 శాతం ఇచ్చుటకు అంగీకారం జరిగింది. ఇది యొక్క ఐదు సంవత్సరాల యొక్క పిఆర్సి ఏరియాస్ ను ఆర్ టి సి కార్మికుడు రిటైర్డ్ అవుతున్న సందర్భంలో వారి కి చెల్లించడం జరుగుతుంది. బెడ్ విన్నెర్స్ స్కీం క్రింద తీసుకున్నటువంటి ఉద్యోగుల పిల్లలను తాత్కాలిక పద్ధతిని కాకుండా వారు ఏ రోజైతే జాయిన్ అవుతున్నారో ఆ రోజు నుంచి రెగ్యులర్ ప్రతిపాదికన తీసుకోవడం జరుగుతుంది. అలాగే గ్రేటర్ హైదరాబాద్ నందు ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్న తరుణంలో కార్మికులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నటువంటి సందర్భంలో వారిని ఇతర రీజియన్లకు బదిలీ చేసే అంశమును నిలుపుదల చేసి వారు ఏ డిపోలో పనిచేస్తున్నారో వారు అక్కడే ఉండేటట్టుగా అంగీకారం కుదిరింది. అలాగే కార్మికుల యొక్క స్థితిగతులపై ఆర్టీసీ ఉన్నత అధికారుల ద్వారా పరిష్కరించుటకు అంగీకరించారు. జేఏసీ తలపెట్టినటువంటి 32 డిమాండ్స్ ని కూడా విడతలవారీగా నెరవేర్చుటకు ఆర్ టి సి ఎం డి తో చర్చించి పరిష్కారం చూపుటకు అంగీకరించారు అని ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ తెలిపారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
సోమవారం - 27 - ఏప్రిల్ - 2026

## షేక్ ఇస్మాయిల్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన హాజీ బాబా

**మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా తమ్ముడు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు శంషాబాద్ ఎయిర్పోర్ట్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ షేక్ ఇస్మాయిల్ 31 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా మరియు షేక్ ఇస్మాయిల్ మిత్రులు షేక్ ముబిన్. షేక్ అబ్దుల్లా. సయ్యద్ సోహెల్ అలీ. మహమ్మద్ రిజ్వాన్. మహమ్మద్ సల్మాన్ ఖాన్. షేక్ అబ్దుల్ రెహమాన్. షేక్ అబ్దుల్ రహీం. మమ్మద్ జిబ్రాన్. సయ్యద్ నేమత్ అలీ. అబ్దుల్లా మా కారం. మహమ్మద్ ఫరాన్. తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి సబితమ్మ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు మరియు భవనముల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సబితమ్మ కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మీ దంపతులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో మీ కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఉండాలని మీరు మరిన్ని పదవులు అధిరోహించాలని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ తరపున కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ తరపున కోరుకుంటున్నామన్నారు

## వివిధ శుభకార్యాలలో పాల్గొని

**నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఇటమోని యాదయ్య ముదిరాజ్ కూతురి వివాహానికి మరియు మహేశ్వరం గ్రామపంచాయతీ కారోబార్ గోల్కొండ శంకర్ కుమారుడు వివాహానికి మరియు దానప్ప మోహన్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామం 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## తెలంగాణ రాష్ట్ర సేన (తెరాస ) ఆవిర్భావ సభ దిగ్విజయం

**– కార్యకర్తలకు, నాయకులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి కృతజ్ఞతలు**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాజకీయ యవనికపై నూతన శకాన్ని ఆరంభిస్తూ, మేడ్చల్ వేదికగా జరిగిన 'తెలంగాణ రాష్ట్ర సేన' (తెరాస ) ఆవిర్భావ సభ అద్భుత విజయం సాధించడం పట్ల పార్టీ రంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర సేన జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటన సారాంశం "తెలంగాణ రాష్ట్ర సేన పిలుపునందుకొని రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి భారీ ఎత్తున తరలివచ్చిన నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ ముఖ్యులకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీ ఉత్సాహం, క్రమశిక్షణే ఈ సభను ఒక చారిత్రాత్మక విజయంగా నిలబెట్టాయి.""పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన' (తెరాస ) అని పేరు పెట్టడం ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉన్న ఒక వెలితి తొలిగిపోయింది. ఈ పేరుతో తెలంగాణ ప్రజలకు వారి ప్రాంతీయ రాజకీయ పార్టీతో ఉన్న 'పేగు బంధం' మళ్ళీ బలపడింది. ప్రజల ఆకాంక్షలను గుర్తించి, ఈ పేరును ఖరారు చేసిన కవితక్క నిర్ణయం అత్యంత అభినందనీయం.""పాంచజన్యం' – రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం "సభ వేదికగా కవితక్క ప్రకటించిన 'పాంచజన్యం' (విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం మరియు వ్యవసాయం/అభివృద్ధి) పథకాలు రాష్ట్ర భవిష్యత్తుకు భరోసానిచ్చాయి. ఈ ఐదు సూత్రాల ద్వారా సామాన్యుడి కష్టాలను తీర్చి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారన్న నమ్మకం ప్రజల్లో కలిగింది."?ఉద్యమకారుల ఆత్మగౌరవానికి అండగా "తెలంగాణ ఉద్యమకారుల ఉనికిని ప్రశ్నార్థకం చేయాలని చూస్తున్న శక్తుల కుట్రలను ఛేదించి, వారికి సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని కవితక్క ఇచ్చిన హామీ ఉద్యమకారుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఉద్యమకారుల ఆత్మగౌరవ జెండాను ఎగరేయడమే టీఆర్ఎస్ లక్ష్యం.""ఆవిర్భావ సభలో కవితక్క ప్రసంగం కేవలం రాజకీయ ఉపన్యాసంలా కాకుండా, ప్రతి ఒక్కరి గుండెను తాకింది. రాష్ట్ర ప్రజల సాధకబాధకాలను వివరిస్తూ, భవిష్యత్తుపై ఆమె చూపిన స్పష్టమైన విజన్ పట్ల తెలంగాణ సమాజం మొత్తం అభినందనలు కురిపిస్తోంది."తెలంగాణ ప్రజల మనుస్సులను గెలిచింది?రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి, కవితక్క నాయకత్వంలో తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని కప్పాటి పాండురంగా రెడ్డి స్పష్టం చేశారు.(కప్పాటి పాండురంగా రెడ్డి) తెలంగాణ రాష్ట్ర సేన ( టిఆర్ఎస్),రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. రైతు అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 26:ఇబ్రహీంపట్నం, మంచాల మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం రైతు అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అన్న సంకల్పంతో ప్రారంభమైన ఈ కొనుగోలు కేంద్రం రైతులకు పెద్ద ఊరటనివ్వనుంది.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రైతులు దళారుల మోసాలకు గురికాకుండా, ప్రభుత్వ మద్దతుతో నేరుగా ధాన్యం విక్రయించే అవకాశం కల్పిస్తూ రైతన్నకు అండగా నిలిచారు.ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు,దండుమైలారం గ్రామం మంచాల మండలంలోని నోముల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని రైతు శ్రమకు తగిన గౌరవం దక్కేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గింజకు సరైన ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరగాలని అధికారులకు ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీ గొప్ప సైనికుడిని కోల్పోయింది

**– జావేద్ మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది**
**– జావేద్ కుటుంబం బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది – మహమ్మద్ జావేద్ సంస్మరణ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ఖమ్మం, నేటి శుభోదయ ::: దివంగత కాంగ్రెస్ నాయకుడు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ మృతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జావేద్ చిత్రపటానికి మొదటగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు నున్నా నాగేశ్వరరావు ఇతర సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహమ్మద్ జావేద్ మరణం కాంగ్రెస్ పార్టీకి, ఖమ్మం జిల్లాకు తీరని లోటు అన్నారు. జావేద్ మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఎంతో సేవ చేయగలిగే వ్యక్తిని మనం కోల్పోయామని బాధాతప్త హృదయంతో పేర్కొన్నారు. నేను ఎప్పుడు ఖమ్మం పర్యటనకు వచ్చినా, పర్యటన ముగిసే వరకు జావేద్ తనతోనే ఉండేవారని అన్నారు. కానీ దురదృష్టవశాత్తు ఆరోజు సత్తుపల్లి, అశ్వరావుపేట పర్యటనలో ఆయన లేరని ఆవేదనతో చెప్పారు. విద్యార్థి నాయకుడిగా (ఎన్ ఎస్ యుఐ), యువజన కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న వ్యక్తి మహమ్మద్ జావేద్ అని డిప్యూటీ సీఎం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విలువలను, సిద్ధాంతాలను స్పష్టంగా వివరించే గొప్ప వక్తగా జావేద్‌ను భట్టి విక్రమార్క అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక వంటి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా జావేద్‌ను నియమించేటప్పుడు ఆయన సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. ఆ బాధ్యతను ఆయన సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ?ఏఐసీసీ ప్లీనరీ సమావేశాల్లో సేవాదళ్ యూనిఫాంలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, జాతీయ స్థాయి నాయకుల దృష్టిని కూడా మహమ్మద్ జావేద్ ఆకర్షించారని గుర్తు చేశారు. ?జావేద్ మరణం పార్టీకి ఒక గొప్ప సైనికుడిని కోల్పోవడమేనని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా నివాళులర్పించారు.?జావేద్ కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, పార్టీ నిర్వహించే మేధోమథన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. అక్కడ నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రయత్నించేవారని తెలిపారు. రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్, సేవాగ్రామ్ వంటి శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని, ఒక క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.?రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, పెద్ద పదవుల్లో ఉన్నవారే పార్టీని వీడి వెళు న్న సమయంలో జావేద్ నిబద్ధతతో పార్టీలోనే కొనసాగారని గుర్తుచేశారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించి, అందరినీ ఒప్పించి మరీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా జావేద్‌కు బాధ్యతలు అప్పగించామని చెప్పారు.గత పదేళ్లుగా జిల్లాలో పార్టీకి ఎమ్మెల్యేలు లేకపోయినా, ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అధైర్యపడకుండా పోరాటాలు చేశారని భట్టి విక్రమార్క తెలిపారు. కార్యకర్తలను అరెస్ట్ చేసినా, పోలీసులు లాఠీచార్జ్ చేసినా వెరవకుండా, ఎవరికీ తలవంచకుండా పార్టీ సిద్ధాంతాల కోసం జావేద్ పనిచేశారని కొనియాడారు.ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్‌లో కమిటీలను వేసి, అధ్యక్షులను నియమించి, వారికి ఫోటోలతో కూడిన ఐడి కార్డులు ఇచ్చి పార్టీని వ్యవస్థీకృతం చేశారని ప్రశంసించారు. జావేద్ ఖమ్మంలో రూపొందించిన ఈ ఆర్గనైజేషన్ మోడల్‌ను చూసి, అప్పటి రాష్ట్ర పార్టీ ఇన్-ఛార్జ్ మాణిక్యం ఠాగూర్, ఇతర జిల్లా అధ్యక్షులు కూడా ఆశ్చర్యపోయారని అన్నారు. ?జావేద్ కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఆ కుటుంబాన్ని ఏనాడూ ఒంటరి చేయబోమని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. జావేద్ ఇద్దరు పిల్లల బాధ్యతను పార్టీ తీసుకుంటుందని చెప్పారు.



## టీఎన్జీవోస్ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్ష కార్యదర్శిలుగా గోపాల్ నాయక్, సాయి తేజ



ఇబ్రాహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 26:రంగారెడ్డి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ టీఎన్జీవోస్ రంగారెడ్డి జిల్లా అర్బన్ యూనిట్ సర్వ సభ్య సమావేశం ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. టీఎన్జీవోస్ జిల్లా అర్బన్ యూనిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టీఎన్జీవోస్ ఆడ్ హాక్ కమిటీ నాయకులు యశ్వంత్ రంగయ్య శ్రీనివాసులు మాధవ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నాయకులు మాట్లాడుతూ యూనియన్ ద్వారా తమ హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. టీఎన్జీవోస్ సంఘం ద్వారా ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాల కొనసాగిస్తుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా పూర్తి అయ్యాయని నాయకులు తెలిపారు.అర్బన్ యూనిట్ జిల్లా అధ్యక్షుడిగా గోపాల్ నాయక్ వ్యవసాయ శాఖ, కార్యదర్శిగా సాయి తేజ ట్రెజరీ, ఎం.ఏ. ఫిరోజ్ ఆడిట్ విభాగం, ఉపాధ్యక్షులుగా శ్రీపతి కుమార్ వ్యవసాయ శాఖ, రవి ఉపాధ్యక్షుడు, జి. సాయి కుమార్ ట్రెజరీ, స్వాగ్యవతి సంయుక్త కార్యదర్శి మహిళా సంక్షేమం, బిక్షపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ రెవెన్యూ, మల్లేష్ ప్రచార కార్యదర్శి గిరిజన సంక్షేమం, మాధవి ఈసీ సభ్యురాలు మహిళా – రెవెన్యూ, బాలరాజు ఈసీ సభ్యుడు మత్స్య శాఖ, శంకర్ రాథోడ్ సంయుక్త కార్యదర్శి వెల్ఫేర్ గా ఎంపికయ్యారు.పాల్గొన్న నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మే 9, 10 తేదీల్లో అరుణోదయ సాంస్కృతిక శిక్షణ తరగతులు

**– శ్రమజీవుల పోరాటాలే కళలకు మూలం : జిల్లా కార్యదర్శి వాసం బుచ్చిరాజు**



అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని కోయరంగాపు రం గ్రామంలో ఆదివారం అరుణో దయ సాంస్కృతిక సమాఖ్య మం డల కమిటీ సమావేశం ఉత్సాహం గా నిర్వహించబడింది. సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ అనుబంధ సంఘమైన ఈ సమావేశానికి జల్లి నాగమణి అధ్యక్షత వహించారు. ?వచ్చే నెల (మే) 9, 10 తేదీలలో కోయరంగాపురం గ్రామంలో అరు ణోదయ సాంస్కృతిక సమాఖ్య మండల స్థాయి శిక్షణ క్యాంపును నిర్వహించనున్నట్లు నాయకులు ఈసందర్భంగా ప్రకటించారు. ?స మావేశంలో ముఖ్య అతిథిగా పా ల్గొన్న అరుణోదయ జిల్లా కార్యద ర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడు తూ ?ఆట, పాటలు కష్టజీవుల చె మట చుక్కల నుండి, వారి పనిలో నుండే ఉద్భవించాయన్నారు. ?శ్ర మజీవుల పోరాటాలే నిజమైన క ళలకు మూలమని, ?ప్రజల సమస్య లను, వారి పోరాట స్ఫూర్తిని పాట ల ద్వారా చైతన్యపరచడమే ఈ శి క్షణ తరగతుల ప్రధాన లక్ష్యమన్నా రు. ?మే 11, 12, 13 తేదీలలో ఇల్లం దు పట్టణంలో జరగనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐ యుకేఎస్) జాతీయ మహాసభల ను జయప్రదం చేయాలని బుచ్చి రాజు పిలుపునిచ్చారు.ఈ మహాస భల ప్రచారంలో అరుణోదయ కళా రూపాలు కీలక పాత్ర పోషించాలని కార్యకర్తలకుసూచించారుఈసమావేశంలో అరుణోదయ మండల కా ర్యదర్శి కంగాల చిన్న వంగరావు, నాయకులు సరియం గౌష్, కోడె మంగరాజు, సోడెం గంగరాజు త దితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్లపోచమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తులు..

# కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు



నారాయణఖేడ్ ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం బోరంచ గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున ఉన్న ప్రసిద్ధ శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ఏడు ఆదివారాల మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

తొలి ఆదివారం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎస్సై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను పర్యవేక్షించారు.

ఆలయ పరిసరాల్లో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధించిన పోలీస్ అధికారులు ఉన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణం

**–వెంకటాపురంలో సాక్షాత్తు శ్రీ విష్ణుమూర్తి స్వరూపం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి**
**–కోరిన వెంటనే కోర్కెలు తీర్చే శ్రీ లక్ష్మి నారాయనుడు**



నేటిశుభోదయ: తలకొండపల్లి( ఏప్రిల్ 26):కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు కళ్యాణం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా సర్పంచ్ బుజ్జారి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఆలయ చైర్మన్ మొగిలి శెట్టి జగన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, టాస్క్ సీఈవో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్, మరియు చైర్మన్ మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ జరిగాయి.కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు,వేద పండితులు గూడ శ్రీనివాసమూర్తి,రామేశ్వరం పంతులు మంత్రోచ్చరణలతో శ్రీ లక్ష్మి నారాయణస్వామి కళ్యాణం మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించిన వారు ఉప సర్పంచ్ సోప్పరి చంద్రశేఖర్ దంపతులు,చొప్పరి సంతోష్ దంపతుల చేతుల మీదగా కళ్యాణం చేయడం జరిగింది.బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలకు కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేసిన సొప్పరి చెన్నయ్య కుమారులు తిరుపతయ్య,విట్టల్,సంతోష్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.సాయంత్రం బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి దేవాలయం ప్రాంగణంలో బండ్లు స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రశేఖర్,దేవాలయం కమిటీ వైస్ చెర్మన్ ఢిల్లీ నిరంజన్ కమిటీ సభ్యులు తిరుమణి ఆంజనేయులు గౌడ్,రగుమారెడ్డి,బురమోని అంజయ్య,బురమోని లక్ష్మీనారాయణ,వార్డు సభ్యులు మల్లేష్,మహేష్,పావని, శివ కుమార్,శ్రీను, శంకరయ్య,అయిల్ చంద్రు,వద్దే పవన్, ఆంజనేయులు, శివ, శ్రీశైలం,మల్లేష్, గ్రామ పెద్దలు మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి పై హత్యాయత్నం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

**హైటెక్ యుగంలో కులాల మతాల వివక్ష సరైనది కాదు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 26 : చౌదరి గూడెం మండలం ఎలుక గూడ గ్రామ సర్పంచ్ బందెయ్య పై హత్యాయత్నం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని కొత్తూరు మండలం గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా అన్నారు. ఎలుకగూడెం గ్రామంలో కుల వివక్ష కారణంగా సర్పంచును హతమార్చేందుకు ప్రయత్నం చేయడం అంటే సభ్య సమాజం తల దించుకునే ఘటన అని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని ఆ గ్రామానికి ప్రథమ పౌరుడు అయిన సర్పంచ్ పై పట్టపగలు హత్యాయత్నం జరిగిందంటే ఇది క్షమించరాన్ని నేరం అని అన్నారు. ఈదమ్మ జాతర సందర్భంగా సర్పంచ్ బందెయ్య ఏర్పాటు చేయడం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం నచ్చకపోతే ఆ కార్యక్రమానికి వెళ్లకుండా దూరంగా ఉండాలి తప్ప ఒకరిని హతమార్చి గ్రామాలలో ఆయనక వాతావరణం సృష్టించడం, మూర్ఖత్వంతో తామే ముందుండి జాతర జరిపించాలని కోరుకోవడం అప్రజా స్వామ్యం అని అన్నారు. సభ్య సమాజంలో ఇలాంటి ఘటనలు సరైనవి కావని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తి విచారణ జరిపి రామిరెడ్డి తో పాటు ఈ హత్యాయత్నం లో పాల్గొన్న వారందరిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి ఎలుక కూడా గ్రామానికి సరైన సమయంలో వెళ్లడం గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టించిన సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి ధైర్యం చెప్పడం, ఆ తరువాత బాధితుని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి గుండె ధైర్యం ఇవ్వడం ఎంత గొప్ప విషయమని ఈ విషయంలో ఎమ్మెల్యే స్పందించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేను పత్రిక ముఖంగా కోరారు..

## షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**– శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి**
**అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఆదివారం వాసవి మాత జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం, అహింసా మార్గాన్ని ప్రబోధించిన ఆర్యవైశ్య కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని, వాసవి మాత చూపిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఆయన పిలుపునిచ్చారు.నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వంద గిరిజన ప్రాంతాల్లో సి ఎస్ ఆర్ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు ప్రారంభించిన

### :ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిధి: చిట్టచివరి గిరిజన బిడ్డకు కూడా నాణ్యమైన వైద్యం అందాలన్న లక్ష్యంతో,సహారా హెల్త్ డెవలప్మెంట్ సొసైటీ (సి ఎస్ ఆర్) ఆధ్వర్యంలో చేపట్టిన “వంద గిరిజన ప్రాంత వైద్య శిబిరాల” భారీ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండాలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వైద్యం అనేది కేవలం నగరాలకే పరిమితం కాకూడదు. మారుమూల తండాల్లో నివసించే గిరిజనులకు ‘లాస్ట్ మైల్ రీచ్’ ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం అభినందనీయం. సహారా హెల్త్ డెవలప్మెంట్ సొసైటీ వారు తమ (సి ఎస్ ఆర్) నిధులతో ఈ బాధ్యతను తీసుకోవడం గొప్ప విషయం. ఒక డాక్టర్‌గా నాకు తెలుసు, సరైన సమయంలో వైద్యం అందితే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. ఈ వంద శిబిరాల ద్వారా నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ జరుగుతుందని ఆశిస్తున్నాను గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ప్రభుత్వం అందిస్తున్న సేవలకు తోడుగా, ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం వల్ల గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఈ ప్రాజెక్టు కింద మొత్తం వంద గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు.కేవలం మందులు ఇవ్వడమే కాకుండా, దీర్ఘకాలిక రోగాల గుర్తింపు, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.సుస్థిర ఆరోగ్య వ్యవస్థ ఏర్పాటులో భాగంగా ఈ శిబిరాలు కొనసాగుతాయి.ఈ కార్యక్రమంలో సహారా హెల్త్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు, మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు రాజారాం తండా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొత్తవాడలో భారత్ హై డిజి స్కూల్ ను ప్రారంభించిన

### : మంత్రి ధనసరి సీతక్క

**--మెరుగైన బోధనా పద్ధతుల వల్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 26 నేటి శుభోదయ:పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు,ఆధునిక వసతులు (డిజిటల్ క్లాస్‌రూమ్స్, ల్యాబ్స్) మరియు మెరుగైన బోధనా పద్ధతుల వల్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు,.ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ కొత్తవాడ ప్రాంతంలోని భారత్ డిజీ హై స్కూల్ ను ప్రారంభోత్సవానికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మరియు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు,అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ డాక్టర్ బండి కృష్ణ, డాక్టర్ వెంకటేశ్వర్లు పిహెచ్డి చేసి ఇలాంటి స్కూలు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, రాబోవు రోజులలో ఈ పాఠశాలలో చదివిన పిల్లలకు ఉన్నంత భవిష్యత్తు ఉంటుందని, పిల్లలకు అన్ని సదుపాయాలతో,టెక్నాలజీలతో మీ పాఠశాలలో రూపొందించారని అభినందించారు. అలాగే ఇటీవలే గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన వెంకటేశ్వర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బస్వరాజ్ కుమార్,భారత్ స్కూల్ యాజమాన్యం డాక్టర్ బండి కృష్ణ, డాక్టర్ వెంకటేశ్వర్లు మెంబెర్ ఆఫ్ పోలీస్ కంప్లైంట్ అథారిటీ, డాక్టర్,బండి శ్రీనివాస్,బండి సుమ వెలదె దివ్య, ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్,నరసింహం, కేయూ ప్రొఫెసర్ రమా,ఫణిందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### ప్రముఖ సంఘ సేవకులు బజార్ బిక్షపతి



ఇబ్రాహీంపట్నం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 26:ఇబ్రహీంపట్నం మహేశ్వరం, ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో కార్మికుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రముఖ సంఘ సేవకుడు, ఆర్టీసీ కండక్టర్ బజారు బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ కీలక భాగమని, అందులో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం అత్యంత అవసరమని బిక్షపతి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కార్మికుల్లో నమ్మకాన్ని పెంచుతుందని, వారి డిమాండ్ల సాధనకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కార్మికుల హక్కుల కోసం కృషి చేసిన ఆర్టీసీ యూనియన్ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమ్మెను శాంతియుతంగా నిర్వహించి, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో యూనియన్ నాయకుల పాత్ర ప్రశంసనీయమని అన్నారు.భవిష్యత్తులో ప్రభుత్వం, కార్మిక సంఘాలు పరస్పర సహకారంతో ముందుకు సాగి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని బిక్షపతి కోరారు.

## ఎలుకగూడెం సర్పంచ్ పై దాడి క్షమించరని నేరం, సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్

**-సర్పంచ్ పై దాడి హేయమైన చర్య, క్షమించరాని నేరం ఈ, దాడి ప్రజాస్వామ్యానికే మచ్చ , నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. -తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్**




నేటిశుభోదయ: తలకొండపల్లి చౌదరిగూడ మండలం ఎలుకగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బందెయ్యపై విచక్షణారహితంగా మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి తదితర నిందితులపై పోలీసులు కఠినమైన చర్యలు వెంటనే తీసుకోవాలి.కులం తక్కువ వాడని వివక్ష చూపుతూ గ్రామంలో ఈదమ్మ జాతర జరపకుండా మార్గమధ్యలోనే కుట్ర పూరితంగా అడ్డుకొని మారణాయుధాలతో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి అతని అనుచరులు తెగబడి దాడి చేయడం అవివేకమని అన్నారు.ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎన్నికల్లో తనకంటే తక్కువ కులం వాడు గెలిచాడని కక్షపెంచుకొని ఇలా విచక్షణ రహితంగా దాడులు జరపడం అవమానియా ఘటనగా పేర్కొంటూ.. కుల వివక్ష కోసం పాకులాడుతున్న మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకొని, వారిని తక్షణమే జైలుకు పంపాలని తలకొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ఎలుకగూడెం సర్పంచి పై హత్య కేసులో ప్రధాన నిందితుడు

**సింగపూర్ లో వ్యాపారం.. సింగపూర్ నుండి ఇటీవల గ్రామానికి వచ్చిన రాంరెడ్డి**

**సర్పంచి పై హత్యాయత్నం అనంతరం పరారైన రాంరెడ్డి రాంరెడ్డి లాప్ టాప్, పాస్పోర్టు స్వాధీనం**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 26 :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగుడా మండలం ఎలుకగూడెం గ్రామ సర్పంచి బందెయ్య పై హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరుణ, మాజీ ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డిల కుమారుడు రాంరెడ్డి. అయితే ఇతను వృత్తిరీత్యా సింగపూర్ లో వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం అందుతుంది. గ్రామ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నది రాంరెడ్డి. అడపాదప సింగపూర్ నుండి ఎలుకగూడెం గ్రామానికి రాంరెడ్డి వస్తు పోతూ ఉంటాడు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 24న అర్ధరాత్రి విమానం దిగిన రాంరెడ్డి గ్రామానికి వచ్చాడు. గ్రామంలో జరుగుతున్న ఈదమ్మ జాతర సందర్భంగా సర్పంచి బందెయ్య అన్ని ఏర్పాట్లు తానే దగ్గరుండి చూస్తున్నాడు. గ్రామ సర్పంచి కాబట్టి ఆనవాయితీ ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మరి కాసేపట్లో జాతర మొదలవుతుంది అని తెలియగానే రాంరెడ్డి, అతని అనుచరులు బొమ్మ గళ్ళ నర్సింలు, బొమ్మగల యాదయ్యలు మరి కొంతమంది సహకారంతో సర్పంచి బందేయ్యేపై కుట్రపూరితంగా దాడికి తెగబడ్డారు. బందేయ్యేపై రాంరెడ్డి అతని అనుచరులు మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ సంఘటన తెలియగానే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంఘటన స్థలానికి బయలుదేరి వెళ్లారు. గ్రామంలో జరిగిన ఈ ఘాతుకానికి సంబంధించి ఆరా తీశారు. ప్రజలతో కుటుంబ సభ్యులతో అడిగి వివరాలు తెలుసుకున్నారు. గతంలో రాంరెడ్డి సర్పంచి బందేయ్యే భార్య అలివేలును కూడా దుర్భాషలాడుతూ తిట్టిన సందర్భం ఉందని చెబుతున్నారు. నీ భర్తను హతమార్చుతం మాకు ఊర్లో ఎవరు అడ్డు చెప్పరు మీరు అడ్డు చెబుతున్నారు మా మాట వినడం లేదు అంటూ గతంలో కూడా అలివేలును రాంరెడ్డి బెదిరించిన దాఖలాలు ఉన్నాయనీ విచారణలో తెలుస్తుంది. అంతేకాకుండా గ్రామంలో గతంలో రాంరెడ్డి తల్లి మాజీ సర్పంచ్ అరుణ, అదేవిధంగా తండ్రి ప్రతాప్ రెడ్డి మాజీ ఎంపీటీసీగా గ్రామంలో అ కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. గతంలో అభివృద్ధి విషయంలో కూడా రోడ్లు తదితర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. వాటి బిల్లులకు సంబంధించిన గొడవ కూడా ప్రస్తుత సర్పంచి బంధయ్యకు వారికి మధ్య బిల్లుల విషయంలో కూడా కొన్ని మనస్పర్ధలు విభేదాలు తలెత్తినట్టు తెలుస్తుంది. ఈనెల 24వ తేదీ అర్ధరాత్రి అంతర్జాతీయ శంషాబాద్ విమానాశ్రయంలో అడుగుపెట్టిన రాంరెడ్డి మరుసటి రోజు గ్రామంలో జాతర బిజీలో మునిగిపోయిన సందర్భంగా సర్పంచ్ పై పథకం ప్రకారం హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు చౌదరి గూడా మండల పోలీసుల విచారణలో తేలింది.




### ఘటన అనంతరం పరారై...

ఘటన అనంతరం కారులో పారిపోతున్న రాంరెడ్డి అతని అనుచరులు బొమ్మగల నరసింహులు బొమ్మగల యాదయ్యలను పోలీసులు వెంబడించారు. షాద్ నగర్ వద్ద సమాచారం అందుకున్న రాంరెడ్డి కారులో నుంచి పరారవ్వగా, మరో ఇద్దరు బొమ్మగల నరసింహులు, బొమ్మగల యాదయ్య లను సంఘటన స్థలంలోని పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా అక్కడి నుండి పరారయ్యే క్రమంలో రాంరెడ్డి కారులోనే పాస్పోర్ట్, ల్యాప్ టాప్ వదిలి పరారయ్యాడు. ఇనిపదలో పోలీసులు వాటిని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. బొమ్మగల నరసింహులు, యాదయ్యలను పోలీసులు వెంటనే రిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయి.

### తక్కువ జాతి వాడని..

ఎలుకగూడెం గ్రామ సర్పంచ్ బందెయ్య గ్రామంలో రజక కులానికి చెందిన వ్యక్తి. అయితే గ్రామాల్లో చాలా కాలంగా రాజకీయంగా పాతుకుపోయిన రాంరెడ్డి కుటుంబం.. అన్నితామై గ్రామంలో రాజకీయాలు నేర్పుతుంటారు. తల్లి అరుణ మాజీ సర్పంచిగా సేవలు అందించారు. తండ్రి ప్రతాప్ రెడ్డి సైతం మాజీ ఎంపీటీసీగా సేవలు అందించారు. ప్రస్తుతం ప్రతాప్ రెడ్డి పక్షవాతంతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అయితే రాజకీయ వారి వారసుడుగా గ్రామంలో రాంరెడ్డి చక్రం తిప్పుతున్నాడు. బలహీన వర్గాలకు చెందిన తమకంటే కులంలో చిన్నవాడైన బందయ్య సర్పంచ్ కావడం రాంరెడ్డికి నచ్చలేదు. తమపై వారి రాజమహేష్ ఏమిటని పలు సందర్భాలలో బయటపడ్డారు. ఇందులో భాగంగానే కొన్ని రోజుల క్రితం సర్పంచ్ బందయ్యే భార్య అలివేలును రాంరెడ్డి బెదిరించిన దాఖలాలు ఉన్నాయని చెబుతున్నారు. మాతో పెట్టుకుంటే కచ్చితంగా చంపేస్తామని చెప్పిన రాంరెడ్డి వ్యవహారం ఇప్పుడు తాజాగా వెలుగులోకి వస్తుంది. ప్రస్తుతం ఈ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు రాంరెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ సంఘటనను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీరియస్ గా తీసుకున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే శంకర్ కూడా రజక కులానికి చెందినవారు కావడంతో రజక సంఘం నాయకులు ఎమ్మెల్యే వద్ద పలు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎలాగైనా ప్రధాన నిందితుడి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే ద్వారా కోరుతున్నారు. విషయం పెద్దదిగా కావడంతో పోలీసులు ప్రధాన నిందితుడిని పట్టుకునేందుకు తలమునకలై ఉన్నారు..

## సీఎం గారు అటెన్షన్ ప్లీజ్!

**కొత్త మార్గంలో అశ్వారావుపేట కో-ఆప్షన్ రాజకీయం?**

**నిబంధనలు బేఖాతర్ వాటాలే ప్రామాణికమా?**

**మున్సిపల్ చట్టం 2019 గాలికి!**

**రాజు మెచ్చిన వారికే పదవులా**

అశ్వారావుపేట ఏప్రిల్ 26 (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యు ల ఎంపిక ప్రక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ, కేవలం రాజకీయ వాటాల పంపిణీగా మా రిందనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. నిబంధనల ప్రకారం జర గాల్సిన ఎంపిక, నాయకుల లోపా యికారి ఒప్పందాలకు వేదికగా మారిందని, ముఖ్యంగా అధికార పార్టీలోని వివిధ వర్గాలు, తమ తమ అనుచరులకు పదవులు కట్టబెట్టే క్రమంలో మున్సిపల్ చట్టాలను తుంగలో తొక్కుతున్న ట్లు విశ్వసనీయ సమాచారం.

### అర్హత సున్నా అక్రమాలు మిన్న!

మున్సిపల్ చట్టం 2019 ప్రకారం, కో-ఆప్షన్ సభ్యునిగా ఎన్నిక కావా లంటే కనీసం ఐదేళ్ల పాటు ప్రజాప్ర తినిధిగా పనిచేసిన అనుభవం ఉండాలి లేదా గెజిటెడ్ హోదాలో పనిచేసి రిటైర్ అయిన వారై ఉం డాలి. కానీ, ప్రస్తుతం ఖరారు చేసి నట్లు విస్తృతంగా ప్రచారంలో ఉన్న నలుగురు అభ్యర్థులకు అటువంటి కనీస అర్హతలు లేవని ప్రజలు చ ర్చించుకోవడం గమనార్హం. కేవలం రాజకీయ నాయకుల అండదండ లు ఉన్నాయన్న ఏకైక కారణంతో, నిబంధనలను పక్కనపెట్టి మరీ న లుగురు పేర్లను ఖరారు చేశారనే వార్తల పట్ల సామాన్య ప్రజలు విస్మ యం వ్యక్తం చేస్తున్నారు.




### ఖరారైన కోటా - పంపిణీ అయిన వాటా!

నోటిఫికేషన్ గడువు ముగియక ముందే, అశ్వారావుపేటలో ఏయే వర్గానికి ఎన్ని పదవులో ముందే డీల్ కుదిరినట్లు సమాచారం. ?స్థాని క ఎమ్మెల్యే కోటాలో ఒకరు, పార్టీ లో కీలక నాయకుడి వాటాగా మ రొకరు. ?రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పే నేత సిఫార్సుతో ఇంకొకరు. ?చివర గా, పొత్తుల లెక్కల్లో భాగంగా ఎర్ర జెండా పార్టీకి ఒకటి. ?ఇలా నాలుగు పదవులను పంచుకున్నారని, అర్హ తగలఆశావహులనుమాత్రం నట్టే ట ముంచారనే వార్తలు పట్టణంలో చక్కర్లు కొడుతున్నాయి.ఈ పంపి ణీలో పార్టీ కోసం కష్టపడ్డ అర్హత క లిగిన కార్యకర్తలకు మొండిచేయి ఎదురవుతుందని పలువురు విమ ర్శిస్తున్నారు.

### చట్టం ఏం చెప్తోంది అధికారులు ఏం చేస్తున్నారు?

నేరారోపణ ఉన్నవారు, షీటర్లుగా ముద్రపడిన వారు పదవులకు అ నర్హులని చట్టం ఘోషిస్తున్నా, అ శ్వారావుపేటలో మాత్రం చట్టం త న పని తాను చేసుకుపోవడానికి రాజకీయ నేతలు అడ్డుపడుతున్న ట్లు కనిపిస్తోందని, మున్సిపల్ అధి కారులు సైతం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి, నిబంధనల ఉల్లంఘనను మౌనంగా ఆమోదిస్తున్నారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి.చట్ట విరు ద్ధంగా నియామకాలు జరిగితే అధి కారులే బాధ్యత వహించాల్సి ఉం టుందని విశ్లేషకులు హెచ్చరి స్తు న్నారు.

### సీఎం గారు.. అటెన్షన్ ప్లీజ్!

అశ్వారావుపేట అభివృద్ధిని కాం క్షించాల్సిన పదవులు, కేవలం రా జకీయ పునరావాస కేంద్రాలుగా మారడం దురదృష్టకరమని, ప్రజా పాలన అని చెప్పుకుంటున్న తరు ణంలో, ఇలాంటి అక్రమ ఎంపికలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే అవకాశం ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికా రులు, పార్టీ అధిష్టానం జోక్యం చే సుకుని, అక్రమ నియామకాలను అడ్డుకోవాలని, అర్హత గల నిజమై న సేవకులకు అవకాశం కల్పించే విధంగా మున్సిపల్ కోఆప్షన్ మెం బర్ల ఎంపిక ఉండాలని పట్టణ ప్రజ లు కోరుతున్నారు.

## బీజేపీకి చెందిన ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గాజుల రాహుల్ అప్పా కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



రాజేంద్రనగర్,ఏప్రిల్ 26(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ తప్ప రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రాన్ని అదో గతి చేసి దేశం ముందు నవలపాలు చేయడానికి పూనుకున్నాడని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి తెలిపారు.ఆదివారం శంషాబాద్‌కు చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గాజుల రాహుల్ అప్పా,గండిగూడకు చెందిన అడ్వకేట్ మందాది జయకృష్ణ గౌడ్,బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,శంషాబాద్ 118వ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.రాహుల్ అప్పా గతంలో బీఆర్ఎస్‌లో చురుకైన పాత్ర పోషించిన సీనియర్ కార్యకర్త.అనంతరం బీజేపీలో చేరిన ఆయన,తెలంగాణపై ఆ పార్టీ అవలంబిస్తున్న విధానాలు నచ్చక తిరిగి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం,తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోంది.రాహుల్ అప్పా వంటి నాయకులు తిరిగి పార్టీలో చేరడం ఆనందంగా ఉంది.వారి చేరికతో పార్టీ మరింత బలపడుతుంది” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తవల్లూడ డివిజన్ అధ్యక్షుడు కోణమొల్ల శ్రీనివాస్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్,కో-ఆర్డినేటర్ బుచ్చిరెడ్డి,జయసింహ,మడపతి పరమేశ్వరి నరేందర్,సలివేంద్రి వెంకట్ రెడ్డి,పెట్రోల్ సాయి గౌడ్,గుంటి చరణ్,జనార్దన్ యాదవ్,భిక్షపతి యాదవ్,బాత్కు మహేశ్,వేణు గౌడ్,బక్క శ్రీకాంత్,వై,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బోరంచ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఏడు ఆదివారాల ఉత్సవాలు




నారాయణఖేడ్ ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల బోరంచ గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున వెలసిన ప్రసిద్ధ శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ఏడు ఆదివారాల మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. మొదటి ఆదివారం సందర్భంగా అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకుడు నాగేష్ స్వామి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టువస్త్రాలతో అలంకరించి ప్రాతఃకాల పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే మారుమూల ప్రాంతాల నుంచి భక్తులు దర్శించుకునే ఈ ఆలయం విశేష ప్రాముఖ్యత కలిగిందని, శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి చేసిన మొక్కులు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని తెలిపారు.

## శంషాబాద్ లిమ్స్ లో చికిత్స పొందుతున్న సర్పంచ్ బందెయ్య

### పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 26:శంషాబాద్ లిమ్స్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎలుకగూడెం గ్రామ సర్పంచ్ బందెయ్యని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. ఆదివారం ఎమ్మెల్యే శంకర్ తదితరులు ఆసుపత్రికి తరలివెళ్లి సర్పంచ్ బందెయ్యను కలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని డ్యూటీ డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నిన్న గ్రామంలో రాంరెడ్డి తదితరులు బంధెయ్య పై హత్యాయత్నం చేసిన విషయం విధితమే. నియోజకవర్గం లో సంచలనం సృష్టించిన వ్యవహారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంఘటనను చాలా సీరియస్ గా తీసుకున్నారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు శాఖను ఆదేశించారు. ప్రస్తుతం లిమ్స్ ప్రైవేట్ హాస్పిటల్ లో సర్పంచికి ఉన్నత వైద్యం అందిస్తున్నారని ప్రాణాలకు ఎలాంటి ఢోకా లేదని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట కొత్తూరు ముడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## జన గణనలో భాగం అవుదాం

**కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**మున్సిపల్ ప్రథమ పౌరురాలి స్వీయ గణన నమోదు**

**ప్రజలు సిబ్బందికి సహకరించాలని పిలుపు..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 26:జన గణన ఆధారంగానే ప్రభుత్వాలు అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తాయని, ఇందులో ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలను తెలియజేయాలని కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలో జనాభా లెక్కల వివరాల నమోదు ప్రక్రియలో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ఆదివారం ప్రారంభం అయింది. మొదట ఎన్యూమరేటర్లు పుర ప్రథమ పౌరురాలు అయిన చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ కుటుంబ సభ్యుల వివరాల నమోదుతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రజలు సిబ్బందికి తమ పూర్తి వివరాలను అందజేసి సహకరించాలని పిలుపునిచ్చారు. ఆన్లైన్ లోను మే 10 వరకు సొంతంగా వివరాలను ముందే తెలియజేయడం వల్ల ఇంటికి వచ్చే సిబ్బందికి సమయం కలిసి వస్తుందని ఆమె సూచించారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# మోడీ సరళీకరణ విధానాలతో ముప్పు

**- రైతు వ్యతిరేక చట్టాలను తిప్పుకొట్టడంలో ఏఐకేఎస్ కీలకం**
**సహజ పోరాట యోధుడు ఏలూరి లక్ష్మీనారాయణ**
**- ఎర్రజెండా ముద్దుబిడ్డ ఏలూరి' పుస్తకావిష్కరణ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జుకృష్ణన్, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**

ఖమ్మం, నేటి శుభోదయ ::: మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు దేశానికి ముప్పుగా పరిణమించాయని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జుకృష్ణన్ పేర్కొన్నారు. ఈ విధానాల కారణంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో 10 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా



పోరాటం సాగించటంలో ఏఐకేఎస్ కీలకంగా వ్యవహరించిందని చెప్పారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తిప్పి కొట్టడంలో ఏఐకేఎస్ పోషించిన పాత్ర రైతు సంఘాల ప్రశంశలు అందుకుందని వివరించారు. మార్క్సిస్టు యోధుడు ఏలూరి లక్ష్మీనారాయణ 34వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'ఎర్రజెండా ముద్దుబిడ్డ ఏలూరి' పుస్తకావిష్కరణ సభకు విజ్జుకృష్ణన్, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావుతో కలిసి మాట్లాడారు. మోడీ పాలనలో ఆదివాసీలు, దళితులపై దాడులు అధికమయ్యాయి అని అన్నారు. మహారాష్ట్రలో రైతుల దుస్థితి గురించి చెబుతూ నాసిక్ నుంచి ముంబై వరకు సాగిన యాత్ర ఘటనలను ఉదాహరించారు.

### - 1930 నాటి పరిస్థితులు పునరావృతం

1930 నాటి పరిస్థితులు పునరావృతం అవుతున్నాయని విజ్జుకృష్ణన్ వ్యాఖ్యానించారు. 1933లో హిట్లర్ ఫాసిస్ట్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. పాసిజానికి వ్యతిరేకంగా సోవియట్ యూనియన్ నిలిచిందన్నారు. అదే సమయంలో ఏలూరి లక్ష్మీనారాయణ వంటి కమ్యూనిస్టు యోధులు ఉద్యమ అరంగేట్రం చేశారని తెలిపారు. రాయల్ సోల్జర్లా వ్యవహరించి నియంత పోకడలను తిప్పికొట్టగలిగారని చెప్పారు. ఉద్యమం లేని చోట సృష్టించటం గొప్ప విషయమని పేర్కొన్నారు. నేటి నాయకత్వం నాటి నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

### - పోరాట స్ఫూర్తిని రగిలించిన నాయకులు ఏలూరి

' మీరు ఎక్కడ కూర్చున్నారు అక్కడే కూర్చుంటే మీ కాళ్లకు ఉన్న సంకెళ్ల గురించి తెలియదు. మీరు ఎప్పుడైతే కదులుతారో అప్పుడే ఆ సంకెళ్ల గురించి తెలుస్తుంది' అలా నిరంతరం కదిలి పోరాట స్ఫూర్తిని రగిలించిన వ్యక్తి ఏలూరి లక్ష్మీనారాయణ ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు. ఏలూరి తండ్రి అనంతరామయ్య స్వాతంత్ర్య సమరయోధులు బహుశా ఆయన తండ్రే ఆయనకు స్ఫూర్తి అయి ఉండవచ్చు. ఏలూరి సతీమణి జయమ్మ



నిర్వహించిన పాత్ర చెప్పుకో దగినది. బండారు చందర్ రావు, బత్తుల భీష్మారావు వంటి వారితో కలిసి ఉద్యమాన్ని కాపాడటానికి ఏలూరి పాటుపడిన విధానం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఏలూరి లక్ష్మీనారాయణకు విప్లవ జోహార్లు తెలిపారు.

### - మోడీ ఆర్థిక విధానాలు - మతోన్మాదంతో ప్రమాదం : తమ్మినేని

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు – మతోన్మాదం దేశానికి తీవ్ర ప్రమాదం అని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. మోడీ బానిసత్వం వల్ల ప్రపంచానికి నాయకత్వం వహించే అవకాశాన్ని ఇండియా కోల్పోతుందని చెప్పారు. ప్రజల్లో ఉన్నాడా? లేదా? అనేదే కమ్యూనిస్టుకి ప్రామాణికమని, అలా ప్రజల్లో ఉండి పోరాడిన యోధుడు ఏలూరి లక్ష్మీనారాయణ అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆటుపోట్లు ఎప్పుడూ ఉంటాయని, కష్టాలు వచ్చినప్పుడు నిలబడిన వాడే నిజమైన కమ్యూనిస్టన్నారు. ఐదువేల సంవత్సరాల నాగరికత ఉన్న ఇరాన్ ను నాశనం చేయాలనే అమెరికా కుట్రను ఇరాన్ తిప్పి కొడుతోందంటే దీని వెనుక చైనా, ఎర్ర జెండా ఉండటమే కారణమన్నారు. అమెరికా దెబ్బతిన్నాక డాలర్ దెబ్బతినక తప్పదని, ప్రపంచం కమ్యూనిజం వైపు చూడటం తథ్యమన్నారు. సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించే రీతిలో మోడీ లేడని తెలిపారు. ఏలూరి లక్ష్మీనారాయణ స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. ఏలూరి సతీమణి జయమ్మ, కూతుళ్ల అరుణ, వరలక్ష్మికి తమ్మినేని సానుభూతి ప్రకటించారు.

### - ఉత్తమ కమ్యూనిస్టు లక్షణాలన్నీ ఏలూరి లో : పోతినేని

ఉత్తమ కమ్యూనిస్టు లక్షణాలన్నీ ఏలూరి లక్ష్మీనారాయణ లో ఉన్నాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఏలూరి జీవితాంతం వర్గ పోరాటాలే నిర్వహించారని, వాటిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వెళ్లిన చోటల్లా దాడులు జరుగుతున్నా ఏమాత్రం వెరవకుండా ముందుకు వెళ్లారని తెలిపారు. నిరంతరం అధ్యయనం చేసేవారన్నారు. త్యాగం, ధైర్యం ఉత్తమ కమ్యూనిస్టు లక్షణం అన్నారు. ఇంకా ఈ సభలో ' ఎర్రజెండా ముద్దుబిడ్డ ఏలూరి' పుస్తక రచయిత పి. సోమయ్య, ఏలూరి సహచరుడు రాజారావు, సీనియర్ నాయకురాలు బత్తుల హైమావతి, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ ఆనందా చారి, ఏలూరి చిన్న కూతురు వరలక్ష్మి, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ఇన్చార్జి పిట్టల రవి, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు తదితరులు మాట్లాడారు. సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, అన్నవరపు కనకయ్య, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బొంతు రాంబాబు,భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాస్ రావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ కు నివాళులర్పించిన మాజీ వైస్ ఎంపిపి రావూరి,అజ్మీరా వీరన్న



కారేపల్లి, నేటి శుభోదయ ::: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బావనాసి గణేష్ (67)అనారోగ్యంతో ఆదివారం తన నివాసంలో మృతి చెందారు.గణేష్ మృత దేహానికి మాజీ ఎంపిపి రావూరి శ్రీనివాస రావు, నాయకులు అజ్మీరా వీరన్న లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు, పుట్ట నాగేశ్వరావు, ఎర్ర నరసింహారావు, మోరి శెట్టి కిరణ్, ఓరుగంటి రంగా, సిహెచ్ వెంకటేశ్వర్లు ,సాయి , మధు, రామరావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## అమ్మవారి కటాక్షంతో గ్రామ ప్రజలకు మంచి జరగాలి

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈదులపల్లి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ నూతన ఆలయ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 26: షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ ప్రారంభోత్సవ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో నిండాలని,ప్రజలందరికీ ఆరోగ్యం,ఐశ్వర్యం,ఐక్యత కలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదులపల్లి గ్రామ సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్, మోత్కులగూడ సర్పంచ్ లావణ్య రమేష్,మోత్కులగుడ మాజీ సర్పంచ్ నరసింహులు,ఈదులపల్లి ఉపసర్పంచ్ సంధ్య శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జయరాం గౌడ్,నర్సిములు గౌడ్,వార్డు మెంబెర్స్,కుమారస్వామి,రాలబండి అనూష శ్రావణ్ గౌడ్,శ్రీధర్ గౌడ్,జి.హనుమంత్ గౌడ్,మౌనిక ప్రవీణ్,బస్వ శేఖర్ మరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## అట్టహాసంగా జీనియన్స్ సప్తరంగ్ ఏ 2026



సదాశివపేట ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిది. :జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ సదాశిపేట సప్తరంగ్ 2026 (వార్షికోత్సవ కార్యక్రమం) స్థానిక బసవ సేవా సదన్ లో అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండాపూర్ మండల విద్యాధికారి శ్రీ ఐతీ.జ దశరథ్ , మర్పల్లి మండల విద్యాధికారి శ్రీ అశోక్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దశరథ్ మాట్లాడుతూ జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ అకాడమిక్ కార్యక్రమాలను అభినందిస్తూ సదాశిపేట పట్టణంలో అత్యుత్తమమైన నాణ్యమైన విద్యను ఇస్తూ కేవలం విద్యా విషయాల కాకుండా అంశాలపై కూడా పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నందుకుఅభినందించారు మర్పల్లి మండల విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ జీనియస్ స్కూల్ యజమాన్యం చీజుజు పరీక్షలకు ఫౌండేషన్ కోర్సును ఇస్తున్నందుకు అభినందించారు పాఠశాల విద్యను అందిస్తున్నందుకు మరియు ప్రతి విద్యా సంవత్సరం రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డులు సాధించినందుకు అభినందించారు ఈ కార్యక్రమంలో అతిధులు జీనియస్ స్కూల్ అపెక్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కూడా కార్యక్రమాన్ని నిర్వహించి వారికి పట్టాలను అందించారు అలాగే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద శశికళ నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి



శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ పోల వెంకటేశం కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ప్రీతి వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## పదవిలో ఉన్నంతకాలం పుస్తె మెట్టెలు బహుకరణ

**= సర్పంచ్ దేశపాగ నరసింహ**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశ పాగ నరసింహ మాట్లాడుతూ... గ్రామంలో ఆడపడుచులకి మరియు పురుషులకు సైతం అండగా ఉంటానని తెలియజేస్తూ దేశపాగ శోభా దర్శన్ ప్రథమ పుత్రుడు చిరంజీవి రాఘవేందర్ వివాహం సందర్భంగా... పుస్తె మెట్టెలు ఇవ్వడం జరిగింది గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు అందరు సమక్షంలో అందజేయడం జరిగిందని తెలియజేశారు..

## వాసవి మాత జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భక్తులతో, ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి ఆలయంలో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కొంతసేపు



గడిపిన ఎమ్మెల్యే .. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై దాడిని ఖండించిన కొత్తూరు మండల సర్పంచుల సంఘం

**నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్**
**సర్పంచ్‌ల పై దాడి చేస్తే తాటతీస్తాం**
**కొత్తూరు సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 26: షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండల సర్పంచుల సంఘం, బందయ్య అనే సర్పంచ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం సభ్యులు ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజా ప్రతినిధులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు.సర్పంచ్ అంటే గ్రామ ప్రథమ పౌరుడని, అలాంటి వ్యక్తిపై దాడి చేయడం అమానుషమని వారు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ కుటుంబ నేపథ్యం ఉన్న వ్యక్తి ఇలాంటి చర్యలకు పాల్పడటం శోచనీయమని అన్నారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, నిందితులకు తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ దాడికి ప్రధాన కారకుడైన రాంరెడ్డిని వెంటనే అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించాలని వారు పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అతనితో పాటు సహకరించిన ఇతరులను కూడా చట్టపరంగా శిక్షించాలని కొత్తూరు మండలం లోని వివిధ గ్రామ పంచాయతీకి సంబంధించిన సర్పంచులు గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద గుప్తా మల్లాపురం సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి మక్తగూడెం సర్పంచ్ శ్రీరాములు చేగురు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీశైలం నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ పెంజర్ల శ్రీసర్పంచ్ జగన్ తదితరులు కోరారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎక్కడైనా సర్పంచులు, ఉప సర్పంచులు లేదా ఇతర ప్రజాప్రతినిధులపై దాడులు జరిగితే తాము ఐక్యంగా పోరాడుతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.సర్పంచుల సంఘం సభ్యులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, చట్టం తన పని తాను చేసుకుపోవాలని, బాధితుడికి న్యాయం జరగాలని ముక్తకంఠంతో కోరారు.

## సంగారెడ్డి సదాశివపేటలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**
**తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ర్యాలీ**
**కలెక్టరెట్ అధికారికంగా జయంతి కార్యక్రమం**



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిధి :జిల్లా కేంద్రం సంగారెడ్డి లో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.సంగారెడ్డి పట్టణంలో వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి కార్యక్రమం లో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా పాత బస్టాండ్ నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జై వాసవి జై జై వాసవి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య మహిళలు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు - కలెక్టరేట్ లో అధికారికంగా వాసవి మాత జయంతి...రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహించారు.తహసీల్దార్ జైరాం నాయక్, కలెక్టరెట్ అధికారులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వద్దిరాజు రవిచంద్ర దంపతులు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఎంపీ వద్దిరాజు తన ధర్మపత్ని విజయలక్ష్మీ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, పువ్వాడ,సబితా ఇంద్రారెడ్డి,గంటా, రాజ్యసభ సభ్యులు దీవకొండ, మాజీ ఎంపీలు బోయినపల్లి,జోగినపల్లి,బడుగుల తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, పార్టీ శాసనసభా పక్షం ఉప నేత తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి,వీ.శ్రీనివాస్ గౌడ్,చామకూర మల్లారెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్,గంటా శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావు, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్,జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు హరిహరన్ సాయి-దీక్షలకు తమ ఆశీస్సులు అందజేశారు. కరీంనగర్ శాసనసభ్యులు,మాజీ మంత్రి గంగుల కమలాకర్-రజిత దంపతుల కుమారుడు హరిహరన్ సాయి పెళ్లి డాక్టర్ పీ.వీ.ప్రదీప్ కుమార్-డాక్టర్ పట్టెమ్ విజయగౌరి దంపతుల కుమార్తె దీక్షా ఆదివారం ఘనంగా జరిగింది.హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటరులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు,జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి,సబితా ఇంద్రారెడ్డి,గంటా శ్రీనివాసరావు,రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావు,మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, జోగినపల్లి సంతోష్



కుమార్,బడుగుల లింగయ్య యాదవ్ తదితర ప్రముఖులతో కలిసి అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, ఎంపీ వద్దిరాజు కుమారుడు నిఖిల్ చంద్ర,సన్నిహితులు పుట్టా మధు,సర్ధార్ పుటం పురుషోత్తమ రావు,మరికల్ పోత సుధీర్ కుమార్ -సమంత,రౌతు కనకయ్య, ప్రొఫెసర్ వేదుళ్ల వెంకటరమణ,రమేష్ హజారీ,మంగళారపు లక్ష్మణ్,ఆకుల రజిత్,సంగని రజనీకాంత్,కొత్త లక్ష్మణ్,చల్లా హరిశంకర్,వాసాల వెంకటేశ్వర్లు,పర్వతం సతీష్,తూడి జనార్థన్,పెరిక రమేష్ తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

# ఎండ వడదెబ్బతో వ్యక్తి మృతి



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 26 నేటి శుభోదయ: తెలంగాణలో సూర్యుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతుండటంతో జనం అల్లాడిపోతున్నారు. హనుమకొండలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠంగా 44.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.వడదెబ్బ కారణంగా "ఓ వ్యక్తి వడదెబ్బతో మరణించిన ఘటన పరకాల పట్టణంలో చోటుచేసుకుంది.ఎండ తీవ్రతతో వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా పురపాలక మున్సిపల్ పట్టణంలోని 5వ వార్డు పాలిటెక్నిక్ కాలేజీ వెనుకాల శాంతినగర్ లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అదే కాలనీకి చెందిన కోకిల తిరుపతి (43) వృత్తిరీత్యా ఉప్పర పని చేసుకొని వాటి ద్వారా వచ్చిన ఆదాయంతో కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు.రోజువారి పనిలో భాగంగా శుక్రవారం ఉప్పర పనికి వెళ్లి అస్వస్థకు గురయ్యాడు.ఆరోజు రాత్రి ఇంటికి వచ్చి నిద్రపోయాడు. కుటుంబ సభ్యులు ఎంత లేపిన లేవకపోవడంతో, కుటుంబ సభ్యులు ఆందోళన చెందిది హుటాహుటిన పరకాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తిరుపతి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ తెలిపారు. మృతుని భార్య స్వప్న ,ఒక కుమార్తె ఉన్నారు.ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు రోదనలతో దుఃఖ సముద్రంలో కన్నీటి పర్యంతమయ్యారు.ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటుచేసిన

= సర్పంచ్ దేశపాగ నరసింహ



(ప్రజా గొంతుక మహేశ్వరం ఏప్రిల్ 26:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ..శనివారం ఉదయం 10 గంటలకు గ్రామంలో.. ప్రజలను ఉద్దేశించి ఎండ తీవ్రత ఎక్కువ అవ్వడం వలన రోడ్డు మార్గాన వెళ్లే ప్రతి ఒక్కరూ చలివేంద్రం వద్దకు వచ్చి మంచినీరు తాగి వెళ్లే విధంగా గ్రామస్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు గ్రామ సర్పంచ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ మరియు వార్డు సభ్యులు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది గ్రామంలో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్దలు అందరూ హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




## ముస్తాబైన గజ్వేల్ అంగడిపేట ఆంజనేయస్వామి దేవాలయం

**మరకతలింగేశ్వర సహిత శివపంచాయతన నవగ్రహ యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం. శ్రీ సీతారామ, పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం**



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 26 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన అతిపురాతన మైన అంగడిపేట ఆంజనేయస్వామి దేవాలయం, దాదాపు 200 సంవత్సరాల పూర్వం గజ్వేల్ పొలిమేరలో వెలసిన అంగడిపేట హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సహకారంతో నూతనంగా మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట మహోత్సవము నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఏప్రిల్ 27న స్థానిక కృష్ణాలయం నుండి అంగడిపేట ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ప్రతిష్ట విగ్రహ మూర్తుల ఊరేగింపు, 29,30 తారీఖున గణపతి పూజ,యాగము, మే 01 శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారామ, పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి రోజూ అన్న ప్రసాధ వితరణ నిర్వహిస్తారు. కావున ఎక్కువ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అంగడిపేట హనుమాన్ దేవాలయ అర్చకులు విఠల మురలి మోహన్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు కోరారు.



# ఆర్యవైశ్యకార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



వైరా నేటి శుభోదయ:వైరా మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్య కార్పొరేషన్, వైరా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు, వాసవి సేవా సమితి వైరా గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి రంగారావు మాట్లాడుతూ వాసవి మాతా జయంతిని రాష్ట్ర పండుగ అధికారికంగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా మంత్రులైన పొంగిలేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు ధన్యవాదాలు తెలిపారు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా లేదా మరియు మధ్య తరగతి ఆర్యవైశ్యులకు సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు అందుతాయని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు,ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వాసవి మాత జయంతిని ఈ ఏడాది ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మండల ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ పెనుగొండ ఉపేంద్రరావు, అనుమోలు భాస్కరరావు ,రాయల నాగేశ్వరరావు ,తాడికొండ రాము , మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజారావు, మొరిశెట్టి జనార్దన్, బండారు కృష్ణారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు , వైరా మండల కాంగ్రెస్, అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బోళ్ళ గంగారావు, , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, తెల్లూరి వీరయ్య ,రాయల కృష్ణారావు, దోసపాటి వెంకట శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ కొరతపై ఎంపీ వద్దిరాజు స్పందన

**– ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ – సత్వరమే సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి – రేపటికల్లో సమస్య అధిగమిస్తామని హామి**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్రంగా వేదిస్తున్న పెట్రోల్ డీజిల్ కొరతలపై బీఆర్ఎస్ ఎంపీ, పెట్రోల్, సహజ వాయు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్పందించారు. ఆయా కంపెనీల సరఫరాదారులు, ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడి పెట్రోల్ డీజిల్ కొరతలను తక్షణమే తీర్చాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం వరంగల్ జిల్లా పర్యటనలో ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రను పలువురు పెట్రోల్ బంక్ ల యజమానులు, అసోసియేషన్ ప్రతినిధులు కలిసి పెట్రోల్, డీజిల్ సరఫరాలో జరుగుతున్న జాప్యం, బంకుల్లో ఏర్పడుతున్న కొరత గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఆయన అక్కడి నుంచే ఆయిల్ కంపెనీల ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిన్నటి నుంచి ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు నిండుకోవడంతో రైతులు, చిరుద్యోగులు, వ్యాపారస్తులు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆయా కంపెనీల ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. బంకుల యజమానులు డీడీలు చెల్లించినా కూడా ఆయిల్ సరఫరా చేయకుండా జాప్యం ఎందుకు చేస్తున్నారని..? ఆయన వారిని ప్రశ్నించారు. రేట్ల హెచ్చుతగ్గులను దృష్టిలో పెట్టుకుని కంపెనీలు కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఆయిల్ కొరత ఇలాగే కొనసాగితే తెలంగాణలో సమస్యలు తీవ్రమవుతాయని ఆయన సరఫరా కంపెనీలకు వివరించారు. తక్షణమే పెట్రోల్ డీజిల్ కొరతను నివారించాలని, సరఫరా వేగవంతం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయిల్ కంపెనీల ఉన్నతాధికారులు.. సోమవారానికల్లా సమస్య ను అధిగామిస్తామని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. ఎంపీ రవిచంద్ర కు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్పీసీఎల్ కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# హిందువులంతా సంఘటితం కావాలి

**తలకొండపల్లి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం**

**-సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్**

**- కటికెల శేఖర్ యాదవ్ ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ డా:భమిడి పాటి రవివర్మ..**

**-ముఖ్య వక్త వాసుదే శ్రీధర్, పాలమూరు విభాగ్ సహ బాధిక్ ప్రముఖ్..**

**-మహిళా వక్త దేదీప్య శ్రీ పాలమూరు విభాగ్ కార్యవాహిక**




నేటిశుభోదయ:తలకొండపల్లి : తలకొండపల్లి మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం రాష్ట్రీయ స్వయంసేవ ఆధ్వర్యంలో కద్వాల్ కండ ఉప మండలం తలకొండపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది.తలకొండపల్లి మండల కేంద్రంలోని శనివారం రాత్రి హిందూ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుర్గాపురం పాండు అధ్యక్షతన నిర్వహించిన సమ్మేళనానికి ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ డా:భమిడి పాటి రవివర్మ..ముఖ్య వక్త వాసుదే శ్రీధర్, పాలమూరు విభాగ్ సహ బాధిక్ ప్రముఖ్,మహిళా వక్త దేదీప్య శ్రీ పాలమూరు విభాగ్ కార్యవాహిక,తలకొండపల్లి సర్పంచ్ ""కటికెల శేఖర్ యాదవ్ ముఖ్య అతిథులుగా" హాజరై ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... .రాష్ట్రీయ స్వయంసేవక్ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహించడం సంతోషకరం. దేశంలో అన్యమతస్తుల శక్తులు అమాయక హిందువులపై గోరాతి ఘోరమైన దుస్సహానికి ఒడి కడుతున్నాయి. నేటి సమాజంలోని హిందూ బంధువులందరూ మన పిల్లలకు స్నేహితులకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల,హిందుత్వం పై పూర్తి అవగాహన కల్పించి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనది.హిందూ అనేది మతం కాదని హిందూ ధర్మం ఒక జీవన విధానం అన్నారు. మన సనాతన ధర్మం మనకు అందించిన గొప్ప జీవన విధానం అని వెల్లడించారు.మనమంతా హిందూ ధర్మాన్ని ఆచరించాలని. ధర్మాన్ని కాపాడే వారసులుగా మనమందరం కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తలు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,బీజేపీ నాయకులు,గ్రామ పెద్దలు, మహిళాలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




# ఒక అమ్మగా పరిణతి చెందాలి అనుకుంటే...

**కన్నతండ్రిని మరమనిషిగా ముద్రించాల..కవిత వ్యాఖ్యలపై మండిపడ్డ:ఎస్.వెంకటేష్**



రాజేంద్రనగర్,ఏప్రిల్26(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ నిన్న కవిత పార్టీపై,పార్టీ అధినాయకుడు పై చేసిన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వెంకటేష్ కవితను ఉద్దేశించి మాట్లాడుతూ..కెసిఆర్ సార్ ను తిట్టాలె..సీఎం కావాలె..ఎప్పటికి కాలేవు..గుర్తు పెట్టుకో..పార్టీలు నీలాంటి నమ్మకద్రోహులు పెడితే నడవడం ఏమో కాని 100శాతం భూస్థాపితం అవడం ఖాయం..ఇది తథ్యం..అని ఎద్దేవా చేశారు.పార్టీ పెట్టడం అంటే మామూలు విషయం కాదు.ప్రజల ఆదరణ పొందాలి.దానికి ఒక లక్ష్యం ఉండాలె..ప్రజల మన్ననలు పొందాలి..ప్రజల ఆశీర్వాదం ఉండాలే..నీ లాంటి నమ్మకద్రోహులు,నీ లాంటి ఊసరవెల్లులు రాజకీయాలు చేస్తే కనుమరుగయిపోవడం తప్ప,ఎక్కడ కనపడవు..అని వెంకటేష్ చురకలు అంటించారు.కెసిఆర్ సార్ ను అపొజిషన్ పార్టీ వాళ్ళు ఏమైనా అంటే మాటకు మాట,పెద్ద యుద్ధమే చేస్తాం..మరి బిడ్డవు అయిన నువ్వు ఇన్నిమాటలు అంటావా..నమ్మక ద్రోహి..చరిత్ర హీనురాల,చరిత్ర నిన్ను క్షమించదు తండ్రిని అన్నను బాధపెట్టిన వాళ్లు చరిత్రలో బాగుపడినట్లు లేదు ఇది గుర్తుంచుకోవాలని అన్నారు.రామేశ్వరం పోయిన శనేశ్వరం తప్పలేదట ఆఖరికి మా పార్టీ పేరు దిక్కయిందా..నువ్వేం పీకి కట్టలు కడతావో చూస్తూనే ఉంటారు లోకులు.కెసిఆర్ సార్ ను మరమనిషి అనడానికి నీకు నోరేలా వచ్చింది.ఆ మహాయోధుడి కడుపున చెడ పుట్టావ్.కన్న తల్లి దండ్రులను,తోడ పుట్టిన అన్నను బాధ పెట్టిన వాళ్ళు బాగుపడినట్లు చరిత్రలో లేదు.తండ్రినే ఇంత క్షోభ పెట్టిన దానివి ఇక 4 కోట్ల తెలంగాణ ప్రజల బాగోగులు నువ్వు పట్టించుకుంటావంటే లోకులు నమ్ముతారు.ఈ తొక్క హామీలు ఇచ్చి నెరవేరుస్తది అంటే ఈ జనాలు నమ్ముతారు.నువ్వు ఏదో సాధిస్తా అనుకుంటున్నావ్ కాని ఆఖరికి నీ బతుకు బస్టాండ్ అవుతుంది.యాద్ పెట్టుకో..అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కవిత వ్యాఖ్యలు వెనక తీసుకోవాలని బే షరతుగా బిఆర్ఎస్ పార్టీకి అధినాయకుడికి క్షమాపణ చెప్పాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

# అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

**- 8 ఎకరాల్లో రూ.6 లక్షల పంట నష్టం**



కారేపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం, గుంపెళ్ళగూడెం గ్రామాల సరిహద్దు లలో ఆదివారం పంట చేలకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు రైతులకు సంబంధించి ఎనిమిది ఎకరాల మొక్కజొన్న పంట కాలిపోయింది. మొక్కజొన్న పంటకు నిప్పు పట్టుకోవడంతో గమనించిన చుట్టుపక్కల రైతులు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేశారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు. రైతులు మొక్కజొన్న పంట కోసి కుప్పలుగా పెట్టారు. కొందరు రైతులు కోయడానికి సిద్ధంగా ఉండగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కుమ్మరి పాపారావు, గుగులోత్ వీరన్న, ఎన్. ఉపేందర్ లకు చెందిన 8 ఎకరాల పంట పూర్తిగా దగ్ధమైంది. దీంతో సుమారు రూ.6 లక్షల మేరకు నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఐడీఓసీ పెద్దపల్లిలో ఘనంగా వాసవి మాత జయంతి

**కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత బోధనలు సమాజానికి మార్గదర్శకం సమానత్వం, సేవా భావం ఆచరణలోకి తేవాలి యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలు**



పెద్దపల్లి , ఏప్రిల్ – , నేటిశుభోదయ :ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ తెలిపారు. ఆదివారం ఐడీఓసీ పెద్దపల్లిలో యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వాసరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ, వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం, సేవా భావం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన, పర్యాటక శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుంపెళ్ల గూడెంలో అగ్ని ప్రమాదం

– మొక్కజొన్న పంటలు బూడిద



ఖమ్మం, సింగరేణి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గుంపెళ్ల గూడెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదం రైతులను తీవ్రంగా కలచివేసింది. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో బాధిత కుటుంబాలు ఆవేదనలో మునిగిపోయాయి.గ్రామానికి చెందిన గుగులోత్ వీరన్నకు చెందిన సుమారు ఏడున్నర ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. ఏడాది పొడవునా అప్పులు తీసుకుని కష్టపడి పండించిన పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరగడం ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా చితికేలా చేసింది. ఇప్పటికే అప్పుల భారంతో సతమతమవుతున్న వీరన్న కుటుంబం ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో పడింది.ఈ ఘటనలో పక్కనే ఉన్న రైతు పాపారావుకు చెందిన సుమారు రెండు ఎకరాల పంట కూడా కాలిపోయింది. ఒకేసారి ఇద్దరు రైతులు నష్టపోవడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.అగ్ని ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు దారితీస్తోంది. కొందరు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని భావిస్తుండగా, మరికొందరు కావాలనే మంట పెట్టి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కోతకు కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండడం ఈ అనుమానాలను మరింత పెంచుతోంది.విద్యుత్ లైన్ల నిర్వహణలో లోపాల వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంటలు కాలిపోయిన వెంటనే ప్రభుత్వం స్పందించి సహాయం అందించకపోవడం రైతుల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.బాధిత రైతులు తక్షణ నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. "మేము ఏడాది మొత్తం కష్టపడి పండించిన పంట ఇలా కాలిపోతే ఎలా బతుకుతాం' అని గుగులోత్ వీరన్న ఆవేదన వ్యక్తం చేయగా, "మా కష్టం ఒక్కసారిగా బూడిద అయిపోయింది" అని పాపారావు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బాధిత రైతులకు తక్షణ సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## "హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో "

## ఘనంగా జాతీయ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం




గార్లదిన్నె, నేటి శుభోదయ ::: లోలూరు గ్రామం వద్ద హర్ష టయోటా షోరూం ఎదురుగా ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5వ జాతీయ సౌత్ జోన్ సబ్ జూనియర్ బాల బాలికల షూటింగ్ బాల్ పోటీలను అన్నమయ్య జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఎన్నో ప్రోత్సాహకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మూడు శాతం క్రీడా కోట అమలు చేసి వందలాదిమంది క్రీడాకారులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. అనంతరం ప్రత్యేక అతిథులుగా హాజరైన హైదరాబాద్ ఇంగ్లీష్ పాఠశాల జనరల్ మేనేజర్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ షూటింగ్ బాల్ జాతీయ పోటీలను తమ స్కూల్లో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షూటింగ్ బాల్ వంటి క్రీడను అభివృద్ధి చేసి రాష్ట్రం మొత్తం వ్యాప్తి చెందేలా కృషి చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ సభ్యులను, ఇతర జిల్లాల షూటింగ్ బాల్ కార్యదర్శిలకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సీఈవో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అనంతరం క్రీడాకారులను ఉద్దేశించే చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. క్రీడలను ఇష్టంగా ఆడి అందులో విజయం సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అన్ని క్రీడలతో పాటు షూటింగ్ బాల్ కూడా అభివృద్ధి చేసే విధంగా అసోసియేషన్ చేసే కార్యక్రమాలు నిజంగా అభినందించదగ్గ విషయం అన్నారు. షూటింగ్ బాల్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తున్న పరుశ రాముడి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏజీఎం శంకర్ నారాయణ మాట్లాడుతూ అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడాకారులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అలాంటి వారికి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని తెలిపారు.




క్రీడల వలన నాయకత్వ లక్షణాలు పెపొందుతాయని, ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురువ పరుశురాముడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడ ప్రాధికార సంస్థ గుర్తింపు పొందిన ఏకైక క్రీడగా షూటింగ్ బాల్ ఉండడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. షూటింగ్ బాల్ క్రీడ అభివృద్ధి తన ఒక్కడితోనే సాధ్యం కాదని ఇది తమ జిల్లా కార్యదర్శిల, జిల్లా షూటింగ్ బాల్ క్రీడా శిక్షకుల మరియు క్రీడాకారుల తల్లిదండ్రుల కృషితో సాధ్యమైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏజీఎం శంకర్ నారాయణ, పాఠశాల సీఈఓ పి ప్రతాపరెడ్డి, కర్ణాటక షూటింగ్ బాల్ సంఘ ప్రధాన కార్యదర్శి గంగాధరయ్య, అనంతపురం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గట్టు నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొట్ట మొదటి అంతర్జాతీయ క్రీడాకారుడు, రాష్ట్ర సంఘం కొసాధికారి విజయ్ కుమార్ గోగులముడి, కర్నూలు జిల్లా కార్యదర్శి నాగరాజు, తిరుపతి జిల్లా కార్యదర్శి నాగరాజు, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, లతా, సునీత, జానకి, సరిత, నాగవేణి, తేజస్విని ఇతర జిల్లా షూటింగ్ బాలు ప్రతినిధులు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

సోమవారం - 27 - ఏప్రిల్ - 2026

## కొండాపూర్ లో వైభవంగా పరమేశ్వరుని శివలింగం, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

ప్రత్యేక పూజలలో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..: కొండాపూర్ డివిజన్ కొత్తగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ పరమేశ్వరుని శివలింగం గ్రామ దేవత శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులు యు.రమణ చార్యులు ఇతర బృందం పండితులు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ వేడుకలు శ్రీప్రారంభ - 24 ఏప్రిల్ రి నుండి శ్రీముగింపు - 26 ఏప్రిల్ రి వరకు శాస్త్రోక్తంగా వేదపండితులు పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవంలో భాగంగా మొదటి రోజు శ్రీ గణపతి పూజ, పుణ్యాహవచనం, వేదపరాయణం, యాగశాల ప్రవేశం, అఖండ స్థాపన, చేతుర్ లింగతో భద్రమండలి, వాస్తు, యోగని, క్షేత్ర పాలక, నవగ్రహ, అష్టదిక్పాలక, అగ్ని ప్రతిష్ఠ, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు శ్రీ గణపతి పూజ, మండప పునః పూజలు, నవగ్రహ



రుద్రా, కాలభైరవ, అమ్మవారి మూల మంత్రం, శివ రుద్ర నమక చమక బిజ అక్షర హోమం, జలాధివాసం, ధాన్యధివాసం వంటి విశేష పూజలు నిర్వహించారు. మూడవ రోజు శ్రీశుభ ముహూర్తం - 26 ఏప్రిల్ రి ఉదయం నుండి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శివలింగం మరియు పెద్దమ్మ తల్లి విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగాయి. అనంతరం పూర్ణాహుతి, శాంతి కళ్యాణం మరియు భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త నిర్వాహకులు రేగుల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన



గజ్వేల్, 26 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ జర్నలిస్ట్ కాలనీ సమీపంలోని బ్రహ్మంగారి గుట్టపై ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి పూజ వీరబ్రహ్మేంద్ర స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడుతూ భవిష్యత్ కాలజ్ఞానాన్ని రచించడంతోపాటు సమ సమాజ నిర్మాణ స్థాపనలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశేష కృషి చేశారన్నారు. ఆయన బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో ఆచరణీయత్మకమైనవి అన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి చూపిన బాటలో విశ్వకర్మ లతోపాటు ప్రజలంతా ముందుకు సాగాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్ చారి, వెంకటాచారి, స్వామి చారి, నాగరాజు చారి, ఇతర సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన శెట్టిపల్లి వెంకటేశ్వరరావు



ఏన్కూర్, నేటీ శుభోదయ::ఏన్కూర్ మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామానికి చెందిన భూక్య శంకర్ బాజు దంపతుల కుమార్తె శ్రీలక్ష్మి -- ప్రవీణ్ కుమార్ (టీ ఎల్ పేట సర్పంచ్) వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలూ నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య నర్సి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, వర శంకర ప్రసాద్ (మాజీ ఎంపీటీసీ), రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర సురేష్, జిల్లా కమిటీ కార్యదర్శి సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల కేంద్రంలోని ఠాగూర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన షేక్ మౌలాలి కుమారుడు అన్వర్ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రభావతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మే 10 వరకు జనాభా గణన ప్రక్రియ: జిల్లా కలెక్టర్ సత్య శారద




వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 26 నేటి శు భోదయ: రాబోయే 2027 జనాభా గణనను "అందరి ఉమ్మడి బాధ్యత"గా అభివర్ణిస్తూ, అందులో పౌరులు చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. ఆదివారం వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ..జనాభా గణన ప్రచారం, ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా గణన ప్రక్రియ. గతంలో ఈ ప్రక్రియలో పాల్గొన్న వారికి ఈసారి అనుభవం భిన్నంగా ఉంటుంది. జనాభా గణన 2027ను డిజిటల్ రూపంలోకి మార్చారు. మొత్తం సమాచారం నేరుగా డిజిటల్ మాధ్యమాల ద్వారా నమోదు చేయబడుతోందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్ ఈనెల 26 నుంచి మే 10వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ బి బ్లాక్ లో పిర్యాదులు చేసిన ఆగని అక్రమ నిర్మాణాలు

శేరిలింగంపల్లి నేటి శుభోదయ : అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు అందితే వెంటనే చర్యలు ఉంటాయని, బిల్డరులు పరిమితులు దాటకుండా పారదర్శకంగా నిర్మాణాలు చేపట్టాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఆదేశాలు బేఖాతరు చేస్తూ బిల్డింగు ల నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సిబ్బంది. ఫిర్యాదులు చేస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని జి హెచ్ ఎం సి ఉన్నత అధికారుల మాటలు నీటి మూటలేనా అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. హైటెక్ సిటీ కి అత్యంత సమీపంలో ఉన్న శ్రీ రామ్ నగర్ కాలనీ బి బ్లాక్ లో ప్లాట్ నెంబర్ 1015 పిర్యాదులు చేసిన బుట్ట దాఖలు చేయడం గమనార్హం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాల



జోరు తో బోర్ నీరు అడుగంటి ట్యాంకర్ ల పై ఆధారపడాల్సిన పరిస్థితి ఉత్పన్నమయ్యింది అని అలాగే పార్కింగ్ సౌకర్యం లేకుండా భవనాలు నిర్మిస్తున్న పట్టించుకొక పోవడం తో రోడ్ల మీద పార్కింగ్ లు, ట్రాఫిక్ సమస్యలు, పరిమితికి మించి నివాసం ఉంటున్న ప్రజల దైనందిన కార్యక్రమాలు అధికం అవడం తో డ్రైనేజీ పొంగి పొర్లి రోడ్ల పై పారి దుర్గంధం వెదజలుతున్నాయి అని కాబట్టి గతంలో శ్రీ రామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ అక్రమ నిర్మాణాలపై, హాస్టల్ నిర్వాహకుల పై పిర్యాదులు చేయడం బహిరంగ నిరసన కార్యక్రమం ను సైతం చేపట్టారు. ప్రజల ప్రయోజనం కోసం జి హెచ్ ఎం సి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## భద్రాచలం టౌన్ పోలీసుల చాకచక్యం

ఇద్దరు నిందితులు అరెస్ట్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 26, ( నేటి శుభోదయ) భద్రాచలం పట్టణంలో గత రెండు నెలలుగా జరుగుతున్న వరుస దొంగతనాల కేసులను భద్రాచలం టౌన్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. కేసుల దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనతో పాటు టెక్నికల్ ఆధారాలను సేకరిస్తూ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో శనివారం కూనవరం రోడ్‌లోని వీరభద్ర ఫంక్షన్ హాల్ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా పారిపోవడాని కి ప్రయత్నించారు. వెంటనే స్పందించిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. పోలీసుల విచారణ లో ఆ ఇద్దరూ భద్రాచలం పట్టణానికి చెందిన వారేనని తేలింది. అంతేకాకుండా, భద్రాచలం పట్టణంతో పాటు బూర్గంపాడు మండల పరిధిలో గత కొంతకాలంగా జరిగిన పలు దొంగతనాల కు పాల్పడినట్లు వారు నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి వెండి వస్తువులు మరియు ఒక మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను న్యాయ స్థానంలో హాజరుపరచగా, రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ చేయబడిన నిందితులు షేక్ దారుక్ బాబా అలియాస్ చోటు (26) మరో నిందితుడు ముయ్యేటి పవన్ కళ్యాణ్ (25) ఇద్దరు నిందితులు కలిసి ప్రణాళికాబద్ధంగా దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్యవైశ్యకార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్య కార్పొరేషన్, వైరా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు, వాసవి సేవా సమితి వైరా గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి రంగారావు మాట్లాడుతూ వాసవి మాతా జయంతిని రాష్ట్ర పండుగ అధికారికంగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా మంత్రులైన పొంగిలేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు ధన్యవాదాలు తెలిపారు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా లేదా మరియు మధ్య తరగతి ఆర్యవైశ్యులకు సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు అందుతాయని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు,ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వాసవి మాత జయంతిని ఈ ఏడాది ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మండల ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ పెనుగొండ ఉపేంద్రరావు, అనుమోలు భాస్కరరావు ,రాయల నాగేశ్వరరావు ,తాడికొండ రాము , మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజారావు, మొరిశెట్టి జనార్దన్, బండారు కృష్ణారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు , వైరా మండల కాంగ్రెస్, అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బోళ్ళ గంగారావు, , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, తెల్లూరి వీరయ్య ,రాయల కృష్ణారావు, దోసపాటి వెంకట శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## వాసవి మాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

వెల్జాల్ లో వాసవి మాత జయంతిని ఘనగ నిర్వహించిన ఆర్యవైశ్యులు



నేటిశుభోదయ: తలకొండపల్లి :వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వెల్జాల్ ఆర్యవైశ్యులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ నవ దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకొని ఆదివారం దేవాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. అంతకుముందు అమ్మవారికి ఆభరణాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చైర్మన్ కూన శ్రీను,ఉప సర్పంచ్ విజయలక్ష్మి విజయ్ కుమార్,పోల చెన్నయ్య, ప్రభాకర్,కూన శంకరయ్య,వరలక్ష్మి,శివ లీల, కూన మంజుల,శివ ప్రశాంతి,యామినూరు శోభ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..

### రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి:ఉప కులపతి అల్దాస్ జానయ్య




రాజేంద్రనగర్,ఏప్రిల్26(నేటి శు భోదయ):వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య.వ్యవసాయ శాఖ సహకారంతో గత రెండు సంవత్సరాలుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అమలు చేస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నేటి నుంచి 4 వారాల పాటు నిర్వహిస్తున్నామని వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య ప్రకటించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ వర్సిటీ కి చెందిన సుమారు 400 మంది శాస్త్రవేత్తలు,400 మంది వ్యవసాయ శాఖ అధికారుల తో పాటు 800 మంది వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా 1600 గ్రామాల్లో 2,40,000 మంది రైతులకు ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కీలక సమస్య ల పై ప్రత్యక్ష అవగాహన కల్పిస్తారని ఉప కులపతి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నేడు ఖమ్మం జిల్లా రఘునాథపాలెం రైతు వేదిక ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభిస్తారని జానయ్య వివరించారు. అదే సమయంలో వివిధ జిల్లాల్లో ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమం ప్రారంభం చేస్తారని ఉప కులపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధిక ఎరువుల వాడకం ద్వారా వచ్చే నష్టాలు,ప్రత్యామ్నాయ మార్గాలు,ఇతర రసాయన,క్రిమి సంహారక మందుల వాడకాన్ని గణనీయంగా తగ్గించ వలసిన ఆవశ్యకత,ఆరోగ్య కరమైన ఆహార భద్రత కోసం పంటల మార్పిడి ప్రాముఖ్యత, ల్యార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు వల్ల వచ్చే లాభాలు,సేంద్రీయ వ్యవసాయ విధానాల వచ్చే ఆరోగ్య వాతావరణ లాభాల పై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారని జానయ్య వివరించారు.ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలి..అల్దాస్ జానయ్య.వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమం గా భావించి ప్రజా ప్రతినిధులు,ప్రస్తుతం సెలవు లలో ఉన్న ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు ఆయా గ్రామాల్లో ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ప్రాముఖ్యత ను దృష్టిలో పెట్టుకుని పెద్ద ఎత్తున పాల్గొనాలని,ఒక ప్రజా ఉద్యమం లా చేపట్టాలని అల్దాస్ జానయ్య కోరారు.

## జనాభా లెక్కలలో వివరాలను నమోదు చేసుకున్న : నగర మేయర్



వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 26 నేటి శు భోదయం: కేంద్ర ప్రభుత్వం ఈ నెల ఒకటి నుండి ప్రారంభమైన జనాభా గణన స్వీయ నమోదు కార్యక్రమంలో వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి తన కుటుంబ వివరాలను సెన్సస్ అధికారుల సహాయంతో 29వ డివిజన్ తన నివాసంలో ఆదివారం గణాంకాల అధికారి మేయర్ కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం మేయర్ నివాసంలో జరిగింది ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..గణన విధానం ఈసారి జనాభా లెక్కలు డిజిటల్ పద్ధతిలో, ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించారని తెలిపారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ గణాంకాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు ఈ గణంకాల ప్రక్రియ మే 10 వరకు కొనసాగుతుందని నగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని మేయర్ కోరారు. వారితోపాటు ఇతర అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## 27 ఏప్రిల్ పార్టీ బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవనికి అందరికీ ఆహ్వానం:మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ పాషా

రాజేంద్రనగర్,ఏప్రిల్26(మీరు శుభోదయ):శంషాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ సందేశం ఏమనగా,27 ఏప్రిల్ మన పార్టీ (బిఆర్ఎస్)25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో జరుగు 25వ వార్షికోత్సవ కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలుపుతూ,మండల పార్టీ పెద్దలకు మాజీ ఎంపీపీ లకు జడ్పిటిసి లకు ఎంపీటీసీలకు మున్సిపల్ కౌన్సిలర్లకు సర్పంచులకు డివిజన్ అధ్యక్షులకు ప్రధాన కార్యదర్శులకు అలాగే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ సమాచారం ఏమనగా పై తెలిపిన విధంగా ఉదయం 9 గంటల 30 నిమిషాలకు శంషాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేసి పార్టీ ఆవిర్భావ ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎక్స్ కోఆప్షన్ సభ్యులు కోరడమైనది మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ పాషా.

## ఆటో డ్రైవర్ యొక్క నిర్లక్ష్యం యాక్సిడెంట్




సదాశివపేట ఏప్రిల్ 26 నేటి శుభోదయ ప్రతినిధి తేదీ :25.04.2026 నాడు రాత్రి అందాజ 11: 30 గంటల సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న ఆటో నెంబర్ టీఎస్ 08 యుఖ 3856 గలదాని డ్రైవర్ రోడ్డు మధ్యలో ఉన్న సిమెంట్ దిమ్మెకు ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినారు మరో ఇద్దరికి తీవ్ర రక్త గాయాలు అయినవి, ఇద్దరికీ స్వల్ప గాయాలు అయినవి. గాయపడిన వారిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే మనూర్ మండలం పులకుర్తి గ్రామానికి చెందిన కొండాపూర్ రాములు(45) కొండాపూర్ రుక్మిణి(40) మరియు న్యాల్కల్ మండలం డప్పూర్ గ్రామానికి చెందిన అవుటి బస్వరాజ్ (33) ఔటి లావణ్య(27) సాత్విక్(6) స్వరాజ్ (2) లు ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ కు టీఎస్ 08యుఖ 3856 గల ఆటోలో వెళుతుండగా ఇట్టి ప్రమాదం జరిగింది. ఆటోలో వెనకాల కూర్చున్న రుక్మిణి మరియు లావణ్య అక్కడికక్కడే మృతిచెందినారు , ఆటో నడుపుతున్న బస్వరాజ్ కి అతని పక్కన కూర్చున్న రాములు కు తీవ్ర రక్త గాయాలు అయినవి. ఇట్టి ప్రమాదం ఆటో డ్రైవర్ యొక్క నిర్లక్ష్యం వల్లనే జరిగినట్లు తెలుస్తుంది. మృతురాలి కొడుకు కొండాపూర్ ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సదాశివపేట ఇన్స్పెక్టర్ డి వెంకటేశం గారు తెలిపినారు.

